


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక    PEN POWER TELUGU DAILY    ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11   సంచిక :99   పేజీలు : 12   సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ)   ప్రచురణ : కాకినాడ   గురువారం 12 డిసెంబర్ 2024   వెల : 5/-రూ॥
VOLUME : 11   ISSUE :99   PAGES : 12   EDITOR : G. A. RAO ( ANAND GANTYADA )   PUBLISHED : KAKINADA   THU 12 DECEMBER 2024   PRICE :  5/- RS
Simultaneously Published form  Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# అదే మనకు శ్రీరామ రక్ష

- జిల్లా కలెక్టర్లతో ఏపీ ప్రభుత్వ సమావేశం
- హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- కలెక్టర్లకు దిశానిర్దేశం
- హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్ చేయాలన్న చంద్రబాబు

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు జిల్లా కలెక్టర్లతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో మంత్రులు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఈ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్లు, కార్యదర్శులు, మీడియా ప్రతినిధులకు నమస్కారాలు అంటూ ప్రసంగం ప్రారంభించారు.ప్రభుత్వ విజన్ ను ఎప్పటికప్పుడు తెలియజేయడం, ఇప్పటివరకు చేసిన పనులను సమీక్షించుకోవడానికి ఈ కలెక్టర్ల సమావేశాలు ఉపయోగపడుతుంటాయని వెల్లడించారు.

"పెద్దగా సమస్యలు లేని రాష్ట్రంలో పాలన ఏమంత కష్టంగా ఉండదు. కానీ, రాష్ట్రంలో ఒక విధ్వంసం జరిగిన తర్వాత, దాన్ని పునర్ నిర్మాణం చేసేటప్పుడు అనేక ఇబ్బందులు ఎదురవుతాయి. తీవ్రంగా కృషి చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఈ దిశగా రెండోసారి కలెక్టర్లతో సమావేశమై సమీక్షించుకుంటున్నాం.

పవన్ కల్యాణ్ గారు చెప్పినట్టు... ఇటీవల ఎన్నికలకు ముందు మేం అందరం ఒక్కొక్కరం ఒక్కో అనుభవాన్ని ఎదుర్కొన్నాం. దేశంలో ఎవరైనా అతిక్రమించి వ్యహరిస్తే వారిని ప్రజాస్వామ్యమే సరిదిద్దుతుంది. అది భారత రాజ్యాంగం గొప్పదనం. భారత రాజ్యాంగం అందరికీ సమానమే. కోటీశ్వరులకు ఎక్కువ ఓట్లు, సామాన్యులకు ఒక ఓటు... ఉండదు. దేశంలో అందరికీ ఒకటే ఓటు ఉంటుంది. ఆ ఓటే ఈ రోజు దేశాన్ని కాపాడుతోంది.

కొన్ని దేశాల్లో పరిస్థితులు చూశాం. ఎప్పుడైతే ప్రజాస్వామ్యంలో దిద్దుబాట్లు జరగవో, నియంతలు పుట్టుకొస్తారు. ఆ నియంతలను సాగనంపడానికి విప్లవాలు కూడా వస్తుంటాయి. ఇటీవలే సిరియాలో చూశాం... అంతకుముందు బంగ్లాదేశ్ లో చూశాం. ప్రజల్లో ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకున్నప్పుడు అలాంటి పరిస్థితులు వస్తాయి. కానీ భారతదేశంలో మాత్రం తరచుగా ఎన్నికలు జరుగుతున్నాయి కాబట్టి... ప్రజాస్వామ్యమే శ్రీరామ రక్షగా నిలుస్తోంది.

మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల నుంచి ఎలా సమస్యలను పరిష్కరించేందుకు శ్రమిస్తున్నామో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. ఇటీవలే ఐటీ మినిస్టర్ (లోకేశ్) అమెరికా వెళ్లారు. గూగుల్ కంపెనీ విశాఖ రావడానికి కృషి చేశారు. అలుపెరగకుండా శ్రమిస్తే ఫలితం వస్తుందనడానికి ఇదొక ఉదాహరణ. పాజిటివ్ గా పాటుపడితే ఫలితాలు కూడా పాజిటివ్ గానే ఉంటాయి. నేను ఒకప్పుడు ఐటీ గురించి మాట్లాడాను. ఆ తర్వాత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి మాట్లాడాను. ఇప్పుడు డీప్ టెక్నాలజీ గురించి మాట్లాడుతున్నాను. గూగుల్ తో ఒప్పందం చేసుకున్నది దాని గురించే. విశాఖలో భారీ టెక్ సెంటర్ ఏర్పాటు కానుంది. గూగుల్ వంటి దిగ్గజం విశాఖకు వస్తే వ్యూహాత్మకంగా అదొక గేమ్ చేంజర్ అవుతుంది. ఇక్కడ డేటా సెంటర్ ఏర్పాటు చేసి, ఏఐ, మెషీన్ లెర్నింగ్, డీప్ టెక్ సేవలను అందించగలిగితే.. దాన్ని సీ కేబుల్ తో మిగతా ప్రపంచానికి అనుసంధానం చేయగలిగితే... ఇది గ్లోబల్ సర్వీస్ హబ్ గా తయారవుతుంది.

వివరాలు 2లో..




## అందరూ వాళ్ల మనుషులే... మరి బియ్యం ఎలా వస్తున్నాయి?



- ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలతో జగన్ సమావేశం
- కాకినాడ పోర్టు-బియ్యం అంశంపై వ్యాఖ్యలు
- పయ్యావుల వియ్యంకుడు బియ్యం ఎగుమతిలో నెంబర్ అని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**కాకినాడ పోర్ట్ నుంచి రేషన్ బియ్యం స్మగ్లింగ్ జరుగుతోందని, దీనికి మూలాలు వైసీపీ ప్రభుత్వ హయాంలోనే మొదలయ్యాయని కూటమి నేతలు ఆరోపిస్తుండడం తెలిసిందే. దీనిపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ స్పందించారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం వాళ్లదే, మంత్రులు వాళ్లే, అధికారులు వాళ్ల మనుషులే, వాళ్లే చెక్

వివరాలు 2లో..

## హెడ్ మాస్టర్‌లా వ్యవహరిస్తున్నారు.. సభలో అతిపెద్ద డిస్టబెన్స్ చైర్మనే

**పెన్ పవర్ డెస్క్:** రాజ్య సభలో అతిపెద్ద డిస్టబెన్స్ చైర్మన్ జగదీప్ ధన్కడేన ని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే విమర్శించారు. రాజ్య సభ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకురావడానికి గల కారణాలను



వివరాలు 2లో..

## చంద్రబాబు కాబట్టి సరిపోయింది!

- జిల్లా కలెక్టర్లతో సీఎం చంద్రబాబు సమావేశం
- హాజరైన ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్
- చంద్రబాబుకు అప్పులు వారసత్వంగా వచ్చాయని వెల్లడి
- గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసిందని ఆరోపణ



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ప్రభుత్వం జిల్లా కలెక్టర్లతో కీలక సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావే శంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రసంగిస్తూ... ప్రజల ఆశలు, ఆకాంక్షలకు

వివరాలు 2లో..

## సీసీటీవీ ఫుటేజ్ మాయం... మోహన్ బాబు మేనేజర్ కిరణ్ అరెస్ట్



- మోహన్ బాబు కుటుంబ వివాదంలో కీలకంగా మారిన సీసీటీవీ ఫుటేజ
- సీసీటీవీ ఫుటేజ మాయం కావడంపై పోలీసుల విచారణ
- ఘర్షణలో కీలకంగా ఉన్న వ్యక్తులను గుర్తించే పనిలో పోలీసులు

**పెన్ పవర్ డెస్క్:**మంచు మనోజ్ పై దాడి కేసులో మోహన్ బాబు మేనేజర్( ప్రధాన అనుచరుడు) కిరణ్ కుమార్ ను పహాడీషరీఫ్ పోలీసులు అరెస్ట్ చేశారు. తనపై దాడి చేసి

వివరాలు 2లో..

## మంత్రి లోకేశ్ ను మెచ్చుకున్న ఏపీ సీఎం చంద్రబాబు

- లోకేశ్ కృషి వల్లే గూగుల్ తో ఒప్పందం కుదిరిందని వెల్లడి
- సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ప్రసంగం
- సంక్షోభంలోనూ అవకాశాలు వెతికి పట్టుకోవాలని కలెక్టర్లకు సూచన



**పెన్ పవర్ డెస్క్:**ప్రయత్నాలు మొదలు పెట్టిన వెంటనే ఫలితా లు రావని, నిరంతర ప్రయత్నాలతోనే

వివరాలు 2లో..

## అంబటి రాంబాబు సోదరుడికి షాక్.. షోకాజ్ నోటీసు జారీ చేసిన ప్రభుత్వం

- గుంటూరులోని పట్టాభిపురంలో గ్రీన్‌గ్రేస్ అపార్ట్‌మెంట్ నిర్మిస్తున్న అంబటి మురళీకృష్ణ
- రైల్వేశాఖ నుంచి జీ ప్లస్ 4కు మాత్రమే అనుమతి
- అగ్నిమాపకశాఖ, పీసీబీ నుంచి కూడా సరైన అనుమతులు తీసుకోని వైనం
- గత నెల 18న నిర్మాణదారుడికి షోకాజ్ నోటీసులు

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాం బాబు సోదరుడు, పొన్నూరు వైసీపీ ఇన్‌చార్జ్ మురళీకృష్ణకు షాక్ ఇచ్చేందుకు అధికా రులు రెడీ అవుతు న్నారు. గుంటూరులోని పట్టాభిపురంలో ఆయన నిర్మించిన గ్రీన్‌గ్రేస్ అపార్ట్‌మెంట్‌కు నగరపాలక, రైల్వే, అగ్నిమాపకశాఖ, పీసీబీ నుంచి పూర్తిస్థాయి అనుమతులు తీసుకోలేదన్న కారణంతో



## మేం అక్కడ రాళ్లు రప్పలు చూస్తే చంద్రబాబు మహానగరాన్ని చూశారు

- జిల్లా కలెక్టర్లతో సమావేశం
- హాజరైన పవన్ కల్యాణ్
- గత ప్రభుత్వం వల్ల వ్యవస్థల మూలాలు కదిలిపోయాయని వ్యాఖ్యలు
- ప్రజల కోసమే కూటమిగా ఏర్పడ్డామని వెల్లడి

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:**జిల్లా కలెక్టర్లతో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రసంగించారు. గత ప్రభుత్వం చేసిన పనులు ఏ స్థాయికి వెళ్లాయంటే... అన్ని వ్యవస్థల మూలాలు కదిలిపోయాయని వివరించారు. వీటిని సరిదిద్దుకోవడానికి, తాము అన్ని విభేదాలను



## తెలంగాణ హైకోర్టులో మోహన్ బాబుకు ఊరట

- విచారణకు హాజరు కావాలని మోహన్ బాబుకు పోలీసుల నోటీసులు
- స్టే ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించిన మోహన్ బాబు
- 24వ తేదీ వరకు మినహాయింపు ఇచ్చిన హైకోర్టు
- 2 గంటలకోసారి మోహన్ బాబు ఇంటి వద్ద చూసి రావాలని పోలీసులకు ఆదేశం




**పెన్ పవర్ డెస్క్:**సినీ నటుడు మోహన్ బాబుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. మోహన్ బాబుకు పోలీసులు జారీ చేసిన నోటీసులపై హైకోర్టు స్టే ఇచ్చింది. మోహన్ బాబు, మంచు మనోజ్ పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. ఈ క్రమంలో ఇరువురికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. రాచకొండ పోలీసులు తనకు ఇచ్చిన నోటీసులపై స్టే ఇవ్వాలని కోరుతూ మోహన్ బాబు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం రాచకొండ పోలీసులు జారీ చేసిన నోటీసులపై స్టే ఇచ్చింది. అలాగే, పోలీసుల ముందు విచారణకు హాజరయ్యేందుకు ఈ నెల 24వ తేదీ వరకు మినహాయింపు ఇచ్చింది. జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. తదుపరి విచారణను ఈ నెల 24కు వాయిదా వేసింది.ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా... మోహన్ బాబుపై నమోదైన కేసులను ప్రభుత్వ న్యాయవాది హైకోర్టుకు వివరించారు. పరస్పర ఫిర్యాదులతో కేసులు నమోదైనట్లు తెలిపారు. నిన్న సాయంత్రం జర్నలిస్ట్‌పై దాడి కేసులో మోహన్ బాబుపై మరో క్రిమినల్ కేసు నమోదైందని

వివరాలు 2లో..

## మాజీ మంత్రి పేర్ని నాని భార్యపై కేసు నమోదు...




- గత ప్రభుత్వ హయాంలో పేర్ని నాన్ని తన భార్య పేరుపై గిడ్డంగి నిర్మాణం
- ఆ తర్వాత దాన్ని పౌరసరఫరాల శాఖకు అద్దెకు ఇచ్చిన వైనం
- ఇటీవల ఆ గిడ్డంగిని తనిఖీ చేసిన అధికారులు
- పీడీఎఫ్ బియ్యం నిల్వల్లో 185 టన్నులు మాయమైనట్లు గుర్తింపు

వివరాలు 2లో..

## అమెరికాతో 553 మిలియన్ డాలర్ల రుణ ఒప్పందాన్ని ఉపసంహరించుకున్న అదానీ పోర్ట్స్

- కొలంబోలో పోర్టు అభివృద్ధికి డీఎఫ్‌సీతో 553 మిలియన్ డాలర్ల ఒప్పందం
- ఫైలింగ్‌లో ఈ విషయాన్ని వెల్లడించిన అదానీ పోర్ట్స్
- కంపెనీ మూలధనం, రాబడి నుంచి పోర్టును అభివృద్ధి చేయాలని నిర్ణయం

**పెన్ పవర్ డెస్క్:**అమెరికా ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (డీఎఫ్‌సీ)తో కుదుర్చుకున్న 553 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని భారత బిలియనీర్ అదానీకి చెందిన అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనమిక్ జోన్ (ఏపీఎస్ఈజడ్) లిమిటెడ్ ఉపసంహరించుకుంది. శ్రీలంక రాజధాని కొలంబోలో ఓడ రేవు అభివృద్ధికి గాను ఈ రుణం ఒప్పందం కుదుర్చుకుంది. అయితే, ఇప్పుడీ ఒప్పందం నుంచి వెనక్కి తగ్గినట్టు సోమవారం రాత్రి ఏపీఎస్ఈజడ్ ఫైలింగ్‌ను బట్టి తెలిసింది. రుణ ఒప్పందం నుంచి వెనక్కి తగ్గిన నేపథ్యంలో కంపెనీ తన ఆదాయం, ఇతర మూలాల నుంచి వచ్చిన డబ్బు, మూలధనం నుంచి ఖర్చు చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. కాగా, అదానీపై ఇటీవల అమెరికాలో తీవ్ర అభియోగాలు నమోదయ్యాయి. సోలార్ ప్రాజెక్టుల కోసం భారత్‌లో ప్రభుత్వ అధికారులకు ముడుపులు ఇచ్చేందుకు అమెరికాలోని పెట్టుబడిదారుల నుంచి 265 మిలియన్ డాలర్లు సేకరించినట్టు కేసు నమోదైంది. అయితే, అమెరికా ఆరోపణలను అదానీ గ్రూప్ కొట్టిపడేసింది. అదానీ ప్రస్తుతం ఆసియా కుబేరుల్లో రెండోస్థానంలో ఉన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ తొలి స్థానంలో కొనసాగుతున్నారు.



# ఎడిటర్ వ్యూ

## మళ్లీ మొదటికొచ్చిన సిరియా కథ

సిరియా చరిత్ర చక్రంలా తిరుగుతోంది. రెబల్స్ మళ్లీ రాజ్యం ఏలే పరిస్థితి వచ్చింది. ఇటీవల, సిరియాలో రేగిన కలవరం తర్వాత తాజాగా ఆ దేశం మళ్లీ రెబల్స్ చేతికి వచ్చేసింది. సిరియా రాజధాని డమాస్కస్‌లో ఉగ్ర గ్రూపు మరోసారి జెండా పాతింది. పన్నెండేళ్ల అంతర్యుద్ధం ముగిసిందిని అనుకునేలోపై రెబల్స్ రాజ్యం మళ్లీ మొదలయ్యింది. ఇప్పటి వరకూ ఎలాగోలా నెట్టుకొచ్చిన సిరియా అధ్యక్షుడు అసద్.. చివరికి రష్యా పారిపోయి తలదాచుకోవాల్సి వచ్చింది.ప్రపంచంలో అత్యంత క్రూరమైన, సుదీర్ఘమైన, పాపులరిటీకి దూరంగా ఉన్న యుద్ధం సిరియా అంతర్యుద్ధం. దశాబ్దాలుగా అక్కడి ప్రజలు పీల్చిన గాలిలో రక్తం వాసనే ఎక్కువ. చిరిగిన విస్తరిలో భోజనం చేస్తూ బతికిన జీవితాలు అవి. పూర్తిగా తూట్లు పడిన దేహంలో ఉన్న ఆత్మల్లా అక్కడి ప్రజలు జీవించారు. అరవై ఏళ్ల పాటు ఒకే పాలన కింద ఉన్న దేశాన్ని తీవ్రవాదులు తుక్కు తుక్కు చేశారు. 2011లో ప్రారంభమైన సిరియన్ అంతర్యుద్ధం లక్షలాది మంది జీవితాలను నాశనం చేసింది. దేశం లోపల నుండి, బయట నుండి పనిచేసిన శక్తులు ఆ దేశాన్ని కనీసం ఆరు 'స్వతంత్ర' ప్రాంతాలుగా విభజించారు. ఇది ప్రపంచం దాదాపు మరచిపోయిన యుద్ధం.ఇప్పుడు చక్రం మళ్లీ మొదటికొచ్చింది. 12 సంవత్సరాల కిరాతక యుద్ధం తర్వాత మరోసారి రెబల్స్ రాజ్యం దక్కించుకున్నారు. నవంబర్ 30న చేసిన మెరుపు దాడిలో తిరుగుబాటుదారులు అలెప్పోను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. డిసెంబరు 8న హయాత్ తహ్‌రీర్ అల్- షమ్ తిరుగుబాటుదారులు అకస్మాత్తుగా చేసిన దాడితో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ప్రాంతాలన్నీ వారి స్వాధీనంలోకి వచ్చాయి. కేవలం 10 రోజుల్లో రాజధాని నగరం డమాస్కస్‌లోకి ప్రవేశించిన రెబల్స్ ప్రెసిడెంట్ ప్యాలెస్‌లో జెండా పాతారు1963 తిరుగుబాటులో సిరియాలో అధికారంలోకి వచ్చిన అరబ్ సోషలిస్ట్ గ్రూప్ అయిన బాత్ పార్టీ ఇప్పుడు కుప్పకూలిపోయింది. 50 ఏళ్ల అస్సాద్ కుటుంబ పాలను ముగిసింది. సిరియాలో రష్యా, ఇరాన్‌ల ప్రభావాన్ని రెబల్స్ గ్రూపులు భారీ దెబ్బ కొట్టాయి. దశాబ్దాల సంఘర్షణలో క్లిష్టమైన సమయాల్లో అస్సాద్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిన మిత్రదేశాలకు పెద్ద షాక్ ఇచ్చాయి. ఎలాంటి సైనిక చర్యలు లేకుండానే రెబల్ శక్తులు రాజధానిలోకి ప్రవేశించాయి. కార్లలో, కాలినడకన వేలాది మంది ప్రజలు డమాస్కస్ సెంటర్లో చేరి, 50 ఏళ్ల అస్సాద్ కుటుంబ పాలన నుండి స్వేచ్ఛ వచ్చిందంటూ నినాదాలు చేశారు.బంగ్లాదేశ్, శ్రీలంకలో జరిగినట్లు అల్-రౌదా ప్రెసిడెన్షియల్ ప్యాలెస్ లోపల ప్రజలు వీరంగం సృష్టించారు. సిరియా ప్రభుత్వం వేలాది మందిని నిర్బంధించిన డమాస్కస్ శివార్లలోని పెద్ద జైలు నుండి ఖైదీలను విడుదల చేశారు. ఇన్నాళ్లుగా అస్సాద్‌కు కీలక మద్దతుగా ఉన్న హిజ్బుల్లా, తన బలగాలన్నింటినీ ఉపసంహరించుకుంది. అస్సాద్ పాలన ముగిసినట్లు సిరియా ఆర్మీ కమాండ్ డిసెంబర్ 8న అధికారులకు తెలియజేసింది. అయితే, హమా, హోమ్స్, దేరా గ్రామీణ ప్రాంతాల్లో తమ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని సిరియా సైన్యం ప్రకటించింది. కొన్ని రోజులుగా కనిపిస్తున్న ఉద్రిక్త పరిస్థితులపై బహిరంగంగా మాట్లాడని అస్సాద్, అదే డిసెంబర్ 8న డమాస్కస్ నుండి ఎటో వెళ్లిపోయినట్లు సిరియన్ ఆర్మీ అధికారులు వెల్లడించారు. అప్పటికింకా.. రెబల్స్ రాజధానిలోకి ప్రవేశించలేదు. సైన్యం మోహరించే సంకేతం కూడా లేదు. కానీ, అస్సాద్ పలాయనం చిత్తగించాల్సి వచ్చింది. రష్యాలో తలదాచుకున్నాడని అంతా చెబుతున్నప్పటికీ.. ఇప్పుడు అస్సాద్, ఆయన భార్య అస్మా, పిల్లల ఆచూకి మాత్రం తెలియలేదు.అయితే, శాంతియుతంగా అధికారాన్ని అప్పగించాలని ఆదేశాలు ఇవ్వడంతో అస్సాద్ పదవీ విరమణ చేసి దేశం విడిచి వెళ్లినట్లు రష్యా విదేశాంగ శాఖ పేర్కొంది. ప్రస్తుతం, పూర్తి కార్యనిర్వాహక అధికారాలు రెబల్ గ్రూప్, హయాత్ తహ్‌రీర్ అల్- షమ్ చేతికి వచ్చేసాయి. ఈ అనూహ్య పరిణామాన్ని సిరియన్లు సంతోషంగా స్వాగతించారంటూ? సిరియా ప్రధాన మంత్రి మహ్మద్ ఘాజీ అల్-జలాలీ ఎన్నికలకు పిలుపునిచ్చారు. ఈ విజయం ఇస్లామిక్ స్టేట్ విజయంగా హయాత్ తహ్‌రీర్ అల్- షమ్ కమాండర్ అబూ మొహమ్మద్ అల్-గోలానీ పేర్కొన్నారుఇది, సిరియా రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే ప్రయత్నాల్లో చెప్పుకోదగ్గ పరిణామం అనుకోవాలి. అయితే, ఈ మార్పు గురించి చర్చించడానికి సిరియా ప్రధాని.. రెబల్స్ కమాండర్ అల్-గోలానీతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం, తుర్కియే-మద్దతుగల సిరియన్ దళాలు ఉత్తర సిరియాలోని మన్‌బిజ్ ప్రాంతంలో దాదాపు 80% ఆధీనంలోకి తీసుకున్నాయి. అక్కడ కుర్దిష్ దళాలపై విజయానికి దగ్గరగా ఉన్నాయని టర్కీ భద్రతా వర్గాలు చెబుతున్నాయి. ఈ తరుణంలో.. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ డిసెంబర్ 7న దోహాలో సిరియా కోసం ఐ.ఔ. రాయబారి గీర్ పెడెర్సన్‌తో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది.సిరియాలో పరిస్థితిని స్థిరీకరించడానికి అవసరమైన చర్యల గురించి చర్చించినట్లు సమాచారం. అయితే, తాజాగా సెర్గీ లావ్‌రోవ్ మాట్లాడుతూ సిరియాను ఆక్రమించిన హయాత్ తహ్‌రీర్ అల్- షమ్ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ప్రకటించారు. ఐక్యరాజ్య సమితి రెజల్యూషన్ 2020-2024 ప్రకారం, రెబల్స్ కట్టుబడి ఉండాలనీ.. దాన్ని అతిక్రమించడం అనర్థానికి దారి తీస్తుందనీ.. సిరియన్ ఆర్మీకి సైనికపరంగా రష్యా అండగా ఉంటుందని వెల్లడించారు.ఇక, హయాత్ తహ్‌రీర్ అల్- షమ్, సిరియాను తన సొంతం చేసుకున్నప్పటికీ.. ఇది సిరియాలో మరో భయంకరమైన సంఘర్షణకు దారితీసే పరిస్థితుల లేకపోలేదు. ఇప్పుడు, సిరియన్లు పూర్తి స్థాయి అంతర్యుద్ధాన్ని ఒంటరిగా ఎదుర్కోవలసి ఉంటుంది. అయితే, ఇందులో రష్యా కొన్ని పరిస్థితులలో సిరియన్ ప్రజలకు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. అస్సాద్ మిత్రదేశమైన రష్యా, అసద్‌కు సహాయం చేయడానికి సిరియా అంతర్యుద్ధంలో 2015లో జోక్యం చేసుకుంది. అయితే, మూడేళ్లుగా రష్యా సైనిక వనరులు ఎక్కువగా ఉక్రెయిన్‌లో ఉండటంతో, ఈసారి సిరియాలో పరిస్థితిని ప్రభావితం చేసే సామర్థ్యం చాలా పరిమితంగా కనిపిస్తోంది. కానీ, ప్రస్తుతం సిరియాలో రెండు మిలటరీ ఫెసిలిటిస్‌ని నిర్వహిస్తున్న రష్యా సమయం చూసి, స్పందించే అవకాశం లేకపోలేదు.

## సీసీటీవీ ఫుటేజి మాయం... మోహన్ బాబు మేనేజర్ కిరణ్ అరెస్ట్

- మొదటి పేజీ తరువాయి

సీసీ టీవీ ఫుటేజ్, హార్డ్ డిస్క్ లు ఎత్తుకెళ్లారని కిరణ్,విజయ్ అనే ఇద్దరి వ్యక్తులపై డిసెంబర్ 9న మనోజ్ ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే.. కిరణ్ ను ఇవాళ అరెస్ట్ చేయగా.. మనోజ్ పై దాడి జరిగినప్పటి నుంచి విజయ్ అనే మరో వ్యక్తి పరారీలో ఉన్నాడు. పోలీసులు అతడి కోసం గాలిస్తున్నారు.

**మళ్లీ అన్నదమ్ముల వార్నింగ్**

మరో వైపు తమ కుటుంబ సమస్యను కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకుంటామని చెప్పిన మంచు బ్రదర్స్ జల్ పల్లిలోని మోహన్ బాబు ఫాంహౌస్ దగ్గర మరోసారి ఉద్రిక్తత వాతావరణాన్ని క్రియేట్ చేస్తున్నారు. ఫాంహౌస్ నుంచి ప్రైవేట్ వ్యక్తులు బయటకు వెళ్లిపోవాలని మనోజ్ వార్నింగ్ ఇచ్చారు. వెంటనే విష్ణు జోక్యం చేసుకుని ఇక్కడ ప్రైవేట్ వ్యక్తులు ఎవరూ లేరని బదులిచ్చారు. మనోజ్ కు సంబంధించిన ప్రైవేట్ వ్యక్తులు కూడా బయటకు వెళ్లాలని విష్ణు వారికి వార్నింగ్ ఇచ్చారు. పోలీసులు ప్రైవేట్ వ్యక్తులనంతా ఫాంహౌస్ నుంచి బయటకు పంపారు. దీంతో మళ్లీ ఏం జరుగుతుందోనని ఉత్కంఠ నెలకొంది.రాచకొండ సీపీ ముందు విచారణకు హాజరైన మనోజ్.. సమస్యను సామరస్యంగా పరిష్కించేందుకు తాను సిద్ధమని చెప్పారు. పోలీసులు తనకు న్యాయం చేస్తారనే నమ్మకం ఉందన్నారు. ఇంతటితో ఈ వివాదాన్ని వదిలేయాలని చెప్పారు. వినయ్ అనే వ్యక్తి వల్లే తమ కుటుంబ సభ్యుల మధ్య గొడవలు వచ్చాయని చెప్పారు.

## అందరూ వాళ్ల మనుషులే... మరి బియ్యం ఎలా వస్తున్నాయి?

- మొదటి పేజీ తరువాయి

పోస్టులు ఏర్పాటు చేసుకున్నారు, పోర్టులో కస్టమ్స్ సిబ్బంది వాళ్ల మనుషులే, భద్రతా సిబ్బంది కూడా వాళ్ల మనుషులే... అయినప్పటికీ బియ్యం తరలిపోతున్నాయంటే ఎవరు కారణం? ఆరు నెలలుగా కూటమి పాలన జరుగుతున్నా చెక్ పోస్టులు దాటుకుని మరీ బియ్యం వస్తున్నాయంటే దీని వెనుక ఎవరున్నారు? అని ప్రశ్నించారు.

మంత్రి పయ్యావుల కేశవ్ వియ్యంకుడు బియ్యం ఎక్స్ పోర్ట్ లో నెంబర్ వన్ గా ఉన్నారు... ఇటీవల పోర్టులో డిప్యూటీ సీఎం తనిఖీలు చేశారంటున్నారు... కానీ పయ్యావుల వియ్యంకుడు ఎగుమతులు చేస్తున్న ఆ షిప్ ను మాత్రం తనిఖీ చేయలేదు అంటూ జగన్ ఆరోపించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా వైసీపీ ప్రజాప్రతినిధులతో జగన్ ఇవాళ తాడేపల్లిలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోనే ఆయన పైవ్యాఖ్యలు చేశారు.

## హెడ్ మాస్టర్‌లా వ్యవహరిస్తున్నారు.. సభలో అతిపెద్ద డిస్టబెన్స్ చైర్మనే

- మొదటి పేజీ తరువాయి

బుధవారం (డిసెంబర్ 11) ఖర్గే మీడియాకు వివరించారు. రాజ్యసభలో ఏర్పడుతోన్న అంతరాయాలకు అతిపెద్ద కారణం చైర్మన్ ధన్కడేనని.. సభలో ఆయన స్కూల్ హెడ్ మాస్టర్‌లా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. సభలో బీజేపీ అధికార ప్రతినిధిలా వ్యవహరిస్తూ.. విపక్షాలకు చెందిన సీనియర్ ఎంపీలను దూషిస్తున్నారని మండిపడ్డారు.

రాజ్యసభ ఛైర్మన్‌పై తమకు ఎలాంటి వ్యక్తిగత కోపం లేదని.. ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి మరో మార్గం లేకే ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. 1952 నుండి ఇప్పటి వరకు ఉప రాష్ట్రపతిని తొలగించే తీర్మానం ఏదీ ప్రవేశపెట్టలేదని.. ఎందుకంటే ఆ పదవిలో ఉన్నవారు ఎవరూ ధన్కడ్ లా వ్యవహరించలేదన్నారు. నిష్పాక్షికంగా, రాజకీయాలకు అతీతంగా నిబంధనల ప్రకారం సభను నడిపారని గుర్తు చేశారు. ధన్కడ్ మాత్రం అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తూ.. బీజేపీ అధికార ప్రతినిధిలా నడుచుకుంటున్నారని.. అందుకే దేశ చరిత్రలో తొలిసారిగా తప్పని పరిస్థితుల్లో రాజ్య సభ చైర్మన్ ను తొలగించేందుకు అవిశ్వాస తీర్మానం తీసుకురావాల్సి వచ్చిందని తెలిపారు.

కాగా, బీజేపీ తొత్తులా వ్యవహిస్తున్నారని.. సభలో తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదంటూ రాజ్య సభ చైర్మన్ జగదీప్ ధన్కడ్ పై విపక్షాలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి తీసుకువచ్చిన ఈ నో కాన్ఫిడెన్స్ మోషన్ కు కూటమిలోని టీఎంసీ, ఆప్, ఇతర పార్టీలు మద్దతు ఇచ్చాయి. అయితే, సంఖ్యా బలం ప్రకారం ఈ తీర్మానం ఆమోదం పొందే అవకాశం లేదు. ఎందుకుంటే సభలో ఇండియా కూటమికి మెజార్టీ లేదు. రాజ్యసభలో బీజేపీ, దాని మిత్రపక్షాలకు 121 మంది సభ్యులు ఉండగా.. ప్రతిపక్షాలకు 86 మంది సభ్యులున్నారు. న్యూట్రల్ గా ఉన్న వైఎస్‌ఆర్‌సీపీ, బీజేడీ, ఏఐఏడీఎంకే, బీఆర్ఎస్, బీఎస్పీ వంటి పొత్తులేని పార్టీలకు రాజ్య సభలో మొత్తం 24 మంది సభ్యులు ఉన్నారు.

## మంత్రి లోకేశ్ ను మెచ్చుకున్న ఏపీ సీఎం చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

ఫలితాలను రాబట్టుకోవచ్చని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ నిరంతర ప్రయత్నం, కృషి వల్లే గూగుల్ కంపెనీతో ఎంవోయూ కుదిరిందని వివరించారు. ఈమేరకు ఏపీ సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో మంత్రి నారా లోకేశ్ ను చంద్రబాబు మెచ్చుకున్నారు.
గూగుల్ కంపెనీ ఏర్పాటుకు కుదిరిన ఎంవోయూతో విశాఖలో అభివృద్ధి మరింత ఊపందుకుంటుందని చెప్పారు. ప్రతి సంక్షోభంలోనూ అవకాశాలు ఉంటాయని చెప్పారు. సంక్షోభంలో అవకాశాలు సృష్టించుకోవడమే నాయకత్వ లక్షణం అని అన్నారు. హార్డ్ వర్క్ ముఖ్యం కాదు... స్మార్ట్ వర్క్ కావాలని చెప్పారు. ప్రజాచైతన్యమే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష అని చంద్రబాబు పేర్కొన్నారు.

**ప్రభుత్వ విధానాలతోనే రాష్ట్రానికి పెట్టుబడులు**

రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, పారిశ్రామిక పాలసీలతో ఆంధ్రప్రదేశ్ లో బిజినెస్ ఫ్రెండ్లీ వాతావరణం ఏర్పడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఇది దేశవిదేశాలకు చెందిన పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందని వివరించారు. కొత్త ఉపాధి అవకాశాలకు బాటలు వేస్తోందని తెలిపారు. గూగుల్ కంపెనీతో ఎంవోయూ సందర్భంగా ఆ కంపెనీ ప్రతినిధులతో అమరావతిలో భేటీ అయినట్లు సీఎం చంద్రబాబు ట్విట్టర్ వేదికగా వెల్లడించారు.
వైస్ ప్రెసిడెంట్ బికాశ్ కోలీ నేతృత్వంలో గూగుల్ ప్రతినిధి బృందం తనను కలిసిందన్నారు. భారత్ లో వ్యాపార విస్తరణకు సంబంధించిన ప్రణాళికలను వారు తనకు వివరించారని, దేశంలోని వివిధ రాష్ట్రాలను కాదని ఏపీతో గూగుల్ ఒప్పందం కుదుర్చోవడం గర్వంగా ఉందని చెప్పారు. గ్లోబల్ టెక్నాలజీ లీడర్ గూగుల్ వంటి సంస్థలతో భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి బాటలో నడిపిస్తుందని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## మేం అక్కడ రాళ్లు రప్పలు చూస్తే చంద్రబాబు మహానగరాన్ని చూశారు

- మొదటి పేజీ తరువాయి

పక్కనబెట్టి ఐక్యంగా ముందుకు కదిలామని పవన్ వివరించారు.
"మేం కలిసికట్టుగా కదం తొక్కామంటే అందుకు కారణం... ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసమే. ప్రజలకు ఇబ్బందులు కలగకూడదు... అనే కారణంతో మేం పొత్తు కుదుర్చుకుని కూటమిగా ఏర్పడ్డాం. నేను పలు శాఖలపై సమీక్ష చేస్తే... ఏదీ కూడా నియయావళి ప్రకారం ఉన్నట్టు కనిపించడంలేదు. చాలా అంశాలు రూల్ బుక్ కు వ్యతిరేకంగా ఉన్నాయి. అనేక ఆర్థిక అక్రమాలు నా దృష్టికి వచ్చాయి. ప్రజలు మా నుంచి చాలా ఆశిస్తున్నారు. మేం రాజకీయ నాయకులం ఏది మాట్లాడినా, క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువ చేయగలిగేది మీరే (కలెక్టర్లు). గత ప్రభుత్వం ఎలాంటి ఇబ్బందులు పెట్టిందో అందరికీ తెలుసు. ఉన్నతాధికారులతో, రెవెన్యూ యంత్రాంగం చేత సినిమా టికెట్లు అమ్మించడం నుంచి ఇసుక దోపిడీ వరకు అనేక పనులు చేయించింది.కామన్ మేన్ గా బయటి నుంచి చూస్తే మాకు ఎలా అనిపించిందంటే... ఎంతో సీనియర్ ఐఏఎస్ అధికారులు ఉండి కూడా ఎందుకు ఇలాంటి వాటిపై ప్రశ్నించలేకపోయారనిపించింది. ఎంతో కష్టపడి ఐఏఎస్ కు ఎంపికైన మీరు ఈ స్థాయిలో అక్రమాలు జరుగుతుంటే ఎందుకు మాట్లాడడం లేదు అని మాకు ఆశ్చర్యం వేసింది.
శ్రీలంక, సిరియా వంటి దేశాల్లో ఏం జరిగిందో చూశాం. నిస్సహాయత నుంచి పెల్లుబుకిన ప్రజాగ్రహం ప్రభుత్వ పతనాలకు కారణమైంది. ఇవాళ్టికీ మా ఆఫీసు వద్దకు వచ్చి ప్రజలు తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. నేను కాస్త కఠినంగా చెప్పేదేంటంటే... ప్రభుత్వ యంత్రాంగాలు సరిగా లేకపోతే ప్రజలు తప్పకుండా తిరగబడతారు. ఇలాంటివి మనం చాలా దేశాల్లో చూశాం.సైబరాబాద్ వంటి సిటీని క్రియేట్ చేసిన వ్యక్తి చంద్రబాబు. ఆయనొక అవిశ్రాంత శ్రామికుడు. ఇప్పుడు మనం హైదరాబాద్ లో ఫ్లైఓవర్లపై వెళుతుంటే... ఒకప్పుడు అక్కడి రాళ్లు రప్పల మధ్య ఒక నగరాన్ని చూడగలిగిన వ్యక్తి చంద్రబాబు. మనమెవ్వరం అంతదూరం ఆలోచించలేకపోయాం. మనకు అక్కడ రాళ్లు రప్పలు కనిపించాయే కానీ, చంద్రబాబుకు మాత్రం అక్కడొక మహానగరం కనిపించింది. నాడు ఉమ్మడి రాష్ట్రాన్ని ఆయన ముందుకు తీసుకెళ్లిన విధానం అభినందనీయం. నేను అధికారులను ఈ సందర్భంగా అర్థిస్తున్నాను... ప్రభుత్వానికి సహకరించండి. మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ పోర్టులో మూడు చెక్ పోస్టులు పెట్టిన తర్వాత కూడా అక్రమాలు ఆగలేదంటే... మేం ఎవర్ని తప్పుబట్టాలో తెలియడంలేదు. ఒకరి వైపు వేలెత్తి చూపడం ఈజీనే. ఇది కలెక్టర్లు, ఎస్పీలు బాధ్యత వహించాల్సిన అంశం. ఈ విషయాన్ని వాళ్లెలా విస్మరిస్తారు? కాకినాడ పోర్టును ఆవిధంగా వదిలేస్తే... కసబ్ వంటి ఉగ్రవాదులు సులభంగా దేశంలో చొరబడరా? నాడు ముంబయిలో ఏం జరిగిందో అందరం చూశాం. ఉదాసీనత కారణంగా.... ఉగ్రవాదుల దాడులతో 300కి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇసుక విషయంలో కూడా చంద్రబాబు మొత్తుకుంటున్నారు. ఇసుక విధానంలో జోక్యం చేసుకుంటే కఠిన చర్యలు తప్పవని ప్రజాప్రతినిధులను హెచ్చరించారు. మనం ఉన్నది ప్రజలకు సేవ చేయడానికి. మనం అందుకోసమే పనిచేద్దాం.... అందుకోసమే అంకితమవుదాం" అని పవన్ వివరించారు.

## అదే మనకు శ్రీరామ రక్ష

- మొదటి పేజీ తరువాయి

కష్టపడి పనిచేసినప్పుడు ఫలితాలు రాకపోతే ఉపయోగం ఉండదు. అందుకే హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్ చేయాలి. అందుకోసం రాష్ట్రాన్ని ఒక నాలెడ్జ్ సొసైటీగా మార్చాల్సిన అవసరం ఉంది. అయితే నాలెడ్జ్ ఎకానమీకి, నాలెడ్జ్ సొసైటీకి తేడా ఉంది. మున్ముందు ప్రజలు హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేసే పరిస్థితి రావాలనుకుంటున్నాం" అని సీఎం చంద్రబాబు అభిలషించారు.

## చంద్రబాబు కాబట్టి సరిపోయింది!

- మొదటి పేజీ తరువాయి

అనుగుణంగా పనిచేయడానికి, ప్రభుత్వ పాలనను సమీక్ష చేసుకుని, సరిదిద్దుకుంటూ ముందుకు పోవడానికి ఈ సమావేశం ఉపయోగపడుతుందని భావిస్తున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలను, ఆదేశాలను అమలు చేయడం కోసం మనమందరం ఇవాళ ఇక్కడ సమావేశం అయ్యామని పేర్కొన్నారు.
"సీఎం చంద్రబాబుతో నా ప్రస్థానం 30 ఏళ్ల కిందట ప్రారంభమైంది. 95లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎంత ఆరాటం, తపనతో పనిచేశారో... 30 ఏళ్ల తర్వాత కూడా అంతకుమించిన ఉత్సాహంతో ఆయన పనిచేస్తుండడం ఇవాళ చూస్తున్నాం. ఆయన వెంట సుదీర్ఘకాలం నడిచిన వ్యక్తిగా... ఆయనలో నాకు స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఈ మిగిలిన జీవితం ఇక ప్రజల కోసమే అనే ఒక ప్రధాన లక్ష్యంతో, ప్రతి విషయంలోనూ ఒక మానవతా కోణం ఉండాలని ఆయన పడుతున్న తపన మనందరికీ స్ఫూర్తిదాయకం. అయితే, ఇది సుదీర్ఘ ఉపన్యాసం ఇచ్చేందుకు సమయం కాదు... క్లుప్తంగా విషయం వివరిస్తాను. నాలుగోసారి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాక ఆయనకు వారసత్వంగా వచ్చింది... రూ.10 లక్షల కోట్ల అప్పు! అప్పులు తీర్చడానికి మళ్లీ అప్పు చేయాల్సిన పరిస్థితి! అప్పులపై వడ్డీ చెల్లించడానికి మళ్లీ అప్పు చేయాల్సిన పరిస్థితి! గత ఏడాది రాష్ట్ర ఆదాయంలో 99 శాతం జీతభత్యాలకు, పెన్షన్లకు మాత్రమే సరిపోయింది. అంతకుముందు సంవత్సరం చూస్తే.. జీతాలు చెల్లించడానికి కూడా అప్పులు చేశారు. చెల్లించాల్సిన బకాయిలే రూ.1.30 లక్షల కోట్లు ఉన్నాయి. అత్యంత బాధాకరమైన పరిస్థితి ఏమిటంటే... ప్రతి వ్యవస్థను నాశనం చేశారు. ఒకవైపు అప్పులు, మరోవైపు రాష్ట్రంలో ఆగిపోయిన ప్రాజెక్టులు... ఇవీ చంద్రబాబుకు వారసత్వంగా వచ్చిన అంశాలు. మామూలు వ్యక్తి అయితే ఇలాంటి సమస్యలతో నిద్ర కూడా పోలేరు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి ఇబ్బంది లేదు. చంద్రబాబు ఎంతో సమర్థతతో ఒక్కో అంశాన్ని చక్కదిద్దుకుంటూ వస్తున్నారు" అని పయ్యావుల వివరించారు.

## అంబటి రాంబాబు సోదరుడికి షాక్.. షోకాజ్ నోటీసు జారీ చేసిన ప్రభుత్వం

- మొదటి పేజీ తరువాయి

అధికారులు షోకాజ్ నోటీసులు జారీచేశారు. దీనికి ఆయన స్పందించకపోవడంతో దానిని కూల్చడం, లేదంటే సీజ్ చేయడం, లేదంటే ప్రాసిక్యూషన్ కోసం కోర్టుకు వెళ్లడంలలో ఏదో ఒకటి చేయాలన్న నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది.గ్రీన్‌గ్రేస్ అపార్ట్‌మెంట్‌కు జీ ప్లస్ 4కు మాత్రమే రైల్వే శాఖ అనుమతి ఇచ్చింది. అయితే, అనుమతులను ఉల్లంఘించి అంతకుమించి అంతస్తులు నిర్మిస్తున్నట్టు గతేడాది గుర్తించిన రైల్వే ఎన్‌వోసీని రద్దు చేసింది. ఈ నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన ఈ నిర్మాణంపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదంటూ ఎమ్మెల్యే ధూలిపాళ్ల నరేంద్ర ప్రశ్నించడంతో ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. పలు ఉల్లంఘనల నేపథ్యంలో గత నెల 18న షోకాజ్ నోటీసులు పంపిన నగర పాలక సంస్థ అధికారులు గతంలో ఇచ్చిన అనుమతులు ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని కోరింది. మరోవైపు, రైల్వేశాఖ ఎన్‌వోసీ ఇవ్వడం లేదంటూ నిర్మాణదారుడు హైకోర్టును ఆశ్రయించడంతో రెండువారాల వరకు నిర్మాణాలపై ఎలాంటి చర్యలు వద్దని నగరపాలక సంస్థను హైకోర్టు ఆదేశించింది.

## మాజీ మంత్రి పేర్ని నాని భార్యపై కేసు నమోదు...

**పెన్ పవర్ డెస్క్:**రేషన్ బియ్యం అక్రమాల నేపథ్యంలో వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి పేర్ని నాని భార్య జయసుధపై కేసు నమోదైంది. పౌరసరఫరాల శాఖ అధికారి కోటిరెడ్డి ఫిర్యాదు మేరకు మచిలీపట్నం పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. గత ప్రభుత్వ హయాంలో పేర్ని నాన్ని తన భార్య జయసుధ పేరుపై గిడ్డంగిని నిర్మించారు. ఆ తర్వాత దాన్ని పౌరసరఫరాల శాఖకు అద్దెకు ఇచ్చారు. అయితే, ఇటీవల ఆ గిడ్డంగిని తనిఖీ చేసిన అధికారులు పీడీఎఫ్ బియ్యం నిల్వల్లో తేడా ఉండడం గుర్తించారు. ఏకంగా 185 టన్నుల బియ్యం మాయమైనట్లు తేలింది. అయితే, వేబ్రిడ్జి సరిగా పనిచేయడం లేదని పేర్ని నాని సమర్థించుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో అధికారి కోటిరెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు పేర్ని నాని అర్ధాంగి జయసుధపై కేసు నమోదు చేశారు.

## తెలంగాణ హైకోర్టులో మోహన్ బాబుకు ఊరట

- మొదటి పేజీ తరువాయి

కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ వ్యవహారంలో పోలీసుల నోటీసులు అందుకున్న మంచు మనోజ్ ఈ రోజు విచారణకు హాజరయ్యారని కోర్టుకు తెలిపారు.మోహన్ బాబు ఇంటి వద్ద గస్తీ ఏర్పాటు చేయాలని ఆయన తరఫు న్యాయవాది కోర్టును కోరారు.అయితే నిత్యం గస్తీ ఏర్పాటు చేయడం కుదరదని ప్రభుత్వం తరఫు న్యాయవాది తెలిపారు. అయితే రెండు గంటలకు ఓసారి పోలీసులు అక్కడి పరిస్థితులను గమనించి వస్తారన్నారు.
దీంతో, రెండు గంటలకోసారి పోలీసులు మోహన్ బాబు ఇంటి వద్దకు వెళ్లాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ వరకు పరిస్థితిని పర్యవేక్షించాలని హైకోర్టు పోలీసులను ఆదేశించింది.

# కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్సీ గోపి మూర్తి



**పోడూరు (భీమవరం) పెన్ పవర్, డిసెంబర్ -11:**తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి బుధవారం భీమవరం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ చాంబర్లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డికి పుష్పగుచ్చాన్ని అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి ఉపాధ్యాయులకు సంబంధించి పలు సమస్యలను ఆయన వద్ద ప్రస్తావించారు.


# పెన్ పవర్
## ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు




# పడకేసిన పారిశుద్ధ్యం పనులు
# పట్టించుకోని ప్రత్యేక అధికారులు

**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్:11**సీతానగరం మండలంలో కొన్ని గ్రామపంచాయతీ కార్యాలయలో బ్లీచింగ్ పౌడర్ ఊసే లేదు. శానిటేషన్ చేసేదేలా, పడకేసిన పారిశుధ్యం పనులు గ్రామాల్లో వీధులలో పారిశుద్ధ్య లోపం, జర పట్టించుకోండని గ్రామప్రజలు అంటున్నారు.గ్రామంలో చెత్త చెదారం పేరుకుపోతున్నదని
పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలన పడకేసింది. ఒక్కో అధికారికి మూడు, నాలుగు పంచాయతీల బాధ్యతలను అప్పగించడం, వారు గ్రామాల వైపు కన్నెత్తి కూడా చూడని నిర్లక్ష్యం పట్ల పంచాయతీల పాలన అస్తవ్యస్తంగా మారిపోయింది. పారిశుద్ధ్యం పై పర్యవేక్షణ కోరవడడంతో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. సీతానగరం మండలంలోని 21గ్రామపంచాయతీలు ఉండగా ప్రత్యేక అధికారులు నామమాత్రంగానే పల్లెల ముఖం చూడడం లేదు. దీంతో పంచాయతీలో పర్యవేక్షణ కొరవడింది.దీన్ని ఫలితంగా స్థానిక పంచాయతీ కార్యదర్శులపైనే మొత్తం భారం పడుతున్నది. ఇప్పుడున్న పంచాయతీల ఖాతాల్లో ఒక పైసా కూడా లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు తలలు పట్టుకుంటున్నారు.గ్రామపంచాయతీ కార్మికులకు సకాలంలో జీతాలు అందక నిరసన బాట పట్టడం ఒకపక్క అయితే.. మరోపక్క చెత్త తరలించేందుకు ట్రాక్టర్లలో డిజిల్ పోయేలేక మరోపక్క శానిటేషన్ పిచ్చి కారి చేయక పైనుండి అధికారుల ఒత్తిడితో కార్యదర్శులు జీవితం వర్ణనాతీతంగా తయారయింది. గత ప్రభుత్వంలో పది రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టిన పనులకు ప్రభుత్వం ముందు జాగ్రత్తగా నిధులు విడుదల చేసి పది రోజుల ప్రణాళిక చేపట్టిందని ప్రతిపక్ష నాయకులు విన్నవిస్తున్నారు. ప్రతి గ్రామానికి ఒకరిని స్పెషల్ ఆఫీసర్ గా నియమించగా పంచాయతీ సెక్రెటరీలు కొనసాగు తుండగా వారికి ఏమాత్రం సంబంధం లేనట్టుగా కొన్ని గ్రామాలలో అక్కడక్కడ రాజకీయ పార్టీ నాయకులు పంచాయతీ సెక్రటరీలకు గ్రామపంచాయతీ వర్కర్లకు ఇష్టానుసారంగా ఆదేశాలు ఇవ్వడం అన్ని తానై ప్రవర్తించడం ఏమిటని గ్రామాలల్లో ప్రజలు చర్చించు కుంటున్నారు. గ్రామాలలో సీసీ రోడ్డు సైడ్ చెత్తాచెదారం పేరుకుపోయి రోడ్డు మధ్యలోకి పిచ్చి మొక్కలు వేపుగా పెరిగాయి. గ్రామాలలో అక్కడక్కడ ప్రధాన కూడలిలో నీళ్లు ఉండటంవల్లప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని గ్రామాలల్లో గ్రామ నడిబొడ్డున పెంటలు వేయడం మురుగునీళ్లు సీసీ రోడ్లపై మళ్లించు
కోవడం దోమల బెడదగా మారి గ్రామాల నివాసాల ప్రజలు ప్రతి గ్రామానికి నిధులు విడుదల చేయాలని గ్రామస్తులు వాపోతున్నారు, స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమని ప్రభుత్వం 10 నుంచి 15 రోజుల పాటు పొడగించి గ్రామాలను శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రజలు డెంగీ, మలేరియా, వంటి రోగాలబారిన పడకుండా చర్య తీసుకోవాలని అధికారులు పూర్తి బాధ్యత తీసుకొని ముఖ్యంగా పల్లెల్లో, పరిశుభ్రత పనుల పట్ల ప్రత్యేక దష్టి సారించాలని ప్రజలకు అందుబాటులో ఉండా లని మండల ప్రజలు వేడుకుంటున్నారు,

# లేసు ఉత్పత్తులకు ప్రత్యేక గుర్తింపు



## కలెక్టర్ నాగరాణి

**పోడూరు (భీమవరం) పెన్పవర్, డిసెంబర్ -11 :**
లేసు ఉత్పత్తులకు ప్రత్యేక గుర్తింపు లభించిందని, మరింత వన్నె తెచ్చేదిశగా అవసరమైన అన్ని చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.
మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని న్యూఢిల్లీ నుండి వచ్చిన ప్రత్యేక బృందం ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.విశ్వ ఆధ్వర్యంలో కలుసుకుని లేస్ ఉత్పత్తులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లేసు అల్లికలను మరింత ఆకర్షణీయంగా తయారు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.డిఆర్డిఏ కృషితో ఇటీవల నరసాపురం లేసుకు " జిఐ " గుర్తింపు లభించిందని, న్యూఢిల్లీలో సర్టిఫికెట్ ను కేంద్ర మంత్రివర్యులు చేతుల మీదుగా అందుకోవడం జరిగింది అన్నారు. ఆర్నమెంటల్ ఆర్టికల్స్ లాంటి లేసు అల్లికలు కాకుండా రోజువారి వినియోగించుకునే లేసు ఉత్పత్తులను తయారు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ సంబంధించి దేశవ్యాప్తంగా 600 ఉత్పత్తులు పోటీపడగా 40 ఉత్పత్తులను గుర్తించడం జరిగిందని, వాటిలో పది ఉత్పత్తులు ఆంధ్రప్రదేశ్ లోనే ఉన్నాయన్నారు. వీటన్నింటిలో కంటే లేసు ఉత్పత్తులకు ప్రత్యేక గుర్తింపు లభించిందని కేంద్ర బృందానికి వివరించారు.అనంతరం కేంద్ర బృందం నరసాపురం లేసి పార్క్ ను సందర్శించి. ఎంత అమ్మకాలు చేస్తున్నారు, మార్కెటింగ్ ఎలా ఉంది, ఏ వెబ్సైట్లో ఉంచుతున్నారు, రుణ సౌకర్యం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. లేస్ పార్క్ ను సందర్శించిన సందర్భంలో డిజైనింగ్, డిస్ప్లే రూములలోని లేసు అల్లికలను క్షుణ్ణంగా పరిశీలించారు. తదుపరి 50 మంది లేసు అల్లికల మహిళలతో సమావేశమై ముఖాముఖిగా చర్చించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఇంటర్నేషనల్ లేస్ ట్రేడ్ సెంటర్ ను సందర్శించారు.ఈ సందర్భంలో ఏపీహెచ్డీసీ వీసి అండ్ ఎండి ఎం.విశ్వ, కేంద్ర బృందం జాస్మిన్ కౌర్, నచ్చికత మిట్టల్, డిఆర్డిఏ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, జిల్లా హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ అధికారి కె.అప్పారావు, విజయవాడ హెచ్ పి డి రవీంద్ర గౌతమ్ పాల్గొన్నారు.



## ఈనెల14న. నీటి వినియోగదారుల
# సంఘాల ఎన్నికలు
## జిల్లా కలెక్టర్ ఎ. ఎస్ .దినేష్ కుమార్

**గంగవరం/ పాడేరు, పెన్ పవర్ ,డిసెంబర్.11 :**ఈనెల 14 తేదీన జిల్లాలో నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 16 మండలాలలో పాడేరు డివిజన్ పరిధిలోని అనంతగిరి,అరుకువ్యాలీ, డుంబ్రిగుడ,హుకుంపేట, పాడ ేరు,జి.మాడుగుల, చింతపల్లి, జి.కె. వీధి, కొయ్యూరు,రంపచోడవరం డివిజన్ పరిధిలో రంపచోడవరం,దేవీపట్నం, గంగవరం,రాజవొమ్మంగి, వై.రామ వరం,మారేడిమిల్లి, అడ్డతీగల మండలాల్లో ఉన్న 84 నీటి వినియోగదారుల సంఘాలకు అసాధారణ సర్వసభ్య మండలి సమావేశం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు జిల్లా గెజి ట్ నోటిఫికే షన్ విడదుల చేసామని పేర్కొన్నారు.నిర్దేంచిన గ్రామాలలో నిర్వహిస్తున్న సమా వేశ వేదిక వద్దకు ఉదయం 8.00 గంటలకు చేరుకోవాలని తెలియజేసారు. ముందుగా ప్రాదేశిక నియోజక వర్గం సభ్యులను ఎన్నుకుంటారని పేర్కొన్నారు. అనంతరం మధ్యా హ్నం 3.00 గంటల నుండి 5.00 వరకు నీటి సంఘాల అధ్యక్షులను ఉపాధ్యాక్షులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. నీటి సంఘం ఓటు హక్కు కలిగిన భూ యజమానులు అసాధారణ సర్వ సభ్య సమావేశంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోరారు .



ఉప ముఖ్యమంత్రి పవన్ ఆవేదన

# ఇసుక మాఫియా చెలరేగిపోతుంటే
# నిస్సహాయ స్థితిలో కలెక్టర్లు

**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 11 :**ఏపీలో బుధ వారం జరిగిన కలెక్టర్ల సదస్సులో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా చెలరేగిపోతుంటే కలెక్టర్లు నిస్సహాయులై చూస్తున్నారని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. మీరే నిస్సహాయులైతే ప్రజలకు ఇంకెవరు దిక్కని వారిని ప్రశ్నించారు. రాష్ట్రంలో అన్నీ కల్తీ అయిపోతున్నాయని, స్వయంగా మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్లి సీజ్ చేసినా ఫలితం లేదన్నారు.
ఇసుక వ్యవహారాన్ని క్రమబద్ధీకరించాలని చంద్రబాబు మొత్తుకుంటున్నారని, కానీ ఎమ్మెల్యేల జోక్యం మాత్రం ఆగడం లేదన్నారు. ఇకపై ఇసుక వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యేలను పవన్ హెచ్చరించారు. ప్రజలకు మంచి చేసేందుకే ఇక్కడ ఉన్నామని, మీకు అవసరమైన మద్దతిస్తామని పవన్ కలెక్టర్లకు తెలిపారు. మిమ్మల్ని ఏది ఆపుతోందని కలెక్టర్లను పవన్ ప్రశ్నించారు. తాము మాత్రం చిత్తశుద్దిగా ఉన్నామన్నారు.
ఢిల్లీకి వెళ్లినప్పుడు ప్రతిసారీ మీ ఏపీలో పాలనపైనే చర్చ జరుగుతోందన్నారు. గతంలో తాను ప్రభుత్వం బయట ఉండి ఐఏఎస్ లు, ఐపీఎస్ లు ఏదో చేస్తారని అనుకునేవాడినని, కానీ పరిస్దితి అలా లేదన్నారు. వ్యవస్థల్ని మీరు బలోపేతం చేయాలి కానీ, ఇలా నిస్సహాయతతో చూస్తుంటే సగటు మనిషి ఎక్కడికెళ్తాడని పవన్ కలెక్టర్లను ప్రశ్నించారు. క్షేత్రస్దాయిలో పరిస్దితులు కాస్త అటు ఇటుగా ఉండొచ్చు కానీ మీరు మాత్రం నిబంధనల మేరకు వ్యవహరించాల్సిందేనని పవన్ కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,పేద ప్రజలను ప్రతి పథకం అందేలా చేయాలని చూస్తుంటే ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉన్న దళారులు ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను ప్రజలకు అందకుండా చేస్తున్నారని ఆ త్రిపుర మండల టిఎన్టియుసి అధ్యక్షులు గుడెల్ల నాగేంద్ర గౌడ అన్నారు. బుధవారం కలెక్టర్ సమావేశం వసంతం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడే తీరు ప్రజలందరి నాకట్టుకున్నాయని, ప్రభుత్వ పథకాలపై అన్ని సమయాల్లో ప్రభుత్వ పెద్దలు స్పందిస్తే ప్రభుత్వం అందించే ప్రతి పథకం పేదవాడు అందుతుందని అన్నారు.

# రామరాజు విగ్రహ ఏర్పాటుకు బాధ్యత తీసుకుంటా: రాష్ట్ర మంత్రి నిమ్మల

**పోడూరు (పాలకొల్లు) పెన్ పవర్,డిసెంబర్ -11 :** పాలకొల్లులోని విద్యాసంస్థల ప్రాంగణంలో ప్రముఖ ఆడిటర్, చాంబర్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కలిదిండి రామరాజు విగ్రహ ఏర్పాటుకు బాధ్యత తీసుకుంటానని రామానాయుడు తెలిపారు. పట్టణంలో మున్సిపాలిటీ పరంగా జరిగే కాంప్లెక్స్ కు ఆయన పేరు పెడతామన్నారు. ప్రతి ఏటా సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే స్టేట్ లెవెల్ వాలీబాల్ టోర్నమెంటును ఈసారి ఆయన పేరుతో నిర్వహించబోతున్నట్లు మంత్రి రామానాయుడు వెల్లడించారు. ఇటీవల మృతి చెందిన రామరాజు దశదిన కార్యక్రమం లో భాగంగా జరిగిన సంతాప సభలో రామరాజు గురించి మంత్రి మాట్లాడుతూనాకు తండ్రి లాంటి రామరాజు గారు లేని లోటు వ్యక్తిగతంగా తీరలేనిదన్నారు.
నా ఆత్మబంధువుగా ఎల్లప్పుడూ కష్టసుఖాల్లో పాలుపంచుకునే మంచి మనస్తత్వం గల రామరాజు నేడు భౌతికంగా లేరనేది జీర్ణించుకోలేకపోతున్నానన్నారు. 1982 నుంచి తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా నిలవడమే కాదు . ముఖ్యమంత్రి చంద్రబాబు గారు అంటే ఎంతో అభిమానం కూడా అని చెప్పారు. 2014లో నాకు మొదటిసారి శాసనసభ్యుని పార్టీ టికెట్ ఇస్తే గెలిపించి తీసుకువస్తానని చంద్రబాబు వద్దకు తీసుకెళ్లి అన్న మాట ప్రకారం నా గెలుపుకు అన్ని విధాలా కృషి చేశారు. 2019లో నా గెలుపులో రాష్ట్రంలో అనేక ఇబ్బందులు ఉన్నా అండగా నిలిచారు. ఇటీవల జరిగిన 2024 ఎన్నికలలోను కీలకపాత్ర పోషించారన్నారు.నాకు




వ్యక్తిగతంగాను, కుటుంబ పరంగాను ఎంతో తోడ్పాటును అందించారని ,ఆయన ఆశయ సాధనకు పనిచేస్తానన్నారు. ఆయన నేడు భౌతికంగా లేకపోయినా నా హృదయంలో చిరస్మరణీయులు. ఆయన రుణం తీర్చుకునే విధంగా నడుచుకుంటూ వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబానికి ధైర్యం ఇవ్వాలని భగవంతుని కోరుకుంటున్నానని మంత్రి రామానాయుడు తెలిపారు.

# మాలల మహా గర్జన విజయవంతం చేయండి





- ప్రతీ మాల పేట నుండి ఇంటికి ఒక్కొక్కరు చొప్పున స్వచ్ఛందంగా గుంటూరు రావాలి...
- జిల్లా మాల మహానాడు నాయకుడు పి.వి.రావు పిలుపు.

**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్ 11:**రావులపాలెం ఇందిరా కాలనీలో ఉన్న అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో ప్రముఖ అంబేద్కర్ వాది చిక్కాల సత్యప్రసాద్, కోణాల అంబేద్కర్ ఆధ్వర్యంలో బుధ వారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పివి.రావు మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15 న జరిగే మాలల మహా గర్జన కు పార్టీలకు అతీతంగా గుంటూరు వచ్చి మాలల మహా గర్జనను విజయవంతం చేయాలని కోరారు. చలో గుంటూరు సభకు ప్రతీ మాల పేటలో నుండి ఇంటికి ఒకరు చొప్పున స్వచ్ఛందంగా రావాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనకిచ్చిన హక్కులను రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా మాల నాయకులు మాట్లాడుతూ, సుప్రీమ్ కోర్టు ఇచ్చిన తీర్పును అటు మందా క్రిష్ణమాదిగ, ఇటు రాష్ట్ర ప్రభుత్వం వక్రీకరిస్తూ చేస్తున్న దానికి అదే సుప్రీమ్ కోర్టు ద్వారా తిప్పి కొడతామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరితో అన్నదమ్ముల్లా కలిసి ఉన్న మాల, మాదిగలను విడగొట్టే కార్యక్రమంలో భాగంగా ఎస్సీల ఏబిసిడి వర్గీకరణను ముందుకు తీసుకొచ్చారని, ఇది రాజ్యాంగానికి విరోధమని దేశంలో 80% జనాభా కలిగిన దళిత వర్గాలను విడగొట్టి ఒకరికొకరు శత్రువులుగా తయారు చేయడమే ఈ వర్గీకరణ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని విమర్శించారు. గతంలో సుప్రీంకోర్టు వర్గీకరణ చెల్లదు అని చెప్పినప్పటికీ మోడీ మొండి వైఖరితో వారి రాజకీయ స్వలాభం కోసం వ్యవస్థలను ప్రక్కదోవ పట్టిస్తున్నారని, ఇటువంటి చర్యలను ఎదుర్కొనకపోతే భవిష్యత్తులో దళిత సామాజిక వర్గం నష్టపోయే ప్రమాదం ఉందని, అలా జరగకుండా ఉండడానికి రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రస్తుతమున్న యువత ముందుకు వచ్చి పోరాటాలు చేయాల్సిందేనని వ్యాఖ్యానించారు. వర్గీకరణ జరిగితే మాల జాతి మనుగడకే ప్రమాదమని, ఇదే పంథాలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకెళితే 28 ఎస్సీ పథకాలు రద్దుచేసిన జగన్ కి ఎటువంటి బుద్ధి చెప్పామో, తిరిగి చంద్రబాబు కు కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లోనే చూపిస్తామని హెచ్చరించారు. అనంతరం మాలల మహా గర్జన చలో గుంటూరు కలపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో అఖిల భారత మాల సంఘాల జెఏసి వైస్ చైర్మన్ పండు అశోక్ కుమార్, పెయ్యేల పరశురాముడు, నాతి శ్రీనివాస్, జక్కల అరుణ్ కుమార్, గుమ్మాపు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సస్పెండ్ అయిన డిటిపై విచారణ చేపట్టాలి



దళిత సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షులు గంధం బోస్ ,ప్రేమ్ పాల్గొన్నారు.

**జీలుగుమిల్లి, పెన్ పవర్ , డిసెంబర్ 11:**సస్పెండ్ అయిన డిప్యూటీ తహసిల్దారుపై విచారణ చేపట్టాలని దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు .భూమి రికార్డులు ఆన్లైన్ చేసినా వ్యవహారంలో ఎటువంటి హక్కు పత్రాలు లేకుండా ఆన్లైన్ చేసి కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించాడని ఆరోపించారు. దీనిపై సీబీసీఐడీ తో ఎంక్వయిరీ చేసి నిజ నిజాలు నెగ్గు తేల్చాలని పేర్కొన్నారు. పూర్తిగా ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఆక్రమంగా ఆన్లైన్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఏళ్ల తరబడి ఉన్న ఉద్యోగులను వెంటనే బదిలీ చేయాలి అని అన్నారు .ఈ అవినీతి వ్యవహారంలో కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు స్పష్టం అవుతుందని పేర్కొన్నారు. ఏదేమైనా నిజ నిజాలు వెల్లడించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈయనతో పాటు

## పేకాట శిబిరం పై దాడి.. ఆరుగురు పై కేసు నమోదు



**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్:11:**సీతానగరం మండలంలో కాటవరం గ్రామ శివారులో కాటవరం గ్రామానికి చెందిన ఆరుగురు పేకాట ఆడుతున్నారనే విశ్వ సనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి వారి వద్ద నుండి 4,860 రూపాయలు నగదు స్వాధీనం చేసుకొని ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు ఎస్సై డి.రామ్ కుమార్ తెలిపారు, మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుని జైలుకు పంపుతామని తెలిపారు, ఈ పేకాట రైడ్ లో ఎస్సై డి.రామ్ కుమార్ తో తమ సిబ్బంది పాల్గొన్నారు,

## నలపై ఎనిమిది గంటలు రిలే నిరాహార దీక్షలు




**వి.ఆర్.పురం పెన్.పవర్.డిసెంబర్.11:**మండలంలోని రేఖపల్లి తహసీల్దార్,కార్యాలయం వద్ద బుధవారం దీక్షలు చేస్తున్న ఆదివాసి పరిషత్,నాయకులకు సున్నం రాజులు నలపై ఎనిమిది గంటల సమయం వరకు చేసే రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సున్నం రాజులు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతం ఉద్యోగ నియామక చట్టం చేసి ఏజెన్సీ పోస్టులన్ని స్థానిక ఆదివాసులకే ఇవ్వాలని,రంపచోడవరం జిల్లా గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆదివాసి నాయకులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు మండల సిపిఎం పార్టీ,గిరిజన సంఘం,ఆదివాసీ కొండ రెడ్ల సంఘం వారు మద్దతు తెలిపి దీక్షా శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి పరిషత్ మండల అధ్యక్షులు పాయం లక్ష్మణరావు,ఆదివాసి కొండరెడ్ల సంఘం నాయకులు ముర్ల కనకా రెడ్డి,ఆదివాసి నాయకులు పాయం సుబ్బారావు,పోడియం రాజు,సోడి వెంకట రమణమూర్తి,వేటకాని మల్లయ్య,అందేల శ్రీరామ్ మూర్తి రెడ్డి,మొట్టం సుమన్,ఐపతిరావు,చిలకం శంకర్,సోడి కృష్ణమూర్తి,కారం రాజారావు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులను డైరెక్టర్స్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలి దాట్ల సుబ్బరాజు



**ముమ్మిడివరం పెన్ పవర్ డిసెంబర్ 11:**ముమ్మిడివరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు అర్థాని శ్రీనివాసరావు అధ్యక్షతన అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడమైనది.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు పాల్గొని మాట్లాడుతూ సాగునీటి సంఘ ఎన్నికలకు కూటమి నాయకులు ప్రతిపాదించిన రైతులను డైరెక్టర్స్ గా ఏకగ్రీవం గా ఎన్నికయ్యేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి గుత్తుల సాయి, మాజీ మార్కెటింగ్ చైర్మన్ గోలకోటి దొరబాబు,దాట్ల పృథ్వీరాజ్, దొమ్మేటి రమణ కుమార్, దూడల స్వామి, చిక్కాల అంజిబాబు, గొల్లపల్లి గోపి,యాళ్ల ఉదయ్, తాడి జానకిరామ్, అడబాల సతీష్ కుమార్, మిమ్మితి చిరంజీవి, కురసాల శివ, గోదాశి గణేష్, మెండి కమల, పెదపూడి రుక్మిణి, కాశి లాజర్, బూరుగు కళ్యాణ్, పాయసం చిన్ని, చింతలపూడి బాబురావు, చిక్కాల పనసయ్య,గోరంట్ల శ్రీను రాజు, గొలకోటి సురేష్ ,నడింపల్లి శ్రీనురాజు, కుంచే శ్రీను, జనసేన నాయకురాలు బద్రి రమ, రెడ్డి సుబ్బారావు, గుద్దటి వీరస్వామి నాయుడు, రాంబాబు, బడుగు సందీప్ సాయి, బొక్క సత్తిబాబు, కటికదళ నాని, మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఐదువేలు ఆర్థిక సహాయం అందజేత




**– ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్,**

**వి.ఆర్.పురం పెన్.పవర్.డిసెంబర్.11**మండలంలోని చింతరేగుపల్లి గ్రామానికి చెందిన సవలం శారద మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న చింతూరు ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్,ట్రస్ట్ సభ్యులు,బుధవారం మృతి చెందిన శారద కుటుంబ సభ్యుల కు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల నాయకులు కోట్ల బాలయ్య మాట్లాడుతూ వి.ఆర్.పురం,కూనవరం,చింతూరు, మండలాల గ్రామాల్లో పేద ప్రజలు ఎవరైనా మృతి చెందినట్లయితే జె.కె..సి.టి.ట్రస్ట్,సభ్యులు ద్వారా చింతూరు ఆయుర్వేద వైద్యులు జమాల్,ఖాన్,చాలా మంది ప్రజలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నారని,మంచి మనస్సు ఉన్న ఆయుర్వేద వైద్యులు అంటూ కొనియాడారు. శారద కుటుంబ సభ్యులు చింతూరు ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్,కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్ఫరాజ్,మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు,శంకర్,బాగుల మరిడి వెంకట రమణ,విష్ణుమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థుల ప్రతిభ ను గుర్తించాలి

ఎంపీడీవో బి.కె.ఎస్.ఎస్.వి. రామన్




**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 11:** దివ్యాంగు విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి నిప్రోత్సాహించాలని, వీరిపట్ల మనం చూపించే ప్రేమ, అభిమానం వారికి ఎంతో మానసిక ధైర్యాన్ని ఇస్తుందని మండల అబివృద్ధి అధికారి బి.కె.ఎస్.ఎస్.వి. రామన్ అన్నారు. మండల విద్యాశాఖాధికారులు వరప్రసాద్, పాచ్చ సాహెబ్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన మండల పరిషత్ కార్యాలయంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో పాల్గొన్నారు. భవిత సెంటర్ లో సిబ్బంది ఈ పిల్లల పట్ల చూపిస్తున్న శ్రద్ధ ఎనలేనిదని, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సేవ చేయడం అన్నిటికన్నా ఎంతో ఉత్తమ సేవ అన్నారు. మాములుగా బాగున్న పిల్లలకు సేవ చేయడం వేరని, ఇలాంటి దివ్యాంగ పిల్లలకు సేవ చాలా కష్టతరమైనదన్నారు. దివ్యాంగుల పట్ల వివక్ష చూపరాదని, ప్రోత్సాహిస్తే వారు కూడా అన్ని రంగాల్లో రానిస్తారని మండల టీడీపీ అధ్యక్షులుముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ )అన్నారు. జిల్లా ఏ ఎల్.ఎస్. కో ఆర్డినేటర్ డి. రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు దివ్యాంగ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ ను గుర్తించి ప్రోత్సాహించాలని, తల్లిదండ్రులు ఈ విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న సౌకర్యాలు వినియోగించుకుని, శ్రద్ధగా చదివించేందుకు ప్రయత్నం చేయాలని అన్నారు.

ఆత్రేయపురంలో నాన్ భవిత ఉప కేంద్రం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లొల్ల లో ఉన్న సెంటర్లో 24 మంది రెగ్యులర్ విద్యార్థులు ఉన్నారని, వీరు కాకుండ 10 మంది హెూంబేస్డ్ విద్యార్థులకు ఎస్కార్ట్ అలవెన్స్, ట్రాన్స్ పోర్ట్ అలవెన్స్, హెరీమ్ బేస్డ్ స్టడీ అందిస్తున్నామని, ప్రతి మంగళ వారం ఫిజియో థెరఫీ నిర్వహిస్తారన్నారు. దాతల సహకారం ఎంతో ధైర్యాన్నిస్తోందన్నారు. దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు

దాతలు తమ వితరణ అందించిన

దాతలు అందరికీ ఐ.ఈ. ఆర్. టీచర్లు అరుణ, జానక లు ధన్యవాదాలు తెలిపారు.

## పాపికొండల పర్యాటకంలో ఆదాయం ఫుల్..అభివృద్ధి నిల్.

- కనీస అవసరాలు తీర్చలేక పోతున్న ఏపీ టూరిజం శాఖ..





**దేవీపట్నం,పెన్ పవర్,డిసెంబర్11:** దేవీపట్నం మండలం నుంచి పాపికొండల విహారయాత్రకు ప్రతిరోజు పర్యాటక బోట్లు గోదావరి నదిలో ప్రయాణిస్తున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి ఎంతోమంది పర్యాటకులు పాపికొండల విహార యాత్రకు వెళుతున్నారు. పర్యాటక బోట్ల యజమానులకు,టూరిజం శాఖకు ఆదాయం బాగానే వస్తుంది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి పోచమ్మ తల్లి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన బోటు పాయింటు వద్ద సరైన వసతులు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. పర్యాటకులు బోట్లు ఎక్కడానికి సరైన ర్యాంపులు లేవని,ఇబ్బందులు పడుతున్నట్లు పర్యాటకులు చెప్పారు. కొంచెం పెద్ద వయసు వారు మరింత ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు చేయలేదని ఆరోపించారు. టాయిలెట్స్ లేకపోవడం వల్ల మహిళలు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో విశ్రాంతి భవనం,కూర్చోవడానికి బెంచీలు వంటివి ఏర్పాటు చేస్తే ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. బోట్లు ప్రయాణించే వరకు నిలబడే ఉండాల్సి వస్తుందని,ఎక్కువసేపు నిలబడలేని పర్యాటకులు ఉంటున్నారని చెప్పారు. పర్యాటక ప్రాంతాలకు తీసుకువెళ్లడానికి వసూలు చేసే డబ్బుల్లో కొంత వీటికి ఖర్చు చేస్తే ఎంతో బాగుంటుందని పర్యాటకులు సూచించారు. కనీస అవసరాలు చేర్చలేక పోతున్నారని చెప్పారు. ఈ విషయాలపై జిల్లాస్థాయి అధికారులు దృష్టి సారించి, పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు.

## భూ సమస్యలు పరిష్కారం




**జీలుగుమిల్లి ,పెన్ పవర్, డిసెంబర్ 11 :**ప్రభుత్వం నిర్వహించే రెవెన్యూ సదస్సులు వలన ఆయా గ్రామాలలో ఉండే భూ సమస్యలు పరిశీలించి, పరిష్కరించడం జరుగుతుందని ఇన్చార్జి డిటి జి ఉదయ భాస్కర్ తెలిపారు. బుధవారం పూచికపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. పూచికపాడు ఎస్సీ కాలనీలో స్మశాన వాటికకు దారి లేదని మరియు పూచికపాడు ప్రభుత్వ భూమిలో ఇల్లు లేని నిరుపేద ఎస్సీలకు ఇల్లు స్థలాలు ఇవ్వాలని దరఖాస్తులు ఇచ్చామన్నారు. వీటిని పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మల్లం వసంతరావు, ఎండోమెంట్ అధికారి అప్పారావు ,వీఆర్వో తిరుపతమ్మ ,నాయకులు దాసరి బాబ్జి ,అంకన్నగూడెం పంచాయతీ ఉపసర్పంచ్ కుమ్మరపల్లి పుల్లారావు, వీఆర్ఏ రవితేజ, బాలకృష్ణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ కార్యాలయంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు



**రాజవొమ్మంగి పెన్ పవర్ డిసెంబర్ 11:** రాజవొమ్మంగి మండలం రాజవొమ్మంగి విద్యుత్ శాఖ కార్యాలయంలో బుధవారం నాడు ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు మొబైల్ ఆధార్ కేంద్ర ఏర్పాటు చేసినట్లు రాజవమ్మంగి ఎంపీడీవో యాదగిరిశ్వరరావు మీడియాకు తెలిపారు పేరు ఫోన్ నెంబర్ లింక్ల్ చిరునామా ఆధార్ అప్డేట్ చేస్తున్నట్లు వివరించారు విద్యార్థులు గ్రామంలో ఉన్న ప్రజలు ఎవ్వరైనా గాని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలాగే కొత్త ఆధార్ కూడా ఈ ఆధార్ కేంద్రం యందు ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం గా పొందవచ్చని ఎంపీడీవో అన్నారు.

## రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డీఎస్పి సాయి ప్రశాంత్



**రాజవొమ్మంగి పెన్ పవర్ డిసెంబర్ 11:** రాజవొమ్మంగి మండల పరిధిలోగల రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డీఎస్పీ సాయి ప్రశాంత్ సందర్శించారు వార్షికోత్సవంలో భాగంగా రాజవొమ్మంగి సీఐ, సన్యాసినాయుడు, ఎస్సై, నరసింహమూర్తి నేరాలు నిరంతరం తో పాటు శాంతి భద్రతల గురించి పోలీస్ లకు పలు సూచనలు ఇచ్చారు స్టేషన్లో పెండింగ్ కేసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు డీఎస్పీ మీడియాతో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పోలీస్ శాఖ గంజాయి. మాదకద్రవ్యాలు. వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు అల్లూరి సీతారామరాజు రాజవమ్మంగి పోలీస్ స్టేషన్ మీద దాడి చేసిన పోలీస్ స్టేషన్ ను డిఎస్పి సందర్శించారు అనంతరం సీసీ కెమెరాలు పరిశీలన చేశారు ఈ కార్యక్రమంలో రాజవొమ్మంగి పోలీస్ సిబ్బంది ఏపీఎస్పీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తహసిల్దార్






**వై రామవరం, పెన్ పవర్,డిసెంబర్ 11 :** మండలంలో చవిటి దిబ్బల రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల తాసిల్దార్ పి వేణుగోపాల్ బుధవారం ప్రారంభించారు.

ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసే ధాన్యం కేంద్రాన్ని ఉపయోగించుకుని రైతులు గిట్టుబాటు ధరకుధాన్యం అమ్ముకోవచ్చని అన్నారు. దళారుల బారిన పడకుండా ప్రభుత్వం ద్వారా ధాన్యాన్ని అమ్మకాలు సాగించవచ్చునని తెలిపారు. సాధారణ రకం దాన్యం క్వింటాలు 2,300 రూపాయలని, 75 కేజీలు1,725 రూపాయలని తెలిపారు.

గ్రేడ్ వన్ ధాన్యం క్వింటాలు 2320 రూపాయలని,75 కేజీల ధాన్యం 1740 అని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఏడి సావిత్రి,ఏవో ఉషారాణి, వెటర్నరీ డాక్టర్ యు వీరేంద్ర, చవిటి దిబ్బల సర్పంచ్ బచ్చల చిన్నమ్మలు, అగ్రికల్చరల్ అసిస్టెంట్లు,రైతులు పాల్గొన్నారు.

# కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ వీక్షించిన అధికారులు.







**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,డిసెంబర్ 11:** అభివృద్ధి సంక్షేమ రంగాలలో జిల్లాలను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి పథకం కార్యాచరణ ప్రణాళికలను విజయవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. బుధవారం అమరావతిలో రెండు రోజులు పాటు జిల్లా కలెక్టర్లతో నిర్వహిస్తున్న సమావేశ వీడియో కాన్ఫరెన్స్ ను స్థానికంగా జిల్లా అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 సాధనకై అన్ని రంగాలలో సమ్మిళిత వృద్ధిరేటు సాధన పై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రెవెన్యూ సదస్సులలో ప్రజల భూ హక్కులు కాపాడి భూవివాదాలకు ముగింపు పలకాలని సూచించారు. ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త ఉండే విధంగా వివిధ పథకాలు వర్తింపచేస్తూ పాటుపడాలన్నారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. స్థూల ఉత్పత్తి మెరుగుదలకు సమాంతరంగా జన జీవితాలలో వెలుగులు నిండాలంటే ఉపాధి సహిత అభివృద్ధి విధానాలు అనుసరించాలన్నారు. కొత్త ఆవిష్కరణలు ఆలోచనల దిశగా జిల్లాలను ప్రగతి పథంలో నడిపించాలన్నారు. రాబోయే రోజులలో 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా ఐదు సంవత్సరాలకు కార్యాచరణ ప్రణాళికలు అమలు చేసి సత్ఫలితాలు సాధించాలన్నారు. అభివృద్ధి అవకాశాలు కల్పనతో సంపదను సృష్టించి అలా వచ్చిన సంపాదనను పేద వర్గాలకు పంచి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమాల ద్వారా ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. వృద్ధులు, వికలాంగుల ఆర్థిక, సామాజిక భద్రత కోసం పెంచిన పింఛన్ల పంపిణీ చేస్తూ వారికి అండగా నిలవాలన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక ఐటీ ఉద్యోగి ఉండాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. సృజనాత్మకతను వెలికి తీస్తూ నూతన ఆవిష్కరణలతో అభివృద్ధికి పట్టం కట్టే రీతిలో పునాదులు వేయాలన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి మంత్రులు జిల్లా కలెక్టర్లు కలిసికట్టుగా పనిచేస్తూ సుస్థిరాభివృద్ధినీ సాధించాలన్నారు. నైపుణ్యాలు మెరుగుపరుస్తూ ఉపాధి అవకాశాలను అందుపుచ్చుకునేలా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పర్యాటక రంగ అభివృద్ధి తోపాటుగా డిజిటల్ పరిపాలన వంటి సాంకేతికతను వినియోగించి సుపరిపాలన దిశగా ముందుకు సాగాలన్నారు. సమర్థవంతమైన ఆర్థిక విధానాలు అవలంబించి భావితరాల ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమం చేయాలన్నారు. జీవవైవిధ్యాన్ని పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ ప్రజల సురక్షిత నాణ్యమైన జీవనం కోసం కృషి చేయాలన్నారు. స్వర్ణాంధ్ర ఏ2047 సాధనకై సమ్మిళిత అభివృద్ధికై విజన్ డాక్యుమెంట్లను ఈ నెల 13న ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్లు తమ యొక్క పనితీరును మెరుగుపరుచుకోవాలని ఎక్కడా తప్పులు జరగకుండా చూచే బాధ్యత అధికారులదేనని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు తమ యొక్క జిల్లా పరిధిలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజానీకానికి మెరుగైన సుపరిపాలనను అందించాలన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా గంజాయి డ్రగ్స్ సరఫరా వినియోగంపై ఉక్కు పాదం మోపాలన్నారు. అక్రమాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని ఆయన స్పష్టం చేశారు. అర్జీలలో 60 శాతం భూ సంబంధిత సమస్యలే ఉన్నాయని వీటిని తూతూ మంత్రంగా కాకుండా ప్రత్యేక దృష్టి సారించి మానవతా కోణంలో అత్యంత నాణ్యతతో పరిష్కరించి భూహక్కులను సంరక్షించాలన్నారు. నాన్ ఫైనాన్షియల్ సమస్యలు నూటికి నూరు శాతం పరిష్కరించాలని ఆదేశించారు. అత్యంత పారదర్శకంగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగుతో%శీ%దని ధాన్యం సొమ్ములు 48 గంటల లోపల రైతు బ్యాంకు ఖాతాకు జమవుతున్నాయన్నారు. మెగా డిఎస్సీ అత్యంత పటిష్టంగా పారదర్శకంగా అమలు పరచాలని సూచించారు. ఏకకాలంలో గ్రామసభలు నిర్వహించి ఆ యొక్క పనులు పల్లె పండగ పేరుతో ప్రారంభించిన గుంతలు పూడ్చే నిర్మాణ పనులు సంక్రాంతి నాటికి పూర్తిచేయాలని కలెక్టర్లకు సూచించారు. పేదల సేవలో నిమగ్నమై ఉపాధి అవకాశాలు కల్పన తోపాటు స్వయం ఉపాధిని ఎక్కువగా ప్రోత్సహించి ఆయా వర్గాల జీవనోపాదులను మెరుగుపరచాలన్నారు. నాలెడ్జ్ మేనేజ్మెంట్, వాటర్ మేనేజ్మెంట్, వ్యవసాయ ఉత్పత్తుల పెంపుదలపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ వాయు కాలుష్య నియంత్రణపై దృష్టి సారించి సోలార్, విద్యుత్, ఎలక్ట్రానిక్ వెహికల్స్ వాడకాన్ని మరింతగా ప్రోత్సహించాలన్నారు. సాంకేతికతను అన్య స్థాయిలలో వినియోగించడం తోపాటుగా గ్రీన్ గ్రామాలు తయారు చేయాలని సూచించారు. ప్రజా సేవకులుగా మాత్రమే ప్రతి ఒక్కరూ పనిచేస్తూ, చేసే ప్రతి పని ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండాలని ఆయన సూచించారు. గతంలో 15, 20 అసెంబ్లీ నియోజకవర్గాలు జిల్లా పరిధిలో ఉండేవని జిల్లాల విభజనతో ఏడు నియోజకవర్గాలకు ఒక జిల్లా ఏర్పడిందని తదనుగుణంగా జిల్లా పరిధి తగ్గిందని సాంకేతికతతో మరింత సులభతరంగా విధులు నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్లకు ఆస్కారం ఏర్పడిందన్నారు. సుపరిపాలన ద్వారా ప్రజానీకానికి అన్ని విధాలుగా మేలు చేకూరుస్తూ సుస్థిరాభివృద్ధి, ప్రగతి దిశగా సేవలందించి ప్రజల ఆదరాభిమానాలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి మరియు ఐసిడిఎస్ పథక సంచాలకులు ఎం.ఝాన్సీరాణి, డిఎల్ డి వో, జి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

## మానవాళి మనుగడకు మార్గదర్శకం శ్రీమద్భగవద్గీత





**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 11:** మానవాళి మనుగడకు మార్గదర్శకం శ్రీమద్భగవద్గీత అని భగవద్గీత ప్రచార సేవా సమితి అధ్యక్షుడు, సనాతన ధర్మ గీతా ప్రచారకులు మల్లిఖార్జునస్వామి పేర్కొన్నారు. మార్గశిర శుద్ధ ఏకాదశి సందర్భంగా మండల పరిధిలోని కాండ్రకోట గ్రామంలోని గీతా మందిరంలో గీతా జయంతి పర్వదినాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గీతా యువజన సంఘం అధ్యక్షుడు తాటికొండ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన గీతా జ్ఞాన యజ్ఞం కార్యక్రమంలో మల్లిఖార్జునస్వామి భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రపంచ మానవాళికి భగవాన్ శ్రీకృష్ణ మహాప్రభువు స్వయంగా అందించిన మహాకావ్యం భగవద్గీత అని అన్నారు. పంచమవేదంగా ప్రసిద్ధి చెందిన భారతంలో భగవద్గీత ఒక భాగమని, దీనిలో 18 అధ్యయాలు ఉన్నాయన్నారు. ప్రతీ అధ్యాయం ముగింపులో "ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే" అని ప్రవచిస్తారని తెలిపారు. ఉపనిషత్తులు ప్రతిపాదించినది, బ్రహ్మవిద్య, యోగశాస్త్రమని దీని అర్థమని, అందుకే చాలా మంది దీనిని ఉపనిషత్తుల సారంగా భావిస్తారన్నారు. జీవ తత్వాన్ని తెలుసుకోవటానికి అవసరమైన మొత్తం జ్ఞానం దీనిలోనే ఉందని, కులమతాలతో, దేశప్రాంతాలతో సంబంధం లేకుండా అందరూ అనుసరించదగిన గ్రంథం భగవద్గీతని తెలిపారు. ఎలాంటి సంకటాలు లేని ప్రశాంత జీవితాన్ని గడపటానికి అనుసరించదగిన సాంఖ్య యోగము, కర్మ యోగము, భక్తి యోగము అనే మూడు మార్గాలు దీనిలో ఉన్నాయన్నారు. కురుక్షేత్ర మహా సంగ్రామంలో గీతామృతాన్ని అర్జునుడికి అందజేసిన రోజు మార్గశిర శుద్ధ ఏకాదశి అని, అందుకే ఆ రోజును మంగళకరమైన పర్వదినంగా పరిగణించిన రోజున గీతా జయంతిగా మనం జరుపుకుంటామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తాటికొండ వెంకట అప్పారావు, వెంకట సత్య, నేతి వీరభద్రరావు, గంటా రామస్వామి, ఒబిలిశెట్టి నాగభూషణం, తుమ్మూరి రాజా, పోసిన రామకృష్ణ, గవరసాన గణేశ్వరరావు, చల్లాబత్తుల రాజు, భగవద్గీత ప్రచార సేవా సమితి కార్యదర్శి సత్యకుమార్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర ,విజన్ డాక్యుమెంట్, ఆవిష్కరణ ,వేడుక ఏర్పాట్ల పై సమీక్షించిన జె .సి





**అమలాపురం ,పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, డిసెంబర్ 11,** ప్రజలకు మంచి భవిష్యత్తు సాధనే లక్ష్యంగా రూపొం దించిన స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవి ష్కరణ కార్యక్రమసభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏడు నియో జకవర్గాల నుండి ఏడు బస్సులను ఏర్పాటు చేసి సుమారు 350 మందిని ఆవిష్కరణ వేడుకలకు తరలించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి తెలిపారు. బుధవారం పర్య టన ఏర్పాట్లపై జిల్లాస్థాయి అధికారులతో ఆమె స్థానిక కలెక్టరేట్ నందు సమీక్షించారు ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రగతికి సంబంధించిన మరొక కీలక ఘట్టానికి విజయవాడ లోని ఇందిరాగాంధీ స్టేడియం వేదిక కానున్నదని ఆమె తెలి పారు. ఈనెల 13వ తేదీ శుక్ర వారం విజయవాడ నగరం లోని ఇందిరాగాంధీ స్టేడియం లో స్వర్ణాంధ్ర 2047 డాక్యు మెంట్ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించనున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ తరఫున డ్వాక్రా మహిళలను 75 మందిని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం తరుపున 50 మం దిని, మత్స్య శాఖ నుంచి 25 మందిని, వ్యవసాయ శాఖ నుంచి 40 మందిని, ఉద్యాన శాఖ నుంచి 40 మందిని, విద్య అకాడమిక్ విభాగం నుండి 50 మందిని, వైద్య ఆరోగ్య శాఖ నుంచి 20 మం ది ఆరోగ్య సహాయకులను జిల్లా పరిశ్రమల కేంద్రం నుంచి 15 మందిని తరలించినట్లు తెలిపారు ఏడు బస్సుల కు ఇన్చార్జిలను సమన్వయ అధికారులను నియమించ డం జరుగుతుందన్నారు. ఏ నియోజకవర్గంలో ఎక్కడ బస్సును ఉంచుతారో ఆ యొక్క లొకేషన్ను మొబైల్ ద్వారా పంపడం జరుగు తుందని ఆమె స్పష్టం చేశారు జిల్లా స్థాయి అధికారులు తమ తమ శాఖల నుండి తరలించే వారి వివరాలను నియోజక వర్గాల వారీగా ఫోన్ నెంబర్ తో సహా వెంటనే సమర్పించాలని ఆదేశించారు. తదనుగుణంగా బస్సులను నియోజవర్గాల వారీగా విభ జించి పంపడం జరుగు తుందన్నారు. 13వ తేదీ తెల్లవారుజామున 3 గంట లకు ఆయా నియోజకవర్గాల ప్రధాన కేంద్రాల నుండి బస్సులు బయలుదేరి ఉదయం 9:30 గంటలకు విజయవాడ లోని ఇందిరా గాంధీ స్టేడియం చేరుకోవాల న్నారు. ఏడు బస్సులకు వెనక ముందు బ్యానర్లను ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఆహ్వాన పత్రికలను హార్డ్ కాపీలను, పాసులను, కార్యక్రమానికి వెళ్లే వారికి అందించాలని సిపిఓను ఆదేశించారు. మొబైల్ ఫోన్ నెంబరుతో సహా నివేదికను రూపొందించాలని అధి కారుల ఆదేశించారు. ఆర్టీసీ బస్సులలో పోలీస్ కాని స్టేబుల్స్,, ఇన్చార్జులు తప్పని సరిగా నియమించాలన్నారు. అదేవిధంగా అల్పాహారం భోజనం ఏర్పాట్లను సమగ్రం గా చేపట్టాలని అధికారులు సూచించారు. ఈ తరలింపు ప్రక్రియను నిశిత%శీ%గా పరివే క్షించేందుకు ఒక రెవిన్యూ డివిజనల్ అధికారిని, ఒక తాసిల్దార్ ను నియమించడం జరిగిందన్నారు. కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పా టు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో డిఆర్డిఏ పిడి డాక్టర్ బి శివ శంకర్ ప్రసాద్, డ్వామా పీడీ వి మధుసూదన్, కలెక్ట రేట్ ఏవో కే కాశీ విశ్వేశ్వర రావు, పరిశ్రమల కేంద్రం ఏడి శివరాం ప్రసాద్, సిపిఓ వెంకటేశ్వర్లు డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎం దుర్గారావు దొర ఆర్టీసీ, విద్యాశాఖ అధికారులు, డిఎస్పి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మరణం



**రంగంపేట పెన్ పవర్ డీసెంబర్ 11** మండలంలోని ఈలకోలను గ్రామంలో ఆ గ్రామానికి చెందిన కురుకూరి అన్నవరం విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు రంగంపేట ఎస్సై తోట కృష్ణ సాయి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మృతుడు ఆ గ్రామంలో చికెన్ షాప్ నిర్వహిస్తుండగా ఆ షాపులో ఉన్న బాక్స్ కు విద్యుత్ ఉన్నట్లు తెలియకపోవడంతో దానిని పట్టుకోగా విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయాడని అతనితోపాటు భార్యకు విద్యుత్ షాక్ తగిలింది. దీంతో వారి బంధువులు సహకారంతో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్లగా అన్నవరం అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు చెప్పారని మృతుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఆహార భద్రత పాటిస్తూ నాణ్యమైన ఆహారం విక్రయించాలి: జెసి





**ఫుడ్ లైసెన్స్ తప్పనిసరి**

**పోడూరు (భీమవరం) పెన్ పవర్, డిసెంబర్ -11 :** ఆహార భద్రత పాటిస్తూ ఆహారం మాత్రమే విక్రయించాలని ఫుడ్ లైసెన్స్ తప్పనిసరిగా జిల్లా జాయింట్ కలెక్టర్( జెసి) టి రాహుల్ కుమార్ రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో కేవిజివిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన పాన్ ఇండియా పోస్టాక్ ట్రైనింగ్ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఫుడ్ వ్యాపారస్తులు అవగాహన, అనుభవం మాత్రమే కాక భారతీయ ఆహార భద్రత సంస్థ ఇంప్లిమెంటేషన్ కార్యక్రమమైన పోస్టాక్ కోర్సులలో శిక్షణ పొంది ఉండాలన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్క తినుబండారంలో కల్తీ రావడం జరుగుతుందని అన్నారు. మీరు సరియైన శుభ్రత, వ్యక్తిగత శుభ్రత, ఆహార భద్రత పాటిస్తూ తయారు చేసినటువంటి వాటిని ప్రజలకు అందించవలసిన బాధ్యత మీపై ఉందని అన్నారు. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని సరైన తినుబండారాలను విక్రయించేలా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి వ్యాపారస్తులను కోరారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగలి వెంకటేశ్వర్లు, పోస్టాక్ ట్రైనింగ్ పార్ట్నర్ కె వి జి ఎం కరపత్రాన్ని ఆవిష్కరించారు. భీమవరం పట్టణంలో హోటల్స్, బేకరీలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, చికెన్ సెంటర్లు, టీ స్టాల్స్, తదితర వ్యాపారస్తులకు పోస్ట్ క్ ట్రైనర్ పి. యశోదా దేవి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, సౌత్ ఇండియా కెవిజీవీఎం ఇంచార్జ్ టి.సింధు, సి.మోహన్ బాబు, పశ్చిమగోదావరి జిల్లా టీం హెడ్ వి.మాధవి, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్, భీమవరం పట్టణంలోని వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ ఏర్పాట్లు కు టెండర్లు.





. **సఖినేటిపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 11:**
స్థానిక మండలం , అంతర్వేది గ్రామములో వేంచేసియున్న లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానందు ది. 04-02-2025 నుండి ది.13-02-2025 వరకు జరుగు స్వామి వారి కళ్యాణ మహోత్సవముల సందర్భముగా వివిధ పనుల నిమిత్తం గతములో వాయిదా వేయబడిన లడ్డు ప్రసాదం తయారి చేయుటకు లేబర్ కాంట్రాక్టు , విద్యుత్ అలంకరణ , షామియానాలు మరియు వంట పాత్రలు సప్లై చేయుట , సర్వే బాదులు సప్లై చేయుట , ఫోటోలు మరియు వీడియో తీయుటకు సంబందించిన టెండర్లు , టెండర్ కం బహిరంగ వేలములు దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ రామలింగేశ్వరావు పర్యవేక్షణలో నిర్వహించి , టెండర్లు ఖరారు చేయట జరిగినది.

ఈ కార్యక్రమములో స్థానిక ఎంపీటీసీ బైరా నాగరాజు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా ముక్తేశ్వరం-కె.జగన్నాధపురం ప్రధాన రహదారి





**చినుకు పడితే రోడ్డు మొత్తం బురదమయం**

**అమలాపురం రూరల్, పెన్ పవర్,డిసెంబర్ 11**:అయినవిల్లి మండలంలో ముక్తేశ్వరం నుంచి కె.జగన్నాధపురం వరకు ప్రధాన రహదారి చినుకు పడితే చిత్తడే అన్నట్లు తయారైంది. వర్షం వచ్చిందంటే చాలు ఈ రోడ్డు మీద ప్రయాణించాలంటే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి మొత్తం బురదమయంగా తయారవుతుంది. దానికి తోడు పెద్ద గోతులు ఇబ్బందులు గురి చేస్తున్నాయి. బుధవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి కె.జగన్నాధపురం ప్రధాన రహదారి చిత్తడిగా తయారైంది. పాదచారులు అడుగు వేయాలంటే భయపడిపోతున్నారు. వాహనాలు జారిపడి గాయాలు బారిన పడుతున్నారని స్థానికులు తెలిపారు. ఎన్ని సార్లు అధికారులకు విన్నవించుకున్నా ఈ రహదారి ని పట్టించుకోవట్లేదు అని స్థానికులు చెబుతున్నారు. గత 4 సంవత్సరాలు ఈ రోడ్డు ఇలానే వుందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

# కందుకూరి వీరేశలింగం పంతులు సేవ పురస్కారం అందుకున్న నాగమణి



**గంగవరం/ గోకవరం, పెన్ పవర్ ,డిసెంబర్ 11:**శ్రీ నల్లమిల్లి రామకోటేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ ది యంగ్ మెన్స్ వైశ్య అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రాజమహేంద్రవరం గోదావరి గట్టున గల వై ఎం వి ఏ లో జరిగిన కార్యక్రమంలో ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ కార్యదర్శి ప్రగళపాటి నాగమణి కు కందుకూరి వీరేశలింగం పంతులు పురస్కారాన్ని బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు టిడిపి నాయకులు గన్ని కృష్ణ ట్రస్ట్ చైర్మన్ నల్లమిల్లి సుబ్బారావు వైఎంఏ అధ్యక్షులు మైలవరపు శ్యామలరావు తదితరులు అందజేశారు. ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన నాగమణికి పురస్కారం రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. సేవా పురస్కారం అందుకున్న నాగమణిని ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్ పర్సన్ ప్రగళపాటి కనకరాజు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ త్రినాధ రావు కళాశాల కోఆర్డినేటర్ శ్రీనివాస్ వైస్ ప్రిన్సిపాల్ సుజిని అధ్యాపక బృందం కామేష్ ,ప్రేమ్, డాక్టర్ గణేష్, భార్గవి ,దీప్తి, దీపిక, అలేఖ్య, స్వర్ణ ప్రీతి ,వలస రెడ్డి, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, కొత్తపల్లి ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు వీరాస్వామి, సంఘం సభ్యులు రామ్మూర్తి, సుబ్బారావు, రామకృష్ణ ,గోకవరం ఆర్యవైశ్య సంఘం నాయకులు బత్తుల నానాజీ, బుజ్జి తదితరులు అభినందనలు తెలిపారు.

# రంపచోడవరం ఐటిడిఏ నుండి సి ఆర్ టి లు రాష్ట్రం నలుమూలలకు బదిలీలు



**వై రామవరం, పెన్ పవర్, డిసెంబర్ 11 :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం ఐటీడీఏ పరిధి నుండి కమిషనర్ ఆదేశాల మేరకు ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉత్తర్వుల ప్రకారం సి ఆర్ టి లు వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్లారని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ లో ఉన్న గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు గత కొంతకాలంగా విధులు బహిష్కరించిన కారణంగా, విద్యార్థుల చదువు మధ్యలో నిలిచిపోకూడదనే కారణంతో విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు మేరకు, రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కట్టా సింహాచలం ఉత్తర్వుల ప్రకారం 230 మంది సీఆర్టీలు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు బదిలీపై వెళ్లారని తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం ఐటీడీఏ పరిధి నుండి అనంతపురం,నెల్లూరు, ప్రకాశం, గుంటూరు,కృష్ణ జిల్లాలో ఉన్న గురుకుల పాఠశాలలో జాయిన్ అయ్యేవిధంగా ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. విధిగా బుధవారం మధ్యాహ్నం 12 గంటలలోగా నిర్ణయించిన పాఠశాలల్లో జాయిన్ అవ్వాలనిఉత్తర్వులలో పేర్కొన్నారు. ఏ ఒక్కరూ ఉత్తర్వులను దిక్కరించిన శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారని తెలిపారు. అధికారుల ఆదేశాల మేరకు సంబంధిత సీఆర్టీలను విధుల నుండి రిలీవ్ చేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

# అక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలి

యుటిఎఫ్ నిరసన ర్యాలీ.



**చింతూరు పెన్ పవర్, డిశంబర్ 11:**అక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలని కోరుతూ యు టి ఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ మీదుగా ఐటిడిఏ వరకు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐటిడిఏ సబ్ కమిటీ కన్వీనర్ ఉర్మా వెంకటనారాయణ మాట్లాడుతూ,

గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులను సిఆర్టి లను అక్రమంగా సుదూర ప్రాంతాలకు డిప్యూటేషన్ పేరుతో బదిలీ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. చింతూరు, రంపచోడవరం డివిజన్లోని ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులను 230 మందిని నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాలకు ఉపాధ్యాయుల డిప్యూటేషన్ ను రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి జిల్లా కార్యదర్శులు ఎం కవిత, పండా కృష్ణయ్య, బి ముత్తయ్య, ఎం సోమరాజు, ఏ నాగేశ్వరరావు, పి కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మద్దిపాటి




**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 11.**ప్రజలంతా ఆరోగ్యంతో సుఖ సంతోషంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాన వాంఛ అని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో వైద్యం పొందిన ఇద్దరు వ్యక్తులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన చెక్కులను ఎమ్మెల్యే బుధవారం పంపిణీ చేశారు. చిట్యాల గ్రామానికి చెందిన గద్దె హరినాథ్ కి లక్ష ఇరవై వేల రూపాయలు, కరగ పాడు గ్రామానికి చెందిన బుర్రి లక్ష్మయ్యకు 31, 843 రూపాయల చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రొంగల సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు గద్దె హరిబాబు, నాయకులు కొర్లపాటి రాము, వడ్లమూడి రమేష్, జేష్ట శ్రీధర్, మద్దిపాటి రమేష్, జేష్ట శ్రీనివాసరావు, ఉండవల్లి దుర్గాప్రసాద్, పడమటి శ్రీను స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన వైసీపీ నేతలు



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 11.** నియోజకవర్గంలోని దేవరపల్లి గ్రామంలో బుధవారం జరిగిన ఒక వివాహ వేడుకకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు హాజరయ్యారు. వారంతానూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి రాకతో కళ్యాణ మండపం లో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వేణుగోపాల్, మాజీ మంత్రి, గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ తానేటి వనిత, రాష్ట్ర యువత అధ్యక్షులు జక్కంపూడి రాజా, మాజీ ఎమ్మెల్యే, కొవ్వూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తలారి వెంకట్రావు, అతిరాస కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు, గోపాలపురం సొసైటీ మాజీ చైర్మన్ వెలగా శ్రీరామమూర్తి తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబుకు ఘన సత్కారం



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 11:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ను గోకవరం మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ, జిల్లా వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి బత్తుల సత్తిబాబు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు అడప భరత్ బాబు, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి ఉంగరాల రాము, తిరుమలాయపాలెం సర్పంచ్ పురం శెట్టి శివాజీ, గోకవరం మండలం ప్రధాన కార్యదర్శి సాలాపు నలమహారాజు, నాగులపాటి నారాయణ కుమార్, కోట సూరిబాబు, పిల్ల అర్జున్ సారథి, మందిగా గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలి వెళుతు పట్టుబడిన గంజాయి

- 50 లక్షల విలువ చేస్తుందన్న సిఐ కన్నప్ప రాజు
- ఒరిస్సా రాష్ట్రమైన మోటు నుండి హర్యానాకు తరలి వెళుతుంది
- పట్టుబడిన ముగ్గురు నిందితులు





**కూనవరం,పెన్ పవర్,డిసెంబర్ 11.**అక్రమంగా గంజాయి రవాణా అవుతుందని కూనవరం ఎస్ఐ లతా శ్రీ కి సమాచారం అందడంతో ఎస్పీ అమిత్ బర్ధన్,చింతూరు ఏ ఎస్ పి పంకజ్ కుమార్ మీనా ఆదేశాల మేరకు మండలంలోని జగ్గవరం క్రాస్ రోడ్డు వద్ద బుధవారం నాడు వాహన తనిఖీ చేస్తున్న సమయంలో గంజాయి రవాణా చేస్తున్న లారీ డబ్ల్యూ బి 57 డి 7843 పట్టుబడిన లారీని సీజ్ చేశామని అన్నారు.ఎటపాక సీఐ ఎం కన్నప్ప రాజు ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ గంజాయి రవాణా చేస్తున్న లారీలో ముగ్గురు వ్యక్తులు లారీ డ్రైవర్ షేక్ సహలాం,షేక్ అక్తర్,వెస్ట్ బెంగాల్ కి చెందిన వారిని,సప్లయర్ సమల్ డే ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఎం వి 81 గ్రామానికి చెందిన వ్యక్తి పట్టుబడ్డరని తెలిపారు.గంజాయి సప్లయర్ సమల్ డే ఇతను కలిమెలి చుట్టుప్రక్కల ప్రాంతాలలో గంజాయిని తక్కువ రేటుకు కొని ఎక్కువ రేటుకి అమ్ముతాడని తెలిపారు.ఇతనిపై గతంలో కూడా గంజాయి కేసులు ఉన్నాయని,గత కేసులో ముద్దాయని పేర్కొన్నారు. గంజాయి రవాణా చేస్తున్న లారీలో గుర్తు పట్టకుండా అల్యూమినియం రాజన్ లోడ్ చేసుకొని వెళుతుందని తెలిపారు.1000 కేజీలు గంజాయి 25 బస్తాలలో ఉన్నదని,గంజాయి విలువ సుమారు 50 లక్షలు ఉంటుందని అన్నారు.ఈ గంజాయి ఒరిస్సా రాష్ట్రమైన మోటు నుండి హర్యానా రాష్ట్రానికి తరలి వెళుతుందని తెలిపారు.అక్రమ గంజాయి రవాణా వెనుక ఉన్న ముఠాను పట్టుకుని వారిని కూడా కఠినంగా శిక్షిస్తామని అన్నారు. పట్టుబడిన ముగ్గురు ముద్దాయిలను రిమాండ్ కు పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విఆర్ పురం ఎస్సై సంతోష్,ఏఎస్ఐ సత్యనారాయణ,హెడ్ కానిస్టేబుల్ మూర్తి,రామకృష్ణ, సురేష్,కానిస్టేబుల్ భాను పాల్గొన్నారు.

## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ పెళ్లి కానుక అందజేత



**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, డిసెంబర్ 11:** నియోజకవర్గంలో నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పేదింటి ఆడబిడ్డలకు పెళ్లి కానుక 20 వేల రూపాయలు పెళ్లి కుమార్తె తల్లిదండ్రులకు ఆసరాగా అందిస్తామని జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. పేద కుటుంబాలలో ఆడబిడ్డల వివాహ సమయంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆర్థికంగా ఆదుకుంటుందని నవీన్ తెలిపారు. ప్రతి పేద ఇంటి ఆడబిడ్డ తమ కుటుంబ సభ్యురాలిగా భావించి నేను ఇచ్చిన హామీ మేరకు స్వయంగా వివాహ వేదిక వద్ద అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో తూచా తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. గండేపల్లి మండలం గండేపల్లి గ్రామానికి చెందిన ఎం.అనూష వివాహ వేడుకకు హాజరైన టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ నూతన వధువు అనూషకు 20 వేల రూపాయలు చెక్కును అందించారు. పేద ఇంటి ఆడబిడ్డ పెళ్ళికి 9 రోజుల ముందు ఫౌండేషన్ కార్యాలయంలో వివరాలు నమోదు చేసుకుని తెలియజేస్తే సహాయాన్ని అందిస్తామని ఫౌండేషన్ కమిటీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, జడ్పిటిసి సభ్యులు పరిమి మంగతాయారు బాబు, వైస్ ఎంపీపీ కుంచే రాజా, క్లస్టర్ ఇంచార్జ్ బొల్లంరెడ్డి రామకృష్ణ, గ్రామ టిడిపి అధ్యక్షులు వెలమాటి కాశి, సుంకవిల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్



**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, డిసెంబర్ 11:** గండేపల్లి మండలం మురారి గ్రామంలో నిర్మాణం అవుతున్న సిమెంట్ రోడ్లు, డ్రైన్లు బుధవారం కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో నడిపించే కుటమి ప్రభుత్వం ఏర్పడిందన్నారు. జగ్గంపేట నియోజకవర్గం లో నిరంతర ప్రజాసేవకుడు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత జ్యోతుల నెహ్రూ విజయం సాధించిన క్షణం నుండి నియోజవర్గ అభివృద్ధి కోసం నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తున్నారని దానికి నిదర్శనమే ఈరోజు మురారిలోకోటి 50 లక్షలు రూపాయలతో జాతీయ రహదారి నుండి హైస్కూల్ వరకు సిమెంట్ రోడ్లు, డ్రైన్లు శరవేగంగా నిర్మాణం అవుతున్నాయని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, కోర్పు సాయి తేజ, పరిమిబాబు, కందుల చిట్టిబాబు, ఉప సర్పంచ్ జాస్తి వసంత్, మురారి గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారమే రెవెన్యూ సదస్సుల లక్ష్యం

**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, డిసెంబర్ 11:** భూ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు జరుగుతున్నాయని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. బుధవారం గండేపల్లి మండలం మురారి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో గండేపల్లి ఎమ్మార్వో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు సమస్యల పరిష్కార ముఖ్య ఉద్దేశమే ఈ రెవెన్యూ సదస్సు అన్నారు. భూ సమస్యలను పరిష్కరించడమే రెవిన్యూ సదస్సుల ధ్యేయమన్నారు. ఏళ్ల తరబడి చిన్న చిన్న కారణాలతో పేద వర్గాల ప్రజలు, రైతులు భూ వివాద సమస్యలతో చితికి పోతున్నారని, ఇలాంటి వాటికి రెవెన్యూ గ్రామ సదస్సులు పరిష్కార వేదికలుగా మారుతాయన్నారు. గ్రామ సభలో రైతుల నుంచి అర్జీలను స్వీకరించి ఆన్లైన్లో నమోదు చేశారు.

రెవెన్యూ సదస్సులో పోతుల మోహనరావు, కోర్పు సాయి తేజ, పరిమి బాబు, కందుల చిట్టిబాబు, కుంచె రాజా, జాస్తి వసంత్, బొల్లం రెడ్డి



రామకృష్ణ, బస్వ వీరబాబు, మండల రెవెన్యూ అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒరిగిపోయిన చెట్టుతో పొంచి ఉన్న ప్రమాదం

**-చెట్టును తొలగించాలని పంచాయతీ సెక్రెటరీని కోరిన ప్రజలు**





**కూనవరం,పెన్ పవర్,డిసెంబర్ 11.**మండలంలోని కరకగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి పొట్లవాయిగూడెం గ్రామ ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదని బిజెపి పార్టీ మండల ప్రెసిడెంట్ కరక పవన్ అన్నారు.పొట్లవాయిగూడెం గ్రామంలో భారీ చింత చెట్టు రోడ్డుకు ఒకవైపుకు ఒరిగిపోయి,విద్యుత్ తీగలు ఆనుకొని ఉండడంతో గ్రామ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.గత నెల రోజులుగా సంబంధిత గ్రామపంచాయతీ సెక్రటరీ కి చెట్టును తొలగించాలని గ్రామ ప్రజలు కోరిన తనకు సంబంధం లేనట్టుగా ఉన్నారని అన్నారు. ఎంపీడీవో,విద్యుత్ శాఖ వారికి సమాచారం ఇచ్చిన ఇంతవరకు ఏ అధికారి సమస్యను పరిష్కరించలేదని తెలిపారు.ప్రజల సమస్యలను పరిష్కరించవలసిన అధికారులే పట్టించుకోకపోతే ప్రజల సమస్యలను ఎవరు పరిష్కరిస్తారని కరక పవన్ అన్నారు.గ్రామంలోకి లారీ,ట్రాక్టర్,వాహనాలు వస్తే చెట్టు ఒరిగిపోయి ఉండడంతో విద్యుత్ తీగలు తగులుతున్నాయని తెలిపారు.ఎటువంటి ప్రమాదం జరగకముందే తక్షణం చెట్టును తొలగించి,విద్యుత్ తీగలను పైకి లేపాలని అన్నారు.

## అన్నదాతకు అండగా వైఎస్ఆర్సిపి కరపత్రాలు ఆవిష్కరణ




**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 11:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈనెల 13వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న అన్న దాతకు అండగా వైయస్ఆర్ సిపి కార్యక్రమ కరపత్రాలను బుధవారం జగ్గంపేట నియోజకవర్గం వైసీపీ యువ నాయకుడు తోట శ్రీరాంజీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వరకు ర్యాలీ చేపట్టి వినతి పత్రాలు అందజేస్తామన్నారు. అన్నదాతలకు ఎప్పుడు తమ వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా, జగ్గంపేట టౌన్ అధ్యక్షులు కాపవరపు ప్రసాద్, రామకుర్తి జగ్గాలు, గుర్రం మహాలక్ష్మి, వరుపుల సూరిబాబు, గాది కృష్ణ, నకిరేడ్డి విష్ణు, పైలా చైతన్య, భూమాడ గణపతి, నకిరెడ్డి ప్రసాద్, గాది అప్పలరాజు, సాగు వెంకటేశ్వరరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మర్రిపాక అంగన్వాడి కేంద్రంలో క్రిస్మస్ వేడుకలు



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 11:** జగ్గంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో కాకినాడ పీడీ కె.ప్రవీణ అధ్యక్షతన జగ్గంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి పూర్ణిమ ఆధ్వర్యంలో మర్రిపాక గ్రామంలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ పీడీ ప్రవీణ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా అంగన్వాడీ కేంద్రాలు నడుస్తున్నాయి. ప్రతి పండుగను పిల్లలకు తెలియజేస్తూ అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్నాము. సంక్రాంతి, దసరా, క్రిస్మస్ ఇలా ప్రతి పండుగ ప్రాముఖ్యత పిల్లలకు తెలియడం వల్ల వారిలో ఉత్సాహంతో పాటు ఆసక్తి, జిజ్ఞాస పెరుగుతుంది. ఏ పండుగ ఎలా నిర్వహిస్తారో తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ రాజపూడి సెక్టార్ సూపర్ వైజర్ అమ్మాజీ , తల్లులు, కిషోరులు, అంగన్వాడీ కార్యకర్త గోవిందమ్మ, జ్యోతీ, హెల్పర్స్, పిల్లలు పాల్గొన్నారు.

# యువకుడి ని స్తంభానికి కట్టి చితక్కొట్టిన ఆక్వా రైతులు.



**ఉప్పలగుప్తం, పెన్ పవర్, డిసెంబర్ 11:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం సన్నవిల్లి గ్రామంలో దారుణం జరిగింది.

స్థానిక మండలం సన్నవిల్లి గ్రామానికి చెందిన చిక్కం వీర దుర్గ ప్రసాద్ గత కొంతకాలంగా అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలపై న్యాయ పోరాటం చేస్తున్నాడు గ్రామంలో ఆక్వా చెరువుల తవ్వకాల వల్ల పర్యావరణ తో పాటు మంచినీరు కాలుష్యం అవుతుందని కోర్టుకి వెళ్లి న వీర దుర్గాప్రసాద్ .

కోర్టు, చెరువులు తవ్వకాలు నిలిపివేయాలంటూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో ఆక్వా రైతులు కోర్టు ఉత్తర్వులను బేకాతారు చేస్తూ చెరువులను తవ్వే ప్రయత్నం చేయగా సంబంధిత మత్స్య శాఖ అధికారులను ఆశ్రయించిన వీర దుర్గాప్రసాద్. చెరువులు ఎక్కడ తవ్వకాలు చేస్తున్నారో సంబంధించిన ఆధారాలు ఫోటోలు తీసి పంపించమని జిల్లా మత్స్య శాఖ అధికారులు చెప్పగా చెరువుల దగ్గరికి వెళ్లి ఫోటోలు తీస్తున్న వీర దుర్గాప్రసాద్ ను నలుగురు వ్యక్తులు స్తంభానికి కట్టి చితక్కొట్టారని వెల్లడించాడు గాయాలతో అమలాపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వీర దుర్గాప్రసాద్ ఇదంతా జిల్లా మత్స్యశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ దారుణం జరిగిందని ఆరోపిస్తున్నారు అలాగే తనపై దాడి చేయటమే కాకుండా అసభ్య పదజాలంతో తన కుటుంబాన్ని ,గ్రామ సర్పంచును, తిట్టిన నలుగురు వ్యక్తుల,పై ఉప్పలగుప్తం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని పోలీసు వారు కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించి న్యాయం చేయాలి తెలియజేశాడు.

## షష్ఠి వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాలు



**గోపాలపురం,పెన్ పవర్ డిసెంబర్ 11**

భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే షష్టి ఉత్సవాలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగింది.ఈ ఉత్సవాల్ని పురస్కరించుకుని ఆయా గ్రామాల్లో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయాలను విద్యుత్ దీపాలతో ఎంతో అందంగా అలంకరించారు.ఆలయానికి వచ్చే భక్తులకు వినోదం కోసం వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా గోపాలపురం లో ఉన్న శ్రీ వల్లి దేవ సమీత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద బుధవారం రాత్రి నాట్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. వివిధ వయసు కలిగిన చిన్నారులు ఆధ్యాత్మిక సంకీర్తనలకు లయ బద్దంగా నాట్యం చేశారు. ఆ నాట్యాన్ని చూడ్డానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసిన కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

- కాకినాడ జిల్లాలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు,రైల్వే హాల్ట్ ల కొరకు వినతి
- సానుకూలంగా స్పందించిన మంత్రి అశ్విని వైష్ణవ్



**కాకినాడ,పెన్ పవర్ డిసెంబర్ 11:** కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మంగళవారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కాకినాడ జిల్లాలో పెండింగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్టులు, పలు స్టేషన్లో రైల్వే హాల్ట్ లు కోరుతూ వినతిపత్రం సమర్పించారు.శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కాకినాడ జిల్లాలో పలు ప్రాంతాల్లో ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు ఆర్ యు బి, ఆర్ఓబి లు నిర్మించాలని కోరారు. అలాగే రైల్వే స్టేషన్లో ప్రయాణికులకు సౌకర్యాలను మెరుగుపరచాలని కోరారు.దీనితో పాటు కాకినాడ జిల్లాలో పలు రైల్వే స్టేషన్లో ప్రధాన ట్రైన్స్ కు హాల్టులు కావాలని స్థానిక ప్రజల నుండి అభ్యర్థనలు వస్తున్నాయని, వాటిని పరిగణలోకి తీసుకుని హాల్ట్ లు మంజూరు చేయాలని కోరారు. వీటిలో ముఖ్యంగా ప్రఖ్యాత పుణ్యక్షేత్రం అన్నవరంలో వందే భారత్ ఎక్స్ప్రెస్ కు, రత్నాచల్, జన్మభూమి ట్రైన్స్ కు పిఠాపురంలో, బొకారో, గుంటూరు-రాయగడ ట్రైన్స్ కు గొల్లప్రోలు హాల్ట్ లు కల్పించాలని కోరారు. అలాగే కాకినాడ జిల్లాలో రద్దీ ఎక్కువగా ఉండే సామర్లకోట జంక్షన్ రైల్వే స్టేషన్లో గౌహతి, నాగావళి, నాందేడ్ ఎక్స్ప్రెస్ ట్రైన్స్ కు హాల్ట్ కల్పించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి ఆంధ్రప్రదేశ్ లో రైల్వేల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని,పెండింగ్ ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, కొత్త హాల్ట్ ల మంజూరు కు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



- ట్రాఫిక్ సిఐ ఎన్ రమేష్

**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 11 :**విద్యార్థినులకు సైబర్ నేరాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం స్థానిక సాలిపేట గర్ల్స్ హైస్కూల్లో బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ 1,2 ఇన్స్పెక్టర్ లు యన్. రమేష్,డి.రామారావు,3 టౌన్ ఎస్సై యం. సాగర్ బాబు,లు హాజరై విద్యార్థినులకు ట్రాఫిక్ నియమ నిబంధనల పైన,హెల్మెట్ వాడకంపైన సైబర్ నేరాలగురించి అవగాహన కల్పించారు.సైబర్ నేరాలలో ముఖ్యం గా ఆన్లైన్ మోసాలు,ఫేక్ లోన్ మోసాలు,ఆన్ లైన్ లో జాబ్స్ వర్క్స్,డిజిటల్ అరెస్ట్ పై అవగాహన కల్పిస్తూ 1930, కాల్స్ యొక్క ఉపయోగాలు గురించి 112,100,కాల్స్,1972 యొక్క ఉపయోగాలు గురించి వివరించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా హెల్మెట్లను ఉపయోగించకుండా ఉంటే జరిగే అనర్థాల గురించి ప్రమాదాల గురించి విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## దళారులను ఆశ్రయించవద్దు: తహసిల్దార్ సయ్యద్





### కవిటంలో ధాన్యం కల్లాలను పరిశీలించిన తహసిల్దార్

**పోడూరు, పెన్ పవర్, డిసెంబర్ -11 :** పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని, దళారులను ఆశ్రయించి మోసపోవద్దని రైతులకు తాసిల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్సూచించారు. బుధవారం ఆయన పోడూరు మండలంలోని కవిటంలో ధాన్యం కల్లాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విక్రయించిన ధాన్యానికి రైతుల ఖాతాల్లో వెంటనే జమయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందాం అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ కందుల రాంబాబు, వీఆర్వో రైతులు పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండినవారికి ఓటు నమోదు చేయాలి

18 ఏళ్ల ప్రతి ఒక్కరికి ఓం నమోదు చేయాలని తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ సూచించారు. పోడూరు తహసిల్దార్ కార్యాలయంలో రెండో విడత శిక్షణ తరగతులను ఎన్నికల అధికారులకు, వీఆర్వోలకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించాలని తప్పొప్పులకు తావు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**రంగంపేట పెన్ పవర్ డిసెంబర్ 11** రంగంపేట మండలం చిన్న దొడ్డిగుంట గ్రామానికి చెందిన యాగా రాంబాబు పురుగుల మందు తాగి మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ కోన నాగేశ్వరరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి మృతుడు జీవితం మీద విరక్తి కలిగి కూల్ డ్రింక్ లో గడ్డి మందు కలుపుకుని త్రాగి ఇంటికి వచ్చి తన భార్యకు చెప్పగా బంధువుల సహాయంతో కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చేర్చారని అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో మృతి చెందినట్లు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ పేర్కొన్నారు.


# గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు



**రంగంపేట పెన్ పవర్ డిసెంబర్ 11**

గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లుగా రంగంపేట తాసిల్దార్ అనసూయ ఓ ప్రకటనలో తెలిపారు మండలంలో 18 గ్రామ సచివాలయం లో డిసెంబర్ 12-12-24 నుంచి వచ్చే నెల జనవరి 06-01 25 ముగిస్తాయని తెలిపారు రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు

## ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గ్రామోత్సవం..



**దేవీపట్నం,పెన్ పవర్,డిసెంబర్11:**దేవీపట్నం మండలం ఫజుల్లాబాద్ గ్రామంలో వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.ఐదు రోజులపాటు నిర్వహించిన ఈ మహోత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు వచ్చారు. ప్రతిరోజు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించినట్లు పండితులు తెలిపారు. స్థానికులతో పాటు చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్నారు. బుధవారం చివరి రోజు కావడంతో ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి అత్యంత వైభవంగా గ్రామోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామ వీధుల్లో స్వామివారి ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగిందని, గ్రామ వీధుల్లో ఊరేగుతున్న స్వామి వారిని చూడడానికి భక్తులు భారీగా తరలి వచ్చారని చెప్పారు. ఆలయానికి రాలేని స్థితిలో ఉన్న ప్రతి ఒక్కరి ఇంటి వద్ద స్వామి వారి ఊరేగింపు ఆగి దర్శన భాగ్యం కల్పించడం జరిగిందని కమిటీ సభ్యులు చెప్పారు. ఈ సంవత్సరం జరిగిన గ్రామోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించామని, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్వామి వారి గ్రామోత్సవం చూడడానికి భారీ ఎత్తున జనాలు తరలివచ్చారు. వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి మహోత్సవాలు అన్ని రోజులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఏఐసీసీ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్



**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 11 :**
ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్, మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించినట్లు ఏఐసీసీ ప్రెసిడెంట్ రిక్కీగూటం తెలిపారు. ఈ మెడికల్ క్యాంపును 12 రోజులు పాటు, వివిధ ప్రాంతాలలో నిర్వహిస్తున్నట్లు ఏఐసీసీ అధ్యక్షులు రిక్కీగూటం,డాక్టర్ సుధానంద పేర్కొన్నారు. బుధవారం నాడు కాకినాడలో మూలపేట గ్రామంలో గల దైవ ప్రేమ ప్రార్ధన మందిరం ఆవరణలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా రిక్కీ గూటం మాట్లాడుతూ గురువారం నాడు అమలాపురం జిల్లా ఎస్పీ ఆఫీస్ నర్సీపట్నం తో పాటు పలు ప్రాంతాలలో మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పటల్ ఆధ్వర్యంలో స్థానిక మహిళలకుడాక్టర్ సుధా నంద ,డాక్టర్ భావన ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించారు. అదేవిధంగా సిరి డెంటల్ క్లినిక్ దృష్టి కంటి హాస్పటల్ ఆధ్వర్యంలో దంత, కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రీనా ప్రిన్సీ , కంటి వైద్య నిపుణులు మాధురి, మహాత్మా గాంధీ డాక్టర్లు,
సిబ్బంది,పీ శ్రీను బాబు,నాయుడు,డేవిడ్ రాజు ,జొవెల్ రాజు వాలంటీర్లుగా వీరేంద్ర,బద్రి, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ చర్చకు మేము సిద్ధం

వైసీపీ నాయకులు ఎం జి కే కిషోర్ సుంకర విద్యాసాగర్



**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 11 :**టిడిపి నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు తుమ్మల రమేష్ లు తమ స్థాయిని మరిచి నగర మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి పై విమర్శలు చేస్తున్నారని వైకాపా నాయకులు 22వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎం జి కే కిషోర్ సుంకర విద్యా సాగర్ లు విమర్శించారు. కాకినాడ అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని తాము ఎక్కడికి రమ్మన్నా పూర్తి ఆధారాలతో వస్తామని ఆ సత్తా మీకు ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాలు విసిరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉందన్న అహంభావంతో గతాన్ని మరిచి చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నారని వారు దుయ్యబట్టారు గతంలో ఏ టిడిపి నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు లా ప్రవర్తించలేదని ఆ పదవికి వన్నెతెచ్చే విధంగా హుందాగా వ్యవహరించాలని హితవు పలికారు గత వారం రోజులుగా ద్వారంపూడి కుటుంబ సభ్యులను టార్గెట్గా చేసుకొని నిరాధార ఆరోపణలు చేస్తూ సమాజం ముందు ఆయనను దోషిగా చిత్రించాలని టిడిపి నాయకులు తపన పడుతున్నారని వారందరికీ వైసీపీ కార్యకర్తలు చేతిలో బంగపాటు తప్పదని హెచ్చరించారు. సుంకర విద్యాసాగర్ మాట్లాడుతూ తుమ్మల రమేష్ పర్లు పేటలో చేస్తున్న అక్రమ భూకబ్జాలకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని వాటిని ఒక్కొక్కటిగా బయటపెడతామని హెచ్చరించారు పేదలకు మేలు జరిగితే దానికి మేము వ్యతిరేకం కాదని పేదలకు అన్యాయం చేయాలని చూస్తే తప్పక ప్రతిఘటిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మాజీ కార్పొరేటర్ రోకళ్ళ సత్య అజ్జు భాయ్ చెక్కా చక్రవర్తి పంతాల బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాల ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల

జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ వెల్లడి



**కాకినాడ,పెన్ పవర్ డిసెంబర్ 11:**ఈ నెల 14న జరిగే సాగునీటి సంఘాలకు ఎన్నికలకు సంబంధించిన గజెట్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సాగునీటి సంఘాలకు ఎన్నికలకు గజెట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని జిల్లాలోగల 236 సాగునీటి సంఘాలు,1992 టెరిటోరియల్ నియోజకవర్గలు, 20 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు,

110 మైనర్ ఇరిగేషన్ కమిటీల ఎన్నికల నిర్వహణకు ఈనెల 11వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈనెల 14వ తేదీన సాగినీటి సంఘాలు ఎన్నికలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఎన్నికలు జరిగే ప్రాంతాలు ఆయా
తహసిల్దార్, మండల అభివృద్ధి అధికారి, నీటిపారుదల శాఖ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాల నోటీసు బోర్డుల్లో ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు. వ్యవసాయం, రైతాంగమే రాష్ట్రానికి ప్రాణం అనే ఉద్దేశ్యంతో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి, చివరి ఎకరం వరకూ సాగు నీరు అందజేయాలనే లక్ష్యంతో సాగునీటి సంఘాలను పునరుద్ధరించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకోవడం జరిగిందన్నారు.ప్రభుత్వ నిర్ణయం ప్రకారం సాగునీటి సంఘాలకు రెండు అంచెల్లో ఎన్నికలు జరుగుతాయని, ఈ నెల 14 న సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులను, డిసెంబర్ 17,2024 న డిస్ట్రిబ్యూషన్ కమిటీకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు.

# ఆన్లైన్ అప్పు-ప్రాణాలకు ముప్పు.

మంటూరు గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించిన పోలీస్ శాఖ.




**దేవీపట్నం,పెన్ పవర్,డిసెంబర్11:** దేవీపట్నం మండలం మంటూరు ఆర్.అండ్.ఆర్ కాలనీలో ప్రజలకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో సైబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయి, ఆన్లైన్ రుణాల పేరుతో ఏ విధంగా మోసాలు జరుగుతున్నాయి, ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎలా మభ్యపెడుతున్నారు అనే విషయాలతో పాటు గంజాయి రవాణా, రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రవికుమార్, ఎస్ఐ షరీఫ్ మాట్లాడుతూ, మీ బ్యాంక్ అకౌంట్ వివరాలు ఎవరికీ చెప్పవద్దని, అపరిచిత వ్యక్తులతో ఎక్కువగా కాల్స్ మాట్లాడవద్దని సూచించారు. ఆన్లైన్లో రుణాలు తీసుకోవడం ద్వారా చాలా నష్టం జరుగుతుందని, వాటికి దూరంగా ఉండాలన్నారు. గంజాయి అక్రమ రవాణా చేసే వారి విషయాలు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరూ పాల్పడకూడదని చెప్పారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని, మితిమీరిన వేగం వద్దని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ప్రజలకు సూచించారు. ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా, ప్రమాదం జరుగుతుందని తెలిసిన పోలీసుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

# రాజవొమ్మంగి ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి జమాల్ బాషా





**రాజవొమ్మంగి పెన్ పవర్ డిసెంబర్ 11:**రాజవొమ్మంగి మండలంలోని ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం పాడేరు జిల్లా వైద్య శాఖ అధికారి జమాల్ బాషా సామజిక తనిఖీలో భాగంగా జిల్లా లోని అన్ని ఆరోగ్య కేంద్రలను తనిఖీ నిర్వహిస్తున్నానని అలాగే రాజవొమ్మంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సమస్యలను డాక్టర్ సుస్మాని అడిగి తెలుసుకున్నానని మీడియతో జమాల్ బాషా మాట్లాడుతూ వైద్యులు ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజల పట్ల ఆశర్ధ చూపిస్తే సహించేది లేదని గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి రోగాలు బారిన పడకుండా ఉండేలాగా తగి సూచనలు సలహాలు ఇచ్చే విధంగా వైద్యులకు వివరించడం జరిగిందని గిరిజన ప్రాంతంలో కొందరు ఇంకా పసరు మందు చెక్క మందులుకి దూరంగా ఉండాలని గర్భిణీలు, బాలింతలు, తగిన ఆహార పోషణాలు అందించే విధంగా వైద్యాధికారులు వారికి సూచనలు సలహాలు ఇవ్వాలని అన్నారు మతశిశు మరణాలు ఏజెన్సీ ప్రాంతంలో అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు కొన్ని ప్రాంతంలో అంబులెన్సులు కొరత ఉందని ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నానని తెలిపారు.

# గంగవరంలో వాహనాలు తనిఖీ



**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 11:**గంగవరం వై జంక్షన్ లో బుధవారం రాత్రి అడ్డతీగల సిఐ బి నరసింహమూర్తి ఎస్సై భూషణం ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఏజెన్సీ ప్రాంతం నుండి మైదాన ప్రాంతాలకు వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాలు అతివేగం ప్రమాదకరమని రహదారి భద్రత నియమాలను పాటించాలని వాహనదారులకు సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారికి వాహనదారులు సహకరించవద్దని సూచించారు. జాతీయ రహదారిలోని అడ్డతీగల- రంపచోడవరం ప్రధాన రహదారి ,అడ్డతీగల -గోకవరం ప్రధాన రహదారిలో వెళ్లే వాహనదారుల వివరాలను సేకరించారు.

# అంతర్ జిల్లాల అక్రమ డిప్యూటేషన్ లపై యుటిఎఫ్ నిరసన




**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, డిసెంబర్ 11:** రంపచోడవరం ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న రెగ్యులర్ ఉపాధ్యాయులను మరియు సీఆర్టీలను వందల కిలోమీటర్ల సుదూర ప్రాంతాలైన అనంతపురం, నెల్లూరు, కృష్ణ, గుంటూరు జిల్లాలకు అక్రమ, నిర్బంద డెప్యూటేషన్ లు వేయడాన్ని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఫెడరేషన్ అల్లూరి సీతారామ జిల్లా శాఖ పక్షాన తీవ్రంగా ఖండించారు. బుధవారం రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు రంపచోడవరం ఐటిడిఏ కార్యాలయం ఎదురుగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా ఐటీడీఏ ఏపీవో జనరల్ , గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కు మెమోరాండం అందజేశారు. డిప్యూటేషన్ వేసే క్రమంలో 20 కిలోమీటర్ల పరిధిలోనే వెయ్యాలనే నిబంధన ఉన్నప్పటికీ.,కనీసం సొంత జిల్లా కాకుండా వందల కిలోమీటర్ల దూరంలో గిరిజన ఉపాధ్యాయులను డెప్యూటేషన్స్ వేయడం ఈ ప్రాంతంలోని గిరిజన విద్యార్థులను అన్యాయం చేయడంతో పాటు గిరిజన ఉపాధ్యాయులను మానసిక క్షోభ కు గురి చేయడం అవుతుందని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె కృష్ణ అన్నారు. ఇప్పటికిప్పుడు ఈ డిప్యూటేషన్స్ వేయడం వలన సుదూర ప్రాంతాలకు సదరు ఉపాధ్యాయులు వెళ్లి అక్కడి పరిస్థితులకు అనుగుణంగా సౌకర్యాలు ఉంటాయో లేదో తెలియని అయోమయ స్థితిలో ప్రయాణం చేయడం పని చేయడం వ్యయ ప్రయాసలతో కూడుకున్నదని సబ్ కమిటీ కన్వీనర్ కె ఆదిరెడ్డి అన్నారు. సదరు ఉపాధ్యాయులలో బాలింతలు గర్భిణీ స్త్రీలు అనారోగ్య కారణాలు కలిగిన వారు ఉన్నారు.వీరందరూ ఆ ప్రాంతానికి వెళ్లి పనిచేయడం అనేది కత్తి మీద సాములాంటిది

కావునా తక్షణమే ఈ అక్రమ డిప్యూటేషన్లు రద్దుచేసి యాదాతధ స్థానాల్లో ఈ ఉపాధ్యాయులందరిని ఉంచాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి కె కృష్ణ, రాష్ట్ర కౌన్సిలర్ విల్సన్ బాబు,జిల్లా కోశాధికారి విశ్వరాజ్, ఐ టి డి ఏ సబ్ కమిటీ కన్వీనర్ కె ఆదిరెడ్డి, జిల్లా కార్యదర్శి కె సూరిబాబు, రంపచోడవరం అధ్యక్షులు సనాతన బాబు, గంగవరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాంబాబు దొర, వెంకటేశ్వర రావు, మారేడుమిల్లి ప్రధాన కార్యదర్శి కృష్ణ రెడ్డి, రాజవొమ్మంగి ప్రధాన కార్యదర్శి కానేం శ్రీను మరియూ 60 మంది UTF కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి చంద్రబాబు పెద్ద పేట : రాష్ట్ర మంత్రి నిమ్మల

పాలకొల్లులో సీఎంఆర్ఎఫ్ 8.20 లక్షల చెక్కులు పంపిణీ



**పోడూరు (పాలకొల్లు) పెన్ పవర్, డిసెంబర్ -11 :** రాష్ట్రంలో పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.నాడు జగన్ ప్రభుత్వ ఐదేళ్లలో కక్షలు, వేధింపులు, కేసులతో పేద వర్గాలకు వైద్యం ను దూరం చేస్తే నేడు చంద్రబాబు మానవత్వంతో వైద్య సాయం అందిస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లులో ఆయన కార్యాలయంలో పాలకొల్లు నియోజకవర్గం చెందిన 16 మంది పేద మధ్యతరగతి వర్గాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.8.20 లక్షల చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి వారం పాలకొల్లు నియోజకవర్గం లో ముఖ్యమంత్రి సహాయనిధిగా లక్షలాది రూపాయలు తీసుకువచ్చానని గత జగన్ ప్రభుత్వంలో ఒక్క రూపాయి కూడా అందజేసిన పాపాన పోలేదన్నారు. పేద మధ్యతరగతి వర్గాలు వైద్యానికి ఖర్చుపెట్టిన సొమ్మును తిరిగి ఇప్పించాలనే ఉద్దేశంతోనే తానే మెడికల్ ఫైల్ ను స్వయంగా పట్టుకెళ్ళి మంజు చేయిస్తున్నానన్నారు. గత వైసీపీ ప్రభుత్వం లో నాయకులు పేదల నుంచి తీసుకున్న మెడికల్ ఫైళ్లను ఎక్కడ పడేసారో వారికే తెలియదు అన్నారు.

**చంద్రబాబు పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారు..**

చంద్రబాబు పాలనలో రైతులు నెల రోజులు ముందుగానే సంక్రాంతి వచ్చిందనే సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని మంత్రి రామానాయుడు తెలిపారు.

రైతులు ధాన్యంను నచ్చిన మిల్లర్లకు అమ్ముకునే వెసులుబాటు తో పాటు 24 గంటల్లో బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమ అవుతుందన్నారు. జగన్ రైతులకు చెల్లించాల్సిన రూ.1,674 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలను ఎగ్గొడితే చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందన్నారు. రైతులు, వ్యవసాయం ను గాలికి వదిలేసి ధాన్యం సేకరించే సివిల్ సప్లై కార్పొరేషన్ ను సైతం తాకట్టు పెట్టిన రైతుల ద్రోహి జగన్ అని అన్నారు.రైతులను దగా మోసం అబద్ధాలాడిన జగన్, వైసిపి నాయకులకు రైతులు, వ్యవసాయం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.

గత వైసిపి ఐదేళ్ల పాలనలో రైతులు ధాన్యం అమ్ముకునేందుకు అనేక అవస్థలకు గురయ్యారన్నారు.

అకాల వర్షాలకు తడిసిన ధాన్యం ను కొనుగోలు చేసి రైతులను చంద్రబాబు అన్ని విధాల ఆదుకుంటున్నారు.

తొలిసారి కౌలు రైతులకు ఈ క్రాప్ నమోదు సౌకర్యం కల్పించిందన్నారు.

గత అయిదేళ్లలో రైతులు,అధికారులతో మాట్లాడి తమ సమస్యలు చెప్పుకునే పరిస్థితి లేదన్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక అధికారులనే రైతుల దగ్గరకు పంపుతోందని మంత్రి రామానాయుడు చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, టీడీపీ నాయకులు జీవి, గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, కోడి విజయభాస్కర్, పెచ్చెట్టి పెద్దిరాజు, బోనం నాని, ఉన్నమట్ల కబర్ధి, జక్కంపూడి కుమార్, కొల్లి కొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య "గురుకుల" పాఠశాలలో ఘనంగా గార్డెన్ పార్టీ






**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 11:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో ఘనంగా గార్డెన్ పార్టీ (పిక్నిక్ )కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అతిథులతో విద్యార్థులు కలిసి ఘనంగా నిర్వహించారు.గూడెం కొత్తవీధి తాహసిల్దార్ టి.రామకృష్ణ,సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్,రీ సర్వే ఉప తాహసిల్దార్ దుమంతి సత్యనారాయణ, పాఠశాల ప్రిన్సిపాల్ రమణారావు పిక్నిక్ గార్డెన్ పార్టీ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పలు సూచనలు చేశారు.విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో మరింత ముందుకు వెళ్లాలంటే తప్పనిసరిగా క్రమశిక్షణ పాటించి చదువు పట్ల అంకితభావంతో ఉండాలని నిరంతరం చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని నేటి చదువు రేపటి భవిష్యత్తుకు బాటగా మారుతుంది అని విద్యార్థిని విద్యార్థులకు హితవు చేశారు. ఈ సందర్భంగా ఏకలవ్య గురుకుల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమాలు అతిథులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో సిఐ వరప్రసాద్ తాహసిల్దార్ రామకృష్ణ తోపాటు వివిధ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపిఎస్ ఆదేశాలతో..

**అనకాపల్లి జిల్లా పోలీసు సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు**

**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 11 :** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపిఎస్ ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా పోలీస్ సిబ్బందికి అనకాపల్లి డిఎస్పి ఎం శ్రావణి మరియు అనకాపల్లి జిల్లా స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ బి. అప్పారావు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి, (డిసిహెచ్ఎస్) డిస్ట్రిక్ట్ కమ్యూనిటీ హెల్త్ సూపర్డెంట్ ఎస్ శ్రీనివాసరావు సహకారంతో పోలీసు సిబ్బందకి బుదవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా వివిధ రకాల పని ఒత్తిడులవలన సతమతమౌతున్న తరుణంలో వారి ఆరోగ్య సమస్యలు తొలగిపోయి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మరియు పోలీసు కుటుంబాల సంక్షేమం కొరకు ఈ ఉచిత మెడికల్ చెకప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీపీ, షుగర్,ఈసీజీ మరి కొన్ని పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి టౌన్ సిఐ టి. వి.విజయ్ కుమార్, ట్రాఫిక్ సిఐ ఎం.వెంకటనారాయణ, జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిఐ టి.లక్ష్మీ మరియు అనకాపల్లి టౌన్ ఎస్ఐ వి. సత్యనారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్ తో తల్లి బిడ్డలు మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచులు







● ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయల చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించాలి

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 11**: అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం కిముడుపల్లి పంచాయితీ గడుగు పల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో తల్లి ఇద్దరు బిడ్డలు మృతి చెందిన సంగతి పాఠకులకు తెలిసిందే. అయితే ఈ కుటుంబాన్ని జీకేవీధి మండలం పెదవలస పంచాయతీ జనసేన పార్టీ సర్పంచ్ పి.కృష్ణవంశీ బుధవారం గడుగుపల్లి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతోపాటు బీసీవై పార్టీ అల్లూరి జిల్లా ఇంచార్జ్ కిల్లో రాజన్, స్థానిక సర్పంచ్ కొర్ర శోభారాణి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ షాక్ తో ఒకే కుటుంబానికి చెందిన తల్లి ఇద్దరు బిడ్డలు మృతి చెందటం తీవ్ర దిగ్భ్రాంతిని కలగ చేసిందని, ఇది చాలా బాధాకరమైన సంఘటన అని అన్నారు. విద్యుత్ షాక్ గురి అయ్యాయి మృతి చెందిన కుటుంబానికి 25 లక్షల రూపాయల చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన హౌసింగ్ మంజూరు చేసి వారికి వెంటనే ఇల్లు కట్టి ఇవ్వాలని ఇందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. కిల్లో రాజన్ మాట్లాడుతూ విషయం తెలిసిన వెంటనే తీవ్ర దిగ్భ్రాంతి కలిగిందని అన్నారు. ప్రభుత్వం స్పందించి జిల్లా కలెక్టర్ ఐదు లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించటం ఏమిటని, గిరిజనుల ప్రాణాలకు ఐదు లక్షల రూపాయల వెలకట్టటం బాధాకరమని న్యాయబద్ధంగా 25 లక్షలు ఇవ్వాలని అన్నారు. మైదాన ప్రాంతంలో ప్రమాదవసత్తు చనిపోతే భారీ మొత్తంలో ఎక్స్గ్రేషియా చెల్లిస్తున్నారు.కానీ ఈ ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో ఆదివాసీ బిడ్డలు చనిపోతే ప్రాణం విలువ 5 లక్షలతో వెలకట్టటం చాలా విడ్డూరమని, ఆదివాసుల ప్రాణం అంటే చులకన భావమేనని దుయ్యబట్టారు. తక్షణమే ప్రభుత్వం కోటి రూపాయలు ప్రకటించి తల్లిని అక్కను అన్నను కోల్పోయిన మిగతా బిడ్డలైన కొర్ర నాగేశ్వరరావు, కొర్ర కోమలినీ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ కృష్ణవంశీ, బి సి వై పార్టీ ఇన్చార్జ్ రాజన్ తదితరులు కుటుంబానికి నిత్యవసర సరుకులు, కొంత నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు సీదేరి లక్ష్మీ నాయుడు, పాంగి చిన్నారావు, కృప, ఇస్సాకు, బాబి,కొర్ర మహేష్,కొర్ర చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు,ఈ.ఎం.ఆర్.మరియు ఏ.పి.ఆర్,పాఠశాలలో సందర్శించిన పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు





**పాడేరు,పెన్ పవర్ డిసెంబర్ 11**,వారం రోజులు ముందు 7.వ తరగతి విద్యార్థినిపై జరిగిన సంఘటన గురించి సిబ్బంది పై ఆగ్రహించారు,విద్యార్థులకు పాఠశాల సిబ్బంది. విద్యార్థినులతో లేని పోని ప్రలోభాలు పెడితే ఊరుకునేది లేదని శాసన సభ్యులు అన్నారు,పాఠశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది తో మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో పిల్లలు పర్యవేక్షణ లో ఉండి వాళ్లకు బద్రతగా ఉండాలని అన్నారు.

తరగతి గదిలో సందర్శించి హాస్టల్ రూమ్ లో ఉండవలసిన పిల్లలు లగేజ్ క్లాస్ రూమ్ లోనే ఉండి పిల్లలు అక్కడ పడుతున్న ఇబ్బందులను చూసి ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు, అక్కడ నుండే తక్షణమే విషయాన్ని అధికారులు దృష్టికి సమాచారం అందించారు

విద్యార్థినులతో మాట్లాడుతూ అందరు బాగా చదువు కోవాలి మీ తల్లి తండ్రులు మీ మీద ఎంతో నమ్మకంతో బడికి పంపిస్తున్నారు, తల్లితండ్రులు ఆశయాలు నిరాశ చెందేలా మీరు ప్రవర్తించ కూడదని శాసన సభ్యులు విద్యార్థినులకు సూచనలు ఇచ్చారు.

## అన్నదాతకు అండగా వైఎస్సార్సీపి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

జడ్పిటిసి కిముడు శివరత్నం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్11:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 13వ తేదీన పాడేరు కేంద్రంలో పాడేరు శాసనసభ్యులు మరియు జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన అన్నదాతకు అండగా కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు ర్యాలీగా వెళ్లి రైతు సమస్యలపై వినతి పత్రం సమర్పించనున్నారని గూడెం కొత్త వీధి మండల జడ్పిటిసి కిముడు శివరత్నం తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి మండలంలో గల వైసిపి పార్టీ మండల అధ్యక్షులు, ఎంపిటిసిలు,సర్పంచులు, వివిధ పదవుల్లో ఉన్న వైసీపీ నాయకులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జడ్పిటిసి శివరత్నం ఒక ప్రకటనలో తెలిపారు.

## సల్ల రామకృష్ణ సేవలకు బీజేపీ సర్టిఫికెట్ జారీ చేసి నమో అప్ జాతీయ బృందం అభినందనలు




**పాడేరు,పెన్ పవర్ డిసెంబర్11** పాడేరు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ కు నమో అప్ జాతీయ బృందం అభినందనలు తెలిపి, సర్టిఫికెట్ జారీ చేసింది,బీజేపీ పార్టీ కార్యక్రమాల్లో పూర్తి సమయపాలన పాటిస్తూ చురుకుగా పాల్గొవడమే కాకుండా తన శక్తీ మేరకు ఉన్నదాంట్లో అవసరం వున్నా పేద ప్రజలకు ఆర్థిక నిత్యావసర వస్తువులు అందజేస్తూ తన ఉదారతను చాటుకుంటున్నారు,పార్టీ కార్యక్రమాలు,సేవా కార్యక్రమాలు నమో అప్ లో నమోదు చెయ్యటం లో 41.వేల సంఖ్యలో సల్ల రామకృష్ణ వున్నారు, 2024 లో ఉత్తమ సేవా కార్యకర్త గా అల్లూరి జిల్లా నుంచి సల్ల రామకృష్ణ నిలిచారు, ఈ సందర్భంగా బీజేపీ నేతలు. కురుస ఉమామహేశ్వర రావు, జి మాడుగుల మండలం సీనియర్ నాయకులు సాగని సీమాచలం, రిమాలి కళ్యాణం, గెమ్మెలి రాజు, పొట్టి బాబు, జిల్లా బీజేపీ నాయకులు , పాంగి రాజారావు,పాంగి మత్స్య కొండ బాబు, మినుముల గోపాల పాత్రుడు,పెనుమాక రవికుమార్, పాంగి రవిచంద్ర, పాపటి రాజు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



## రాష్ట్ర పండుగ గా శంబర పోలమాంబ జాతర ...



● మన్యం జిల్లా సబ్ కలెక్టర్ శ్రీవాత్సవ .



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్ (డిసెంబరు 11):** శంబర పోలమాంబ ఉత్సవాలను రాష్ట్ర స్థాయి పండుగలా నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ అన్నారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో శంబర జాతర ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మక్కువ మండలంలోని ఉత్తరాంధ్రలో ప్రఖ్యాతి గాంచిన శంబర పోలమాంబ జాతర మహోత్సవాలను రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని సబ్.కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ తెలి పారు. జాతర ప్రశాంతంగా సజావుగా జరగాలని అధికారులకు సూచించారు. జాతరకు వచ్చే ప్రతి భక్తులకు పోలమాంబ దర్శనం చేసుకోవడానికి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలనీ అన్నారు. అధికారులు, కమిటీ సభ్యులు సమన్వయంతో కృషి చేయాలని కోరారు. ఇతర రాష్ట్రాల నుండి లక్షలాదిగా భక్తులు తరలివస్తారని అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. గత అనుభవాల దృష్ట్యా లోపాలను సవరించుకుంటూ జాతరను విజయవంతంగా చేయాలని విజ్ఞప్తి చేశారు. పక్కాగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి,ఎటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను కోరారు. తాగు నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులూ ఉండరాదని సబ్ కలెక్టర్ అన్నారు. త్రాగు నీటి కుళాయిలు, బోర్లు పూర్తి స్థాయిలో పనిచేయాలని ఆయన ఆదేశించారు. త్రాగు నీటి సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా మరుగుదొడ్లు సిద్ధం చేయాలని ఆయన అన్నారు. పారిశుధ్యం పక్కాగా ఉండాలని, పార్వతీపురం, సాలూరు మున్సిపాలిటీల నుండి కార్మికులు, వాహనాలను జాతర జరిగే ప్రదేశానికి పంపించాలని అన్నారు. జాతర అనంతరం గ్రామంలో పూర్తి స్థాయిలో పారుశుధ్యం నెలకొనాలని ఆయన స్పష్టం చేశారు. పారుశుధ్యం సక్రమంగా లేకపోవడం వలన తదుపరి రోజుల్లో వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని అన్నారు. అమ్మవారి మారు జాతర ముగిసే వరకు వారంలో ఒక రోజు పారుశుధ్యంపై దృష్టి సారించాలని స్పష్టంచేశారు.జాతరకు వచ్చే భక్తులకు పార్కింగ్ సౌకర్యం కల్పించాలని సూచించారు. వాహనాల ప్రవేశం, బయటకు వెళ్లే మార్గాలు పక్కాగా ఉండాలని సబ్ కలెక్టర్ అన్నారు. జాతర ఉత్సవాలలో స్వచ్ఛంద కార్యకర్తల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. అత్యవసర సమయంలో అంబులెన్సులు వెళుటకు రహదారి అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అత్యవసర పరిస్థితులలో అవసరమగు మందులు శిబిరాల్లో అందుబాటులో ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఫీడర్ అంబులెన్సు లు ఏర్పాటు చేయాలని సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరాలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. సిరిమాను తిరిగే రోజున విద్యుత్ నిరంతర సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమగు విద్యుత్ సరఫరాకు అదనపు ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేయాలని, ప్రతి రహదారి వంపు (కర్వ్) వద్ద విద్యుత్ కాంతులు ఉండాలని సబ్ కలెక్టర్ అన్నారు. పాక్షికంగా దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త స్తంబాలు ఏర్పాటు చేయాలనీ సూచించారు. అగ్నిమాపక యంత్రాలను అందుబాటులో ఉంచాలని ఆయన పేర్కొన్నారు. జాతరకు సంబందించిన సమాచారం మైక్ ల ద్వారా ప్రకటించుటకు పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని అన్నారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సమాచారం అందించాలని సూచించారు. మైక్ ద్వారా ఇచ్చే సమాచారం జాతర జరిగే మొత్తం ప్రాంతంలో వినిపించేలా స్పీకర్లు ఏర్పాటు చేయాలన్నారు. రవాణాకు ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని రహదారులు భవనాలు శాఖ అధికారులు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు రవాణా సౌకర్యం ఇబ్బందులు ఉండకుండా తగిన బస్సులు ఏర్పాటు చేయాలని ప్రజా రవాణా శాఖ అధికారులకు సూచించారు. దేవదాయ శాఖ అవసరమగు సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, కొబ్బరి కాయ కొట్టే స్థలం, చెప్పులు విడిచే స్థలం భక్తులకు విధిగా తెలియాలని, ప్రసాదం తయారీలో పరిశుభ్రత విధిగా పాటించాలని ఎటువంటి కల్తీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. సిసి టివిలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

ఈ నెల 23న పెద్దమ్మ వారి చాటింపుతో ప్రారంభమై 2025 ఏప్రిల్ 1వ తేదీన జరిగే చండి హెూమం, మహాన్నదానంతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ప్రధానంగా జనవరి 27వ తేదీన తోలెళ్ళ ఉత్సవం, 28న అమ్మవారి సిరిమాను ఉత్సవం, 29న అనుపోత్సవం జరుగుతాయని జిల్లా దేవదాయ అధికారులు చెప్పారు. జనవరి 28వ తేదీ మంగళ వారం నుండి ఏప్రిల్ 1 తేదీ మంగళ వారం వరకు మారు జాతర పది వారాలు జరుగుతాయని ఆయన వివరించారు. సాలూరు రూరల్ సి. ఐ .పి. రామ కృష్ణ మాట్లాడుతూ ముగ్గురు డీఎస్పీలు, 14 మంది సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, 42 మంది ఎస్ ఐ లతో సహా మొత్తం 700 మందిని బందోబస్తు ఏర్పాటు చేయడం జరగుతుందన్నారు.ఈ సమావేశంలో సాలూరు రూరల్. సి. ఐ పి. రామకృష్ణ,జిల్లా విపత్తు స్పందన అధికారి కె శ్రీనివాస బాబు, జిల్లా ఆర్ %డ% బి ఈ. ఈ కె. సుబ్బా రావు. సాలూరు ఎక్సైజ్ సి. ఐ. జి. దాస్,గ్రామీణ నీటి సరఫరా విభాగం డి ఇ. ఇ. పి. ఏం. కె రెడ్డి, జిల్లా రవాణా అధికారి ఏం. శశి కుమార్, సాలూరు డిపో మేనేజర్ ఏ. భాస్కర్ రెడ్డి, శంబర మెడికల్ ఆఫీసర్ పి. రమ్య సాయి, మక్కువ మండల రెవిన్యూ అధికారి షేక్ ఇబ్రాహీం, మక్కువ మండల ఇఓపిఆర్డీ పి. దేవకుమార్, శంబర పొలమాంబ దేవాలయాల ఈ. ఓ. వి. వి. నారాయణ, శంబర పొలమాంబ అమ్మ వారి దేవస్థానం మాజీ చైర్మన్ పూడి దాలినాయుడు, శంబర ఎం. పి. టి. సి తీళ్ళ పోలి నాయుడు , ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## పాడేరులో నిర్వహించే అన్నదాతకు అండగా వైఎస్సార్సీపి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

ఎంపీపీ బోయిన కుమారి



**గూడెం కొత్తవీధి పెన్ పవర్ డిసెంబర్11:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 13వ తేదీన పాడేరు కేంద్రంలో పాడేరు శాసనసభ్యులు మరియు జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన అన్నదాతకు అండగా కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు ర్యాలీగా వెళ్లి రైతు సమస్యలపై వినతి పత్రం సమర్పించనున్నారని గూడెం కొత్తవీధి మండల ఎంపీపీ బోయిన తెలిపారు.కావున ఈ కార్యక్రమానికి మండలంలో గల వైసిపి పార్టీ మండల అధ్యక్షులు, ఎంపిటిసిలు,సర్పంచులు, వివిధ పదవుల్లో ఉన్న వైసీపీ నాయకులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపీపీ కుమారి ఒక ప్రకటనలో కోరారు.

## రెవెన్యూ సదస్సులతో భూ సమస్యల పరిష్కారం.




**పరవాడ (పెన్ పవర్) డిసెంబర్ 11:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులు రైతుల భూ సమస్యల పరిష్కారానికి ఎంతో తోడ్పడుతుందని సర్పంచ్ వెన్నెల అప్పారావు పేర్కొన్నారు. బుధవారం వెన్నెల పాలెం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రెవెన్యూ సదస్సుల వలన గ్రామాల్లోని రైతు వారి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు లభించే అవకాశం ఉందని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సులను రైతుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రైతుల నుండి భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదుల పత్రాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంబేద్కర్, వీఆర్వో, సర్వేయర్, ఇతర రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.


# యనమల టీడీపీకి గుడ్ బై చెప్పనున్నారా



**కాకినాడ, డిసెంబర్ 11, పెన్ పవర్:** సీనియర్ నేత యనమల రామకృష్ణుడు తెలుగుదేశం పార్టీలో కంఫర్ట్ గా లేరని అర్థమవుతుంది. ఆయన అవసరమైతే పార్టీని వీడేందుకు కూడా సిద్ధమయినట్లే కనిపిస్తుంది. అందుకే యనమల నేరుగా పార్టీని, ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెడుతూ లేఖ రాశారని తెలుగుదేశం పార్టీ వర్గాలే అభిప్రాయపడుతున్నాయి. యనమల చేసిన పనికి ఆయన సొంత జిల్లాకు చెందిన, టీడీపీ నేత రెడ్డి సుబ్రహ్మణ్యం అభ్యంతరం తెలిపారంటే.. అది ఆయనకంటూ చేయలేదన్నది సుస్పష్టం. పార్టీ అధినేత నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన తర్వాతనే రెడ్డి సుబ్రహ్మణ్యం యనమలపై విమర్శలకు దిగారని అనుకోవచ్చు. చంద్రబాబు కూడా యనమల చేసిన పనిని సులువుగా తీసుకోవడం లేదు. దీనిపై సీరియస్ గానే ఆలోచించి త్వరలోనే ఒక నిర్ణయానికి వచ్చే అవకాశముందని తెలిసింది. అలాగే యనమల కూడా అవసరమైతే పార్టీకి రాజీనామా చేసేందుకైనా సిద్ధమని సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. యనమల రామకృష్ణుడు సీనియర్ నేత. చంద్రబాబు తో పాటు పార్టీ లోగుట్టు అంతా తెలిసిన నాయకుడిగా యనమలకు పేరుంది. పైగా బీసీ సామాజికవర్గం కావడంతో పాటు ఎన్టీఆర నుఖ్యమంత్రి పదవి నుంచి దించినప్పుడు కూడా చంద్రబాబుకు యనమల తన పూర్తి సహకారాన్ని అందించారు. అప్పటి నుంచి అంటే 1995 నుంచి మొన్నటి వరకూ యనమల రామకృష్ణుడు ప్రభ పార్టీలో వెలిగిపోయింది. అధికారంలో ఉంటే మంత్రి, లేకుంటే ఏదో ఒక పదవి ఆయనను వరిస్తూనే ఉంటుంది. అలాంటి యనమలను ఈసారి మాత్రం దూరం పెట్టారు. తొలిసారి యనమల లేని చంద్రబాబు కేబినెట్ ను చూడాల్సి వస్తుంది. బహుశ ఆయన ఊహించి ఉండరు. అప్పటి నుంచి కొంత అసహనంగా, అసంతృప్తితో ఉన్న యనమల తనకు కనీసం రాజ్యసభ స్థానమైనా ఇస్తారని భావించారు. అది కూడా సాధ్యం కాకపోవడంతో ఇక తన కలానికి పదును పెట్టినట్లు కనపడుతుంది. సీనియర్ నేత యనమల రామకృష్ణుడు రాసిన లేఖ తెలుగుదేశం పార్టీ వర్గాల్లోనే కాకుండా ప్రభుత్వ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. యనమల బీసీ కార్డు కూడా ఉపయోగించడం వ్యూహంలో భాగమేనని అంటారు. చంద్రబాబుకు చెందిన సామాజికవర్గానికి చెందిన వారికి కాకినాడ సెజ్ ను కట్టబెట్టారని ఆయన పరోక్షంగా లేఖలో ప్రస్తావించినట్లయింది. కాకినాడ సెజ్ పేరుతొ బీసీల సాగులో వున్న వేలాది ఎకరాల భూములను ప్రభుత్వ లాక్కొని ఒక సామాజికవర్గానికి చెందిన పారిశ్రామిక వేత్తలకు దారాదత్తం చేసిందని యనమల ఆరోపించారు. కేవీ రావు అంటే చంద్రబాబుకు చెందిన కమ్మ సామాజికవర్గమే. అంటే బాబూ సామాజికవర్గాన్నే యనమల నేరుగా ప్రశ్నించి ఫైర్ ఓపెన్ చేశారనే అనుకోవాలి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాకినాడ సెజ్ కోసం భూసేకరణ జరిగింది. కాకినాడ పోర్టును కేవీ రావుకు చంద్రబాబు కట్టబెట్టారంటూ విజయసాయిరెడ్డి వ్యాఖ్యనించిన తర్వాత యనమల లేఖ రాయడంతో ఏదో జరుగుతుందని అనిపిస్తుంది. యనమల రామకృష్ణుడి లేఖను అంత సులువుగా తీయలేం. పార్టీ నేతలే కాదు చంద్రబాబు కూడా అంత సులువుగా తీసుకోరు. కానీ చంద్రబాబు ఏ ఆపరేషన్ చేసినా చేతికిమట్టి అంటకుండా చేస్తారన్న పేరుంది. అందుకే యనమల విషయంలో త్వరలోనే కఠిన నిర్ణయం ఉండే అవకాశాలున్నాయని అంటున్నారు. నిజానికి ఖయనమలకు తెలుగుదేశం పార్టీలో మంచి ప్రయారిటీయే ఇచ్చారు. శాసనమండలిలో పార్టీ నేత అవకాశం ఇచ్చారు. అదే సమయంలో మొన్నటి ఎన్నికల్లో తుని అసెంబ్లీ నియోజకవర్గ టిక్కెట్ ను యనమల కుమార్తె దివ్యకు, ఏలూరు ఎంపీ టిక్కెట్ ను యనమల అల్లుడు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ కు ఇచ్చారు. యనమల వియ్యంకుడు పుట్టా సుధాకర్ యాదవ్ కు మైదుకూరు ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చారు. ముగ్గురు మొన్నటి ఎన్నికల్లో విజయంసాధించారు. యనమల ఇప్పటికే ఎమ్మెల్సీగా ఉన్నారు. టీడీపీలో ఏ కుటుంబానికి ఇన్ని టిక్కెట్లు ఇవ్వలేదు. అయినా కూడా యనమల కుటుంబంలో ఎవరికీ మంత్రిపదవి దక్కకపోవడంతో ఆయన ఈ రకమైన వ్యాఖ్యలతో బీసీ కార్డును ఉపయోగిస్తూ ప్రభుత్వాన్ని, చంద్రబాబును ఇరుకున పెట్టేవిధంగా లేఖ రాశారని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో రానున్న కాలంలో యనమల రామకృష్ణుడు మరింత ఇబ్బందులు కలగచేస్తారన్న ఆందోళన కూడా తెలుగుదేశం పార్టీలో ఉంది. అయితే దాని నుంచి బయటపడే మార్గాలను కూడా ఇప్పటి నుంచి పార్టీ నాయకత్వం చూస్తున్నట్లు తెలిసింది. మొత్తం మీద టీడీపీలో యనమల లేఖ కలకలం ఇప్పట్లో మాత్రం ఆగేట్లు లేదు.

# 20 పనులకు సీఆర్డీయే ఆమోదం

**విజయవాడ. డిసెంబర్ 11, పెన్ పవర్:** అమరావతి రాజధాని పనులు తిరిగి ప్రారంభం కానున్నాయి. రాజధానిలో చేపట్టనున్న 20 సివిల్ పనులకు రూ.11,467 కోట్లు వ్యయానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ఇచ్చే రుణం నుంచి ఈ పనులు చేపట్టనున్నారు. కూటమి సర్కార్ అమరావతి రాజధానిని తిరిగి పట్టాలెక్కిస్తుంది. ఇప్పటికే జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి కాగా...తాజాగా రాజధాని అమరావతిలో చేపట్టాల్సిన పలు పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఆర్డీఏ ఆమోదించిన 20 సివిల్ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. అమరావతిలో చేపట్టనున్న 20 సివిల్ పనులకు రూ. 11,467 కోట్ల వ్యయం అవుతుందని ప్రభుత్వం జీవోలో పేర్కొంది.అమరావతి అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు, ఏడీబీ సంయుక్తంగా రూ.15 వేల కోట్ల రుణం ఇవ్వనున్నాయి. ఈ రుణంతో అమరావతి పనులు చేపట్టేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ముందుగా గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు, ఉద్యోగుల నివాస అపార్ట్‌మెంట్లు, ఐఏఎస్ అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాసాల నిర్మాణాలు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇందుకు పూర్తిగా నిధుల విడుదలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జడ్జిలు, మంత్రులు, సీనియర్ ఐఏఎస్ అధికారుల ఇండ్ల నిర్మాణానికి నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది. దీంతో పాటు సచివాలయ టవర్లు, అసెంబ్లీ, ఇతర మౌలిక సదుపాయాలకు కోసం ఈ నిధులు వినియోగించనున్నారు.అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగు వెడల్పు పెంచడంతో పాటు శాఖమూరు, నీరు కొండవద్ద రిజర్వాయర్ నిర్మాణానికి రూ.1585 కోట్లు ఖర్చు చేయనున్నారు. హ్యాపీనెస్ట్ ప్రాజెక్టులో భాగంగా 12 టవర్లతో 1200 అపార్ట్ మెంట్లు నిర్మించనున్నారు. ఇందుకు రూ.984 కోట్లు కేటాయించనున్నారు.




అమరావతి పరిధిలోని వరద కాలువలు, డ్రెయిన్లు, నీటి సరఫరా, సీవరేజీ, యుటిలిటీ డక్టులు, ఫుట్ పాత్ లు, సైకిల్ ట్రాక్ ల ఏర్పాటుకు నిధులను ఖర్చుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాజధాని పరిధిలోని 20 సివిల్ పనులకు రూ.11,467 కోట్లు వ్యయం చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.ఆంధ్రప్రదేశ్ సీఆర్డీఏ ప్రాజెక్టు బిల్డింగ్ డిజైన్ ఎంపిక కోసం అధికారులు ఓటింగ్ నిర్వహించారు. ఇటీవల ఓటింగ్ గడువు ముగిసింది. ఎక్కువమంది 4వ డిజైన్‌కు మద్దతు తెలిపారు. అయితే ఓటింగ్ విషయంలో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. గడువును అధికారులు పొడిగించారు. మరింత మందిని ప్రజారాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం చేయడం కోసం.. ఈనెల 14వ తేదీ వరకు ఓటింగ్ గడువు పెంచారు. ఇంకా ఓటింగ్‌లో పాల్గొనని వారు ఏపీ సీఆర్డీఏ అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి నచ్చిన డిజైన్‌ను ఎంపిక చేయాలని అధికారులు కోరారు. 06 అమరావతిలో నిర్మించ తలపెట్టిన ఏపీ సీఆర్డీఏ భవనం ఎలా ఉండాలనే దానిపై.. అధికారులు అభిప్రాయ సేకరణ నిర్వహించారు. దీనికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. సీఆర్డీఏ వెబ్‌సైట్ ద్వారా ఓటింగ్ నిర్వహించగా.. వారం రోజుల్లో 9,756 మంది తమ అభిప్రాయాన్ని చెప్పారు. 4వ డిజైన్‌కు 3 వేల 354 మంది ఓటు వేశారు. ప్రజల అభిప్రాయాలను అధికారులు సీఆర్డీఏ వెబ్‌సైట్‌లో ఉంచారు.

# చిరుద్యోగి నుంచి పెద్దల సభకు... సానా సతీష్ స్టోరీ...

**కాకినాడ, డిసెంబర్ 11, పెన్ పవర్:**
టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడిని కలిశారు ఆ పార్టీ అభ్యర్థి సానా సతీష్. పార్టీలో కార్యకర్తగా పనిచేస్తున్న తనను పెద్దలసభకు పంపిస్తుండడంపై సంతోషం వ్యక్తంచేశారు. పార్టీ అధినేతకు కృతజ్ఞతలు తెలిపారు. గత ఎన్నికల్లో కాకినాడ ఎంపీ టికెట్ ఆశించిన సానా సతీష్‌కు కూటమి సర్దుబాట్లలో భాగంగా చంద్రబాబు నాయుడు ఇవ్వలేకపోయారు. ఇప్పుడు రాజ్యసభకు సానా సతీష్‌ను పంపిస్తున్నారు. దీంతో భావోద్వేగానికి గురయ్యారు సానా సతీష్. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామిని అవుతానని, పార్టీ లైన్ ప్రకారం సభలో తన వాయిస్ బలంగా వినిపిస్తానని చెప్పారు. సానా సతీష్‌తో పాటు.. మరో ఇద్దరు రాజ్యసభ అభ్యర్థులు బీద మస్తాన్‌రావ్, ఆర్.కృష్ణయ్య కూడా చంద్రబాబును కలిశారు.కాకినాడ లోక్‌సభ టికెట్ ఆశించిన తెలుగుదేశం పార్టీ నాయకుడు సానా సతీష్ రాజ్యసభలో అడుగుపెట్టనున్నారు. గత ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేయాలని భావించిన సతీష్‌కు పొత్తుల లెక్కలు కలిసిరాలేదు. కాకినాడ ఎంపీ సీటు జనసేనకు దక్కడంతో ఆయన కూటమి విజయానికి కృషి చేసి పార్టీ పట్ల కమిట్‌మెంట్ చాటుకున్నారు. సానా సతీష్ ఇప్పుడు రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నిక అవ్వనుండటంతో ఆయన శిబిరంలో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.కాకినాడకు చెందిన సానా సతీష్‌ను రాజ్యసభ అభ్యర్థిగా టీడీపీ ప్రకటించింది. గత ఎన్నికల్లో కాకినాడ ఎంపీ సీటు ఆశించినా అనూహ్య పరిణామాలతో ఆ స్థానాన్ని పిఠాపురం జనసేన నాయకుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌కు కేటాయించారు. అయినా ఏ మాత్రం నిరాశపడని సతీష్ పార్టీ పట్ల కమిట్‌మెంట్‌తో ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేశారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన మాజీ రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ స్థానాన్ని భర్తీచేసేందుకు టీడీపీ సానా సతీష్‌ను అభ్యర్థిగా ప్రకటించింది. రాజ్యసభకు నామినేషన్ వేసిన సానా సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికవ్వనుండటంతో ఆయన శిబిరంలో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.ఒక సామాన్యుడిగా మొదలైన సానా సతీష్ ప్రస్థానం కృషి, పట్టుదల, అకుంఠత దీక్షతో రాజ్యసభలో అడుగుపెట్టేలా చేసింది.. సానా సతీష్‌బాబు ఫౌండేషన్ వ్యవస్థాపకుడిగా కాకినాడ వాసులకు సుపరిచితుడైన ఆయన కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని తమ్మవరంలో 1972 ఆగస్టు 19న జన్మించారు. తల్లిదండ్రులు సానా సుబ్బారావు, సత్యప్రభ.. ఆయనకు భార్య నాగజ్యోతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పీఆర్ ప్రభుత్వ కళాశాలలో ఇంటర్,పాలిటెక్నిక్ డిప్లొమా చదివారు.తండ్రి విద్యుత్తు ఉద్యోగిగా పనిచేస్తూ మరణించడంతో సతీష్ కారుణ్య నియామకం కింద 1994లో అదే శాఖలో ఉద్యోగం పొందారు. అనంతరం బీటెక్ పూర్తిచేశారు. విద్యుత్తు శాఖ సబ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న సతీష్ 2005లో ఉద్యోగానికి రాజీనామా చేశారు. తర్వాత హైదరాబాద్ వెళ్లి వ్యాపారాలపై దృష్టిపెట్టారు. వాన్‌పిక్, మ్యాట్రిక్స్, మహాకల్ప ఇన్‌ఫ్రా తదితర 14 కంపెనీల్లోనూ డైరెక్టర్‌గా పనిచేశారు. స్థిరాస్తి వ్యాపారం, ఫుడ్ అండ్ బెవరే?జ్, సీపోర్టు, పవర్ అండ్ ఎనర్జీ రంగాల్లో రాణించారు.సతీష్‌బాబు చదువుకుంటున్న రోజుల్లో అండర్-15 కాకినాడ క్రికెట్ టీంకు ప్రాతినిధ్యం వహించారు. పదేళ్లపాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా వ్యవహరించారు. బిజినెస్ రంగంలో తనదైన ముద్ర వేసిన ఆయన ప్రముఖ సినీ దర్శకుడు, రచయిత వంశీ పసలపూడి కథల పుస్తకాన్ని అచ్చువేయించి సాహిత్య రంగం పట్ల తన అనుభవాన్ని చాటుకున్నారు. సానా సతీష్ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుతం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా ఉన్న ఆయన ఇప్పుడు స్వయం కృషితో ఎదిగి రాజ్యసభలో అడుగు పెట్టనున్నారు.

**సానాకు చానా చరిత్ర**

సానా సామాన్యుడు కాదు.. చానా చరిత్ర ఉంది అని ఎందుకు చెప్పాం అంటే ఆయన బ్యాక్ గ్రౌండ్ అలాంటిది మరి.. ఒక సామాన్య ఉద్యోగిగా ఉండి.. కోట్ల రూపాయల సామ్రాజ్యం నిర్మించడం మాత్రమే కాదు.. సీబీఐ, ఈడీ కేసుల్లోనూ ఆయన పేరు మారుమోగింది. ఏకంగా ఇద్దరు సీబీఐ డైరెక్టర్ల మధ్య గొడవే రగిల్చింది. మనీలాండరింగ్ కేసుల్లో ఈడీ ఆయన్ను అరెస్టు చేసింది. 2017లో సంచలనం సృష్టించిన మీట్ ఎక్స్‌పోర్టర్ మెయిన్ ఖురేషీ కేసులో మెయిన్ పాత్రదారి సానా సతీష్. మనీ లాండరింగ్ చేశారని ఆయన్ను అప్పుడు ఈడీ అదుపులోకి తీసుకుంది. అప్పట్లో సతీష్ ఇచ్చిన స్టేట్‌మెంట్ సీబీఐలో కుంపట్లు రాజేసింది. ఏకంగా ఆ సంస్థ స్పెషల్ డైరక్టర్ రాకేష్ ఆస్థానాపై కేసు నమోదైంది. అప్పటి డైరక్టర్ ఆలోక్ వర్మ పదవి ఊడిపోయింది. ప్రత్యేక డైరక్టర్, చాలా మంది సీనియర్ అధికారులకు స్థానచలనం కలిగింది. మెయిన్ ఖురేషీ కేసులో సతీష్ ను విచారణకు పిలిచి వేధించకుండా ఉండేందుకు అప్పటి స్పెషల్ డైరక్టర్ రాకేష్ ఆస్థానాకు డబ్బులు ఇచ్చినట్లుగా సతీష్ చెప్పినట్లు ఆరోపణలు వచ్చాయి. దాని ఆధారంగానే రాకేష్ పై సీబీఐ కేసు నమోదు చేసింది. 2017 అక్టోబర్ , నవంబర్ లో ప్రతీవారం విచారణకు రావలసిందిగా సీబీఐ సమన్లు పంపింది. అయితే భవిష్యత్‌లో విచారణ పేరుతో వేధించకుండా ఉండేందుకు ఐదు కోట్లు చెల్లించేందుకు ఒప్పందం కుదిరిందని మూడు కోట్లు సీబీఐ అధికారులకు ముడుపుల రూపంలో ఇచ్చారని సతీష్ చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయం బయటకు వచ్చాక రాకేష్‌పై కేసు నమోదైంది. ఆ తర్వాత ఆయన.. మిగిలిన రెండుకోట్లు డైరక్టర్ అలోక్ వర్మకు ఇస్తున్నారని ఆరోపణలు చేశారు. దీంతో డైరక్టర్ ? స్పెషల్ డైరక్టర్ మధ్య యుద్ధమే జరిగింది. ఈ దెబ్బతో ప్రభుత్వం ఇద్దరినీ తొలగించి.. మన్నెం నాగేశ్వరరావును డైరక్టర్‌గా నియమించింది. ఆ కేసు ఇప్పటికీ కొనసాగుతోంది.

**పవన్‌తో పోటీ ? అప్పుడు ఓటమి ఇప్పుడు గెలుపు**

చంద్రబాబు స్కిల్ కేసులో అరెస్టైనప్పుడు.. తూర్పుగోదావరి జిల్లాలో తెలుగుదేశం కార్యక్రమాల నిర్వహణకు సతీష్ ఆర్థికంగా అండగా నిలబడ్డారని.. ఆ కారణంతో ఆయన ఎన్నికలకు ముందు కాకినాడ లోక్‌సభ టికెట్ కోసం ప్రయత్నించారని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. అయితే కాకినాడ టికెట్‌ను పవన్ తన సన్నిహితుడైన ఉదయ్‌కు ఇప్పించే విషయంలో చాలా పట్టుదలగా వ్యవహరించారు. దీంతో సానాకు టికెట్ దక్కలేదు. అప్పుడు పవన్ కారణంగా ఆయనకు చేదు అనుభవం ఎదురైంది. ఈసారి రాజ్యసభ విషయంలో మళ్లీ పవన్ కల్యాన్‌ను ఫేస్ చేయాల్సి వచ్చింది. . టీడీపీ నుంచి సానా సతీష్, జనసేన నుంచి పవన్ కల్యాన్ సోదరుడు నాగబాబు పోటీకి వచ్చారు. ఈ సారి సానా సతీష్ తన అభ్యర్థిత్వం విషయంలో గట్టిగా నిలబడటంతో ఆయనకు టికెట్ ఇచ్చి.. పవన్ ను శాంతింపజేయడం కోసం చంద్రబాబు నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోవలసి వచ్చింది.

# వైవీ, సజ్జల, విజయసాయిలలో వారుసుల టెన్షన్



**విజయవాడ, డిసెంబర్ 11, పెన్ పవర్:** కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత వైసీపీ హయాంలోని అక్రమాలు, అవినీతిపై ప్రత్యేక ఫోకస్ పెడుతుంది.. ఆ క్రమంలో వైసీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా పనిచేసిన సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు భార్గవ్‌రెడ్డి, ఎంపీ వైసీ సుబ్బారెడ్డి కొడుకు విక్రాంత్‌రెడ్డి, విజయసాయి రెడ్డి అల్లుడు శరత్ చంద్రరెడ్డిలపై నమోదవుతున్న కేసులు, అవినీతి ఆరోపణలు పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చనీయాంశంగా మారాయి.ఆ ముగ్గురి వారుసలు ఎప్పుడూ రాజకీయంగా ఫోకస్ అవ్వలేదు. అయితే తమ వారి అధికారబలంతో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వైసీపీ రాజ్య సభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి కుమారుడు వైవి విక్రాంత్ రెడ్డి ఏపి హైకోర్టునాశ్రయించారు. డిసెంబర్ రెండో తేదీన మంగళగిరిలో సిఐడి పోలీసులు వైవి సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్ రెడ్డి మీద ఎ1గా కేసు నమోదైంది. తనను బెదిరించి, భయపెట్టి కాకినాడ డీప్ వాటర్ పోర్ట్, కాకినాడ సెజ్‌లోని వాటాలను బలవంతంగా రాయించుకున్నారని కేవీరావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సీఐడీ పోలీసులు కేసుపెట్టారు. అదే కేసులో ముందస్తుబెయిల్ కోసం వైవి విక్రాంత్ రెడ్డి ఎపి హైకోర్టును ఆశ్రయించారు. కాకినాడ పోర్టు వ్యవహారంలో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సీరియస్‌గా ఉండటంతో విక్రాంత్‌కు ఉచ్చు బిగుసుకోవడం ఖాయమన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.గత వైసీపీ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు ఆయన కుమారుడికీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రోజుకో షాకిస్తోంది. ఇప్పటికే సజ్జల రామకృష్ణను టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో టార్గెట్ చేస్తున్న ప్రభుత్వం.. ఆయన కుమారుడు సజ్జల భార్గవ్ రెడ్డిని సోషల్ మీడియా పోస్టుల విషయంలో టార్గెట్ చేస్తోంది. ఇదే క్రమంలో రాష్ట్రంలోని పలు చోట్ల భార్గవ్ రెడ్డిపై నమోదైన కేసుల్ని క్వాష్ చేయాలని ఆయన సుప్రీంకోర్టు వరకూ వెళ్లారు.రాష్ట్రంలో గత ప్రభుత్వంలో వైసీపీ సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై రాష్ట్రవ్యాప్తంగా కేసులు నమోదవుతున్నాయి. అందులో భాగంగా అరెస్టు అయిన నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా సజ్జల భార్గవ్ రెడ్డిపైనా కేసులు నమోదు చేస్తున్నారు. దీంతో ఆయన సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. దానిపై విచారణకు నిరాకరించిన సుప్రీం కోర్టు ఏపీ హైకోర్టులోనే తేల్చుకోవాలని స్పష్టం చేసి షాక్ ఇచ్చింది.ఇక విజయసాయిరెడ్డి అల్లుడి సొంత సోదరుడు శరత్‌చంద్రారెడ్డికి కూడా కేసులు ఉచ్చు బిగుసుకుంటుంది. అరబిందో శరత్ చంద్రారెడ్డి ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితుడిగా ఉన్నారు. ని ఢిల్లీ మద్యం సిండికేట్లకు శరత్ చంద్రారెడ్డి సారథ్యం వహిస్తున్నారని ఈడీ ఆరోపించడం కలకలం రేపింది. ఇప్పుడు కాకినాడ పోర్టు, సెజ్ అవినీతిలో కూడా శరత్ చంద్రారెడ్డి హైలెట్ అవుతున్నారు . పోర్టు షేర్లను బలవంతంగా అరబిందోకి కట్ట బెట్టారన్న ఆరోపణలున్నాయి.. దాంతో పీకల్లోతు కూరుకుపోయిన విజయసాయి రెడ్డి తన అల్లుడు అరబిందో శరత్ చంద్రారెడ్డిని కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. మొత్తానికి రాజకీయాలతో ప్రత్యక్ష సంబంధం లేకపోయినా, తెరవెనుక రాజకీయాల్లో ఫోకస్ అవుతున్న ఈ వారసుల వ్యవహారం తీవ్ర చర్చనీయాంగా మారింది.

# స్పర్శ దర్శనం పై కీలక నిర్ణయం

**కర్నూలు, డిసెంబర్ 11, పెన్ పవర్:** శ్రీశైలం మల్లన్న స్పర్శదర్శనంపై దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై రద్దీ రోజుల్లోనూ స్పర్శ దర్శనం కల్పించాలని నిర్ణయించింది. శని, ఆది, సోమవారాలు, పండుగ రోజుల్లోనూ స్పర్శదర్శనం కల్పిస్తామని శ్రీశైలం దేవస్థానం ఈవో ప్రకటించారు. స్పర్శదర్శనంపై శ్రీశైలం దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న రోజుల్లోనూ స్పర్శ దర్శనం కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు శ్రీశైలం దేవస్థానం నూతన ఈవో శ్రీనివాసరావు ప్రకటించారు. శని, ఆది, సోమవారాలు, పండుగ రోజుల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. భక్తుల రద్దీ సమయాల్లో స్పర్శదర్శనాలు, అభిషేకాలు నిలిపివేస్తూ శ్రీశైలం దేవస్థానం గతంలో నిర్ణయం తీసుకుంది. భక్తుల విజ్ఞప్తి మేరకు దేవస్థానం వైదిక కమిటీ, అధికారులతో చర్చించి రద్దీ సమయాల్లోనూ స్పర్శ దర్శనం కల్పించాలని నిర్ణయించినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. రద్దీ రోజుల్లో నాలుగు విడతల్లో అలంకార దర్శనం, మూడు విడతల్లో స్పర్శ దర్శనం కల్పించనున్నట్లు ఈవో పేర్కొన్నారు.శని, ఆది, సోమవారాలతో పాటు, పర్వదినాలు, సెలవు రోజుల్లో కూడా స్పర్శ దర్శనానికి అవకాశం ఇస్తామని ఈవో స్పష్టం చేశారు. అయితే స్పర్శ దర్శనం కోసం భక్తులు ఆన్‌లైన్ ద్వారా టికెట్లు పొందేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. శ్రీశైలం మల్లన్న నిత్యం వేల సంఖ్యలో భక్తులు దర్శించుకుంటారు. పండుగల సమయాల్లో రద్దీ అధికంగా ఉంటుంది. ఇక కార్తీక మాసం, మహాశివరాత్రి రోజుల్లో శ్రీశైలం భక్తులతో కిటకిట లాడుతుంటుంది. హైదరాబాద్ కు సమీపంలో ఉండడంతో తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీశైల క్షేత్రానికి వస్తుంటారు. శ్రీశైలం ప్రాజెక్టు, ఘాట్ రోడ్డు అందాలు, రోప్ వే, బోటు ప్రయాణం, సీ ప్లేన్ టూరిజంతో శ్రీశైలంలో టూరిస్టుల సంఖ్య పెరుగుతోంది.శ్రీశైలం ఆలయ దర్శన వేళల్లో మార్పులు చేసినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. శ్రీశైలంలో నిన్న భక్తుల రద్దీ అధికంగా ఉంది. సోమవారం కావడంతో మల్లన్నను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే పాతాళగంగలో పుణ్యస్నానాలు చేసి, స్వామి దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉన్నారు. భక్తుల రద్దీ నేపథ్యంలో స్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే దేవస్థానం అధికారులు అనుమతించారు. దీంతో స్వామి దర్శనానికి మూడు గంటలకు పైగా సమయం పట్టింది. క్యూలైన్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.శ్రీశైలం మల్లికార్జున స్వామి తెలంగాణ గద్వాలకు చెందిన ఓ భక్తుడు బంగారు నామాలను విరాళంగా అందించారు. జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన అనికేత్ సాయి ఈవో శ్రీనివాసరావుకు 68 గ్రాముల బంగారు నామాలను అందించారు. త్రిపుండ్రాల నామాలను ప్రత్యేక పర్వదినాల్లో స్వామివారికి అలంకరించేందుకు విరాళంగా అందించినట్లు భక్తుడు అనికేత్ తెలిపారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనంతో పాటు లడ్డూ ప్రసాదం, పరిమళ విభూది, కుంకుమ, శేష వస్త్రాలను పండితులు అందజేశారు

# కుప్పంలో నకిలీ డికేటీ పట్టాల స్కాం పోలీసుల అదుపులో నిందితుడు

**హైదరాబాద్ పెన్ పవర్:** సిఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో నకిలీ డికేటి పట్టాలు స్కాం బయటపడింది. భారీ ఎత్తున నకిలీ డికేటి పట్టాలు జారీ చేసిన నిందితుడిని అధికారులు గుర్తించారు. గత పదేళ్లుగా భారీ ఎత్తున ఇష్టారాజ్యంగా నకిలీ డికేటి పట్టాలు కంప్యూటర్ ఆపరేటర్ జారీ చేసాడు. గుడిపల్లి తహశీల్దార్ కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేసిన జగదీష్ గా గుర్తించారు. గుడిపల్లి తహశీల్దార్ పోలీసులకు ఫిర్యాదుతో వచ్చిన నకిలీ డి.కేటి పట్టాలు స్కాం వెలుగులోకి వచ్చింది. కుప్పంలో నకిలీ డికేటి పట్టాలను సృష్టించిన నిందితుడు జగదీష్ ను పోలీసులు అరెస్టు చేసారు. గుడిపల్లి మండలంలో రైతులకు నకిలీ డీ - పట్టాలను జారీ చేస్తూ భారీగా సంపాదించాడు. 8 జీరాక్స్ ఖాళీ డి- పట్టాలు, 2 నకిలి పట్టాలు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ పట్టాలను రైతులు నిజమైన పట్టాలుగా నమ్మి, కోర్టు కేసుల్లో కూడా దాఖలు చేసినట్లు గుర్తించారు. ఎవరైనా నకిలీ డి -పట్టాలను రైతులకు అందిస్తే చర్యలు తీసుకుంటామని డిఎస్పీ పార్థసారథి హెచ్చరించారు.

# జైస్వాల్‌పై బీసీసీఐ సీరియస్.. అడిలైడ్ హోటల్లో ఏం జరిగింది..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా పర్యటనలో భారత యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ బీసీసీఐకి ఆగ్రహాన్ని తెప్పించే పని చేశాడు. సీనియర్లు, తన సహచరులంతా నిర్ధేశించిన సమయానికి ఎయిర్‌పోర్టుకి వెళ్లే బస్సెక్కితే.. తాను మాత్రం ఓ అరగంట లేటుగా హోటల్ నుండి బయటకొచ్చాడు. అలా అని బస్సులోని ఇతర క్రికెటర్లు అతను వచ్చే దాకా ఆగలేదు. కాసేపు వేచి చూసి.. అతను లేకుండానే అక్కడి నుండి బయలు దేరారు. ఈ ఘటనపై అడిలైడ్ సెక్యూరిటీ విభాగం బీసీసీఐకి ఫిర్యాదు చేసినట్లు కథనాలు వస్తున్నాయి.

**అసలేం జరిగిందంటే..?**

బ్రిస్బేన్ వేదికగా జరగనున్న మూడో టెస్టు కోసం రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా బుధవారం(డిసెంబర్ 11) నుంచి అడిలైడ్ నుండి గబ్బా చేరుకోవాలి. ఈ ప్రయాణమే భారత ఆటగాళ్ల మధ్య వివాదానికి ఆజ్యం పోసింది.

నివేదికల ప్రకారం, అడిలైడ్ నుండి భారత ఆటగాళ్లు ప్రయాణించాల్సిన విమానం బుధవారం ఉదయం 10:05 గంటలకు షెడ్యూల్ చేయబడింది. అందుకోసం, టీమ్ బస్సు బుధవారం ఉదయం 8:30 గంటల కల్లా హోటల్ నుండి విమానాశ్రయానికి బయలుదేరేలా ప్లాన్ చేశారు. కెప్టెన్ రోహిత్ శర్మతో సహా ఇతర ఆటగాళ్లు 8.20 కల్లా బస్సెక్కారు. అయితే యువ ఆటగాడు జైస్వాల్ మాత్రం ఆ దరిదాపుల్లో ఎక్కడా కనిపించ లేదు. తన ఆలస్యానికి గల కారణాన్ని ఇతరులకు చెప్పలేదు.

అతని కోసం ఓ అరగంట పాటు వేచి చూసిన ఇతర సభ్యులు.. ఎంతకూ రాకపోయేసరికి జైస్వాల్ లేకుండానే వెళ్లిపోయారు. తీరా 8:50కి హోటల్ నుండి బయటకొచ్చిన జైశ్వాల్ భారత ఆటగాళ్లు వెళ్లాల్సిన బస్సు కనిపించకపోయేసరికి ఖంగు తిన్నాడు. హుటాహుటీన టీమ్ సెక్యూరిటీ అధికారితో కలిసి కారు ఎక్కి విమానాశ్రయం వైపు పరుగులు తీశాడు. ఈ ఘటనను అడిలైడ్ సెక్యూరిటీ విభాగం బీసీసీఐ దృష్టికి తేవడంతో వివాదం పెద్దదైంది. అతని ఆలస్యానికి గల కారణం ఏంటనేది ఇంకా తెలియరాలేదు. రాబోయే రోజుల్లో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

**చెరొక విజయం..**

ఐదు మ్యాచ్‌ల బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఇరు జట్లు చెరొక టెస్టులో విజయం సాధించాయి. పెర్త్ టెస్టులో టీమిండియా గెలుపు అందుకోగా.. అడిలైడ్ పోరులో ఆతిథ్య ఆసీస్ విజయాన్ని అందుకుంది. ఇక మూడో టెస్ట్ డిసెంబర్ 14 నుండి 18 వరకు బ్రిస్బేన్ లోని గబ్బా వేదికగా జరగనుంది.

# బుమ్రాకు ఛాలెంజ్.. 149 కి.మీ వేగంతో బాబర్‌ను డకౌట్ చేసిన 18 ఏళ్ల పేసర్






**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుత ప్రపంచ క్రికెట్ లో స్టార్ బౌలర్ల లిస్టులో బుమ్రా ఖచ్చితంగా ఉంటాడు. మూడు ఫార్మాట్ లలో నిలకడగా రాణించే అతి కొద్ది మంది బౌలర్లలో బుమ్రా ఒకడు. తన పదునైన యార్కర్లు, స్వింగ్, బౌన్స్ తో ఎంతటి స్టార్ బ్యాటర్ నైనా బోల్తా కొట్టిస్తాడు. ప్రపంచ స్టార్ బ్యాటర్లు సైతం ఈ యార్కర్ల వీరుడిని ఎదుర్కొనడానికి ఇబ్బంది పడతారు. ఇప్పటికే క్రికెట్ లో తనదైన ముద్ర వేసిన బుమ్రా..నెంబర్ వన్ బౌలర్ గా కితాబులందుకుంటున్నాడు. బుమ్రాకు తాను పోటీ అని సౌతాఫ్రికా యువ ఫాస్ట్ బౌలర్ క్వేనా మఫాకా తెలిపాడు. సౌతాఫ్రికా 18 ఏళ్ళ ఫాస్ట్ బౌలర్ గతంలో తాను బుమ్రా కంటే గొప్ప బౌలర్ అని చెప్పుకొచ్చాడు. ఇది విని చాలా మంది ఆశ్చర్యపోయారు. అయితే తాను ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నాడు. పాకిస్థాన్ తో స్వదేశంలో జరుగుతున్న తొలి టీ20లో మఫాకా తన ఫాస్ట్ బౌలింగ్ తో పాక్ ను భయపెట్టాడు. ముఖ్యంగా అతను వేసిన రెండో ఓవర్ లో రెండు బంతులు 150 పైగా స్పీడ్ వేయడం విశేషం. అతను వేసిన మూడో బంతి గంటకు 149 కి.మీ వేగంతో వేయగా..బాబర్ ఈ బంతికి వికెట్ కీపర్ కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. గంటకు 145 కి.మీ వేగంతో నిలకడగా బంతులు వేస్తున్న మఫాకా భవిష్యత్తులో గొప్ప బౌలర్లలో ఒకడిగా నిలిచే అవకాశం ఉంది. ఇప్పటికే ఆ జట్టులో రబడా లాంటి ప్రపంచ స్థాయి బౌలర్ ఉన్నాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే మొదటి బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. మిల్లర్ 40 బంతుల్లో 82 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. చివర్లో లిండే 48 పరుగులు చేసి జట్టుకు భారీ స్కోర్ అందించాడు. లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 172 పరుగులకే పరిమితమైంది. మహ్మద్ రిజ్వాన్ చివరి వరకు క్రీజ్ లో ఉన్నప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. డిసెంబర్ 13 న ఇరు జట్ల మధ్య రెండో టీ20 జరుగుతుంది.

# బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ.. గబ్బా టెస్టుకు వర్షం ముప్పు?




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రతిష్టాత్మక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ పోరు రసవత్తరంగా సాగుతోంది. పెర్త్ గడ్డపై టీమిండియా విజయం సాధిస్తే.. అడిలైడ్‌లో ఆతిథ్య ఆసీస్ 10 వికెట్ల తేడాతో రోహిత్ సేనను చిత్తు చేసి సిరీస్ ను 1-1తో సమం చేసింది. ఇప్పుడు మూడో పోరుకు సమయం ఆసన్నమైంది. శనివారం నుంచి బ్రిస్బేన్ వేదికగా ఈ ఇరు జట్ల మధ్య మూడో టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ కీలక టెస్టుకు వర్షం ముప్పు పొంచి ఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

బుధవారం బ్రిస్బేన్ నగరంలో 75.8మీటర్ల వర్షపాతం నమోదైంది. గురువారం కూడా వర్షం కురిసే అవకాశాలు ఉన్నట్లు %ూఎఎబఔమ్ఫ్ట్రవతీ% అంచనా వేసింది. దీనికి తోడు టెస్ట్ మ్యాచ్ జరగనున్న ఐదు రోజుల్లో నాలుగు దినాలు వర్షం కురిసే అవకాశాలు ఉన్నాయి. ఇదే అభిమానులను కలవపాటుకు గురి చేస్తోంది. కీలక పోరు ఎక్కడ వర్షార్పణం అవుతోందో అన్న భయం అభిమానులను వెంటాడుతోంది.

**బ్రిస్బేన్ టెస్ట్ ఐదు రోజుల వాతావరణం**

డే 1 (డిసెంబర్ 14): స్థానిక కాలమానం ప్రకారం, శనివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో 60 శాతం వర్షం కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని BBC వెదర్ అంచనా వేసింది. ఈ కారణంగా మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభం కానుంది. AccuWeather మొదటి రోజు గరిష్టంగా 88 శాతం వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు అంచనా వేసింది.

డే 2 (డిసెంబర్ 15): BBC వెదర్ ప్రకారం, ఆదివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో 70 శాతం వర్షం కురిసే అవకాశం ఉంది. AccuWeather ఆదివారం ఉదయం పూట 55 శాతం వర్షం కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.

డే 3 (డిసెంబర్ 16): మూడో రోజు కాస్త మెరుగ్గానే ఉంది. వర్షం అంతరాయం కలిగించే అవకాశాలు చాలా తక్కువ. BBC వెదర్ ప్రకారం మూడో రోజు మ్యాచ్ జరిగే సమయాల్లో వర్షం అంచనా 12 శాతం నుండి 34 శాతం మధ్య ఉంది.

డే 4 (డిసెంబర్ 17): BBC వెదర్ ప్రకారం నాలుగో రోజు ఆట సమయాల్లో 35 శాతం వర్షపాతం వచ్చే అవకాశం ఉందని అంచనా. AccuWeather కూడా నాల్గవ రోజు వర్షం కురిసే అవకాశాలు 42 శాతం ఉన్నట్లు అంచనా వేసింది.డే 5 (డిసెంబర్ 18): ఐదవ రోజు వాతావరణం క్లియర్ గా ఉంది. పగటిపూట సూర్యుడు కనిపించనున్నాడు. BBC వెదర్ ప్రకారం సాయంత్రం వేళ వర్షం కురిసే అవకాశం ఉంది. కానీ ఆ సమయానికి ఆట పూర్తి కావొచ్చు.

# బాలయ్య హీరోయిన్ సొగసైన ప్రదర్శన



# పూజ బేబీ మాస్టర్ ప్లాన్ అదేనా..!



**హైదరాబాద్ పెన్ పవర్:** అదేంటో చిత్రంగా బుట్ట బొమ్మ పూజా హెగ్దేకి చేతిలో సినిమాలు పెద్దగా లేకపోయినా సరే టీవీ ఆన్ చేస్తే చాలు అమ్మడు దర్శనమిస్తుంది. అదెలా సాధ్యం అనుకుంటున్నారా.. సినిమాల కన్నా అమ్మడు ఈమధ్య ఎక్కువగా వాణిజ్య ప్రకటనలల్లో కనిపిస్తుంది. పూజా హెగ్దే యాడ్స్ బాగా ట్రెండింగ్ లో ఉంటున్నాయి. ప్రస్తుతం అమ్మడు మజా, గార్నియర్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యాడ్స్ చేస్తుంది. ఈ యాడ్స్ ద్వారా తన ఫ్యాన్స్ అండ్ ఫాలోవర్స్ ని అలరిస్తుంది పూజా హెగ్దే.తెలుగులో రాధే శ్యాం తర్వాత ఒక్కటంటే ఒక్క ఛాన్స్ కూడా అందుకోలేదు. గుంటూరు కారం నుంచి ఆమె ఎగ్జిట్ అవ్వడమే ఆమెకు శాపంగా మారింది. అదేంటో మొన్నటిదాకా తెలుగులో ప్రతి స్టార్ సినిమాలో పూజానే హీరోయిన్ అన్న రేంజ్ నుంచి అమ్మడికి ఒక్క సినిమా ఛాన్స్ కూడా ఇవ్వలేనంత విధంగా గ్రాఫ్ పడిపోయింది. ఐతే కెరీర్ పరంగా డీలా పడాల్సిన అవసరం లేదని భావిస్తున్న పూజా హెగ్దే వాణిజ్య ప్రకటనల ద్వారా ప్రేక్షకులను అలరిస్తుంది.సౌత్ లో టాప్ ప్లేస్ దాకా వెళ్లిన పూజా హెగ్దే బాలీవుడ్ లో కూడా లక్ కలిసి రాక ఇబ్బంది పడుతుంది. ప్రస్తుతం దేవ అనే సినిమా చేస్తున్న పూజా బేబ్ నెక్స్ట్ సినిమా ఛాన్స్ ల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుంది. పూజా హెగ్దే గ్లామర్ ట్రీట్ ని మిస్ అవుతున్న ఆడియన్స్ ఆమెను త్వరగా వెండితెర మీద చూడాలని ఆశిస్తున్నారు. పూజా ఫ్యాన్స్ మాత్రం ఆఫర్లు లేట్ గా వచ్చినా అమ్మడు మళ్లీ తిరిగి కంబ్యాక్ అందుకుంటుందని ఆశిస్తున్నారు.ప్రస్తుతం కోలీవుడ్ లో సూర్య సరసన ఒక సినిమా చేస్తున్న పూజా హెగ్దే ఆ సినిమాతో అక్కడ క్రేజ్ తెచ్చుకోవాలని చూస్తుంది. సూర్య 44 మాత్రమే కాదు దళపతి విజయ్ నెక్స్ట్ సినిమాలో కూడా అమ్మడు లక్కీ ఛాన్స్ పట్టేసింది. మొత్తానికి తెలుగు పరిశ్రమ దూరం పెట్టినా సరే కోలీవుడ్ నుంచి పూజాకి వరుస అవకాశాలు వస్తున్నాయి.విజయ్ తో బీస్ట్ తర్వాత మళ్లీ జత కడుతున్న పూజా హెగ్దే సూర్య, విజయ్ సినిమాల మీద చాలా హోప్స్ పెట్టుకుంది. మొన్నటిదాకా టాలీవుడ్ లో టాప్ లేపిన అమ్మడు కోలీవుడ్ లో కూడా తన మేనియా కొనసాగిస్తుందేమో చూడాలి. ఐతే చేస్తున్న సినిమాల ఫలితాల మీదే ఆమె నెక్స్ట్ ఆఫర్లు డిపెండ్ అయ్యి ఉంటాయని చెప్పొచ్చు.

# సోనాల్ తన దీపావళి గ్లోను చూపిస్తుంది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com